

ఆంధ్రసచిత్రవారపత్రిక



25-10-74




దేవీప్రియదర్శిని పిక్చర్స్
హారతి
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం-లక్ష్మీదీపక్
కథ:డా॥కొమ్మూరి వేణుగోపాలరావు
మాటలు: మద్దిపట్ల సూరి
సంగీతం: చక్రవర్తి
కెమెరా: శేఖర్-సింగ్
నిర్మాతలు
యం.చంద్రశేఖర్
బండి కృష్ణారావు
అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైసెస్
నవయుగ
KalaMandir


అక్టోబర్ 25
రవిచిత్ర ఫిలిమ్స్
విడుదల
నిప్పులాంటి మనిషి
ఈస్ట్మన్ కలర్
నిర్మాత: వై.వి.రావ్ దర్శకత్వం: యస్.డి.లాల్
NAVRANG
పూర్ణా రిలీజ్

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

శుక్రవారం 25–10–'74

ఆనందనామ సం ఆశ్వీయుజమాస శు దశమి

సంపుటము : 68 సంచిక : 6

సంపాదకుడు ·
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు 31–20 పై.
ఆరుమాసాల చందా – రు 15–60 పై
విడిప్రతి వెల 55 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3.

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
"దేవుడు చేసిన పెళ్లి" లో శారద

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :



"అగ్నిపర్వతం అదృశ్యమైంది"
[—ఇందిరాగాంధి]

భారత రక్షణశాఖ మాజీమంత్రి అంతర్జాతీయ, జాతీయ ఖ్యాతిగల మేధావి, మహావక్త శ్రీ వి కె కృష్ణమీనన్ యీనెల అరున ఢిల్లీలో తమ 77 వ ఏట కన్నుమూశారు. వారు కొంతకాలం ఆంధ్రపత్రిక ప్రతినిధిగా పనిచేశారు.

ఉత్తరాలు

ధర్మపథం

27—9—74 సచిత్రవార పత్రికలో వెలువడిన 'ధర్మపథం' బులుసు వేంకటరమణయ్య శీర్షికలో, చెడుతలపులులలో, రామకృష్ణ పరమహంస తన శిష్యునికి ఇచ్చిన నీతివాక్యములో కుక్క నీచ జంతువు, అది లాను పెంచినవానినే కరుస్తుందని చెప్పినట్లు చెప్పారు కుక్క నీచజంతువే కాని దానంత విశ్వాసంకలది వేరొకటి లేదని ఆర్యోక్తి మరి యెందుకు అట్లు వ్రాశారో ?

ఒ కృష్ణమూర్తి (చిన్నపురంపాడు)

రచయిత సమాధానం

('చెడుతలంపు'లు విషయంలో శ్రీ పరమహంస ఇచ్చిన శునకోదాహరణం సరికాదని అనుకోవడం పొరపాటు మతి చెడినప్పుడు కుక్క యజమానినే కరచుటకు రావడం, కరవడం జరుగుతున్నది కుక్క విశ్వాసం కలదైనా నీచగుణం పోదు "కనకపు సింహాసనమున' అనే సుమతి శతకపద్యం గుర్తుకు తెచ్చుకుంటే ఈ సందేహం కలగదు

బు వేం ర)

సీరియల్ కథలు

ఏ మ్యాగ్జిన్‌లో చూసినా ఉడవాళ్ల రచనలు కనిపిస్తున్న ఈ రోజుల్లో మీరు ప్రచురిస్తున్న రామవరపు వేణుగోపాలరావుగారి 'పుత్తడి బొమ్మ' అత్యద్భుతంగా వుంది

సి హెచ్. సనత్‌కుమార్ (కరీంనగర్)

* * *

కొనకళ్ల తేజస్ కుమారిగారి "మళ్లీ కథ మొదటికి . . " మా మనసులను ఆకట్టుకుంటి

కె యం మొంతాజోద్దీన్, కె సూర్యకుమారి, శిరి (కరీంనగర్)

* * *

జోగారావుగారి (ఆకలి) కథ చాల బావుంది" 'ఆకలి మనిషిని ఎంతటికైన దిగజార్చుతుందనే' సత్యాన్ని జోగారావుగారు చాల చక్కగా ఋజువు చేశారు.

సత్తిరాజు విశ్వశ్రీ (రాజమండ్రి)

ఇండో—సోవియట్ వాణిజ్యం

27—9—74 ఆంధ్రపత్రిక వారపత్రికలో ఇండో—సోవియెట్ వాణిజ్యం గురించి వ్రాసిన లేఖ నన్ను బాగా ఆకర్షించినది. సామ్రాజ్యవాదులు, పెట్టుబడుదారులని రోజు తిట్టుతూ, వారిని మించి పొంచిన యీ అపర సోషలిస్టుల నిజ స్వరూపము యీ కొద్ది లేఖలలో బాగా నిరూపింపబడినది పాఠకులకు ముందు ముందు యిలాంటి విజ్ఞాన, మనోవికాశ వ్యాసములు (లేఖలైనా) ప్రచురించగలందులకు కోరుచున్నాను

స్వర్ణ వేదవతి (కొండ పాటూరు)

ఆసియా క్రీడోత్సవాలు

ఇటీవల టెహరాన్‌లో జరిగిన ఆసియా క్రీడోత్సవాలలో భారత్‌కి సముచిత స్థానం లభించనందుకు బాధ కలిగింది 'హాకీ'కి ప్రసిద్ధి చెందిన భారత్ యీసారి ఛాంపియన్‌షిప్ పోగొట్టుకుంది మొత్తానికి జపాన్ అత్యధిక సంఖ్యలో పతకాలను గెల్చుకొని ప్రప్రథమ స్థానం సంపాదించగా, భారత్‌కు ఆరవస్థానం లభించింది గుడ్డిలో మెల్ల అన్నట్లు భరత్, 28 పతకాలు (4 బంగారు, 12 రజత, 12 కాంస్య) సంపాదించుకోగలిగింది ఎక్కడికక్కడే తృప్తిమరి ! కాని, మన క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం లభించటంలేదు ఇది శోచనీయం

ఏ. యస్ చక్రవర్తి (హైదరాబాద్)

సి ని మా

సార్! మీా చలనచిత్ర పత్రికా విలేఖరి శ్రీనివాస్

(41 వ పేజీ చూడండి)

హైదరాబాద్ నోట్ బుక్


మహర్షి ఉన్నవ జయంతి

స్వాతంత్ర్య సమర సేనాపతులలో ఒకరు, మహోరదంత, త్యాగధనుడు, బారిష్టరుగా లక్షలార్జించి శారదా నికేతనం వంటి గొప్ప సంస్థను స్థాపించి మహిళాజనాన్ని ఉద్ధరించిన వాడు అయిన శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ జయంతి సెప్టెంబర్ 25 న శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో జరిగింది అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు ఉన్నవ వారు శారీరకంగా ఎంత ఉన్నతులో—మానసికంగానూ ప్రజాసేవలోను సంఘ సేవలోను రచనలోను అంతటి ఉన్నతుడని శ్రీ వావిలాల అన్నారు విప్లవ కవి ఉగ్రముని (శ్రీ కేశవరావు) మాట్లాడుతూ శ్రీ ఉన్నవ మహర్షి "మాలపల్లి" నవలతో తెలుగు దేశంలో విప్లవం తెచ్చారని అన్నారు శ్రీ ఎ ఆర్ కృష్ణ ప్రసంగిస్తూ ఉన్నవ వారి మాలపల్లి సర్వకాలీనమని సమాజం సంస్కరించబడనంత వరకు ఆ నవల ప్రభావం వుంటుందని అన్నారు గుంటూరు ఎం ఎల్ ఎ శ్రీ ఎస్ వెంకటరత్నం తమ ప్రసంగంలో శ్రీ ఎ ఆర్ కృష్ణ మొదలైన ఔత్సాహిక నటులు, నటన, రంగస్థల నిపుణులు మాలపల్లిని నాటకంగా రూపొందించి, దానికి మరింత శాశ్వతత్వం కల్పించారని అన్నారు ఇదంతా విన్న తర్వాత శ్రీ ఉన్నవవారు నాతో అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి "మా శారదా నికేతనంలో చదివిన ప్రతి విద్యార్థినీ అలాటి సంస్థను స్థాపించి నడిపిన నాడు నా ఆత్మ శాంతిస్తుంది" అని అంతే కాదు మాలపల్లిని చదివిన వారంతా సంఘ సంస్కరణకు పూను కొంటేనూ ఆయన ఆత్మకు శాంతి వుంటుందనే నా నమ్మకం

శ్రీ భూపేశ్ గుప్త విమర్శ


కేంద్రప్రభుత్వం అవకతవకలు, కృష్ణధనం నిధులు, ద్రవ్యోల్బణం నేటి ధరల పెరుగుదలకు, ప్రజల ఇబ్బందికి, దారిద్ర్యానికి మూల కారణాలని కమ్యూనిస్టు నాయకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త సెప్టెంబర్ 28 న సరోజినీదేవి హాలులో నగర కమ్యూనిస్టు పార్టీ మహాసభను ప్రారంభిస్తూ అన్నారు కృష్ణధనం, అవినీతి, దొంగవ్యాపారం జాతికిప్రమాదకరమైనవని, దొంగ వ్యాపారుల నేరాల విషయంలో పూర్తి విచారణ జరగాలని ఆయన అనడం అధికారులు ఆలోచించ వలసిందే దొంగరవాణాను అరికడితే, లోటుబడ్జెట్ మన దేశానికి వుండదేమోనని నా నమ్మకం సి ఐ ఎ వారి చర్యలు జాతికే కాక, జాతి భవితవ్యానికి సంస్కృతికి హానికరమని ఆయన అన్నమాటలూ విచారనీయాలే ఈ గుప్తచరుల చర్యలు తలచుకొంటే

(42 వ పేజీ చూడండి)



సుబ్బారావు నవ్వేడు

అలపర్తి రామకృష్ణ



సుబ్బారావు కెమెరా కొనాలనుకున్నాడు.

కొనేసేడు.

అనుకున్నవి సమకూర్చుకోడానికి అతనేం లక్షాధికారి కాదు. కనీసం స్టేట్ మంత్రి కాదు. పోలీసు ఆఫీసర్ అంతకంటే కాదు.

సుబ్బారావు యల్. డి. సి సుబ్బారావే! (నాన్ గెజిటెడ్) బ్రాకెట్‌లో పెట్టుకుంటే ఆఫీసరే!

నాల్గు వేలిచ్చి నాల్గేళ్ల క్రితం కొనుక్కున్న ఉద్యోగమది.

సుబ్బారావు ఎవరు ?

...వాళ్ల అమ్మమ్మ మనవడు. ఎత్తు ఐదడుగుల ఆరంగుళాలు. చామన ఛాయ. ఎడమకన్ను మెల్ల. 'అదృష్టం' అంటుంది వాళ్లమ్మమ్మ. జుత్తు మొహంమీద పడుతూ ఉంటుంది. తెలుగు ఇంగ్లీషులా మాట్లాడేస్తుంటాడు.

రాజేష్ ఖన్నా వేసుకునే 'ఫేమస్ కుర్తా' వేసుకోవాలనో, బెల్ బాటమ్ పాంట్స్ వేసుకోవాలనో, పెద్ద అద్దాల కూలింగ్ గాగుల్స్ కొనుక్కోవాలనో, రాకెల్ వేల్చ్ నటించిన సినిమాలు చూడాలనే కోరికలు అతనిలో మచ్చుకైనా లేవు. 'హిమబిందును' పెళ్లి చేసుకోవాలనే పెద్దకోరిక తప్పితే సుబ్బారావు పెద్దగా కోరికలు లేని మానవుడనే చెప్పవచ్చు.

సుబ్బారావుకు రచయితల మీద బోలెడు కోపం. ఒక అసమర్థపు పాత్రను సృష్టించి తనపేరు పెట్టేస్తుంటారని అతని వాదం.

కెమెరా కొన్నాడు.

హిమబిందు ఫోటో తియ్యాలని అతని కోరిక.

ఆరోజు సుబ్బారావు 'చుక్కల్లో చంద్రుడి'లా వెలిగిపోతున్నాడు. కొత్తగా మార్కెట్టులోకి వచ్చిన 'సబ్బు'లా వున్నాడు. నిజంగా సబ్బులా కాదుగాని సబ్బుపై కాగితంలో వున్న అందమైన అబ్బాయిలా వున్నాడు. కూనిరాగం తీస్తూ ఇంట్లోకి అడుగు పెట్టబోయేదు సుబ్బారావు పక్కింటి గుమ్మంవైపుచూడటం మానలేదు... హిమబిందు గుమ్మం దగ్గర లేదు ...

'హిమ బిందు కనుబడుటలేదు' — పేపర్ ఎడ్వర్‌టైజ్‌మెంటు గుర్తుకు వచ్చి నవ్వుకున్నాడు. చంద్రుడి మీది రాతిముక్కను భద్రంగా పట్టుకున్న చంద్రగోళ యాత్రికుడిలా, కెమెరాను గుండెల కదుముకున్నాడు.

సుబ్బారావు హాల్లో అడుగుపెట్టగానే, బెల్లం చుట్టూ చీమల్లా పిల్లలంతా అతన్ని చుట్టుముట్టారు. ఆ గుంపులో సుబ్బారావు పెద్దన్నయ్య కొడుకులు, పురిటికి వచ్చిన పెద్దక్కయ్య కూతురు, కట్నం సరిగ్గా ముట్టజెప్పలేదని పుట్టింటికి తరిమివేయబడ్డ రెండో అక్కయ్య కొడుకు, తమ్ముళ్లు వున్నారు.

సుబ్బారావు 'మనస్సు' తప్పితే ఆ యింట్లో అతని మాట యెవ్వరూ వినరు. తన మాట విననందుకు అతను బాధపడడు — కోప్పడడు.

'నిక్సన' మాటవినే 'థియూ' లాంటి వాడె వడూ ఆ గుంపులో లేడు. పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడిలా వాళ్లమధ్య చిక్కుకుపోయేడు. అతని చేతిలోని కెమేరాను బలవంతంగా లాక్కోసాగేరు పిల్లలు. అది పప్పు పప్పు అయ్యేటట్లుగా వుంది. లాభం లేదనుకుని వాళ్లకిచ్చేశాడు. ఆ పిల్లలందరికి పెద్దన్నయ్య కొడుకు రమణగాడు లీడరు ... వాడిని బ్రతిమాలుకోక తప్పదు.

"ఒరేయ్! రమణా! అది పాడయి పోతుందమ్మా!"

వాడి చొక్కాగుండీ సరిజేశాడు. తల నిమిరాడు. పావలా బిళ్ల చూపించాడు. పావలా బిళ్ల జేబులో వేసుకున్నాడే గాని, కెమేరా సుబ్బారావు కివ్వలేదు.

"రమణా ... నువ్వు అచ్చు 'బాలరాజు' సినిమాలో మాస్టర్ ప్రభాకర్‌లా వుంటావురా! ఫోటోలో యింకా అందంగా వుంటావు!"

వాడు నోరు తెరిచి ముయ్యటం మర్చిపోయేడు.

రమణ కళ్లు మెరిశాయి.

"బాబాయ్ ... నాఫోటో తీశావంటే నీ కెమేరా మళ్లీ అంటుకోను"— అన్నాడు మర్యాదగా.

ఫోటో తియ్యమని అందరూ గొడవ చెయ్యటం ప్రారంభించారు. హిమబిందు లాంటి అందమైన అమ్మాయి ఫోటో తీసి కెమేరా ప్రారంభోత్సవం చెయ్యలనుకున్నాడు. అతనికాఅదృష్టం లేదు!

వాళ్ళందరినీ పెరట్లోకి లాక్కుపోయేడు. కొంతమందిని నిలబెట్టి మరికొంత మందిని కూర్చోబెట్టాడు. ఆ పిల్లల్లో యెవడికో సబ్బుతో మొహం కడుక్కోవాలనే ఐడియా వచ్చింది. సుబ్బారావును వొదిలిపెట్టి పంపు దగ్గరికి పరుగెత్తారు.

సుబ్బారావు సగం పడిపోయిన గోడవైపు చూశాడు.

హిమబిందు కన్పించలేదు.

పెరట్లో తనున్న సంగతి తెలియజేయటానికి పిల్లలను రమ్మంటూ పెద్దగా కేకేశాడు.

మళ్ళీ చూశాడు... ఆమె కన్పించలేదు.

బిలబిలమని పిల్లలందరూ వచ్చేశారు. కెమెరా కంటిదగ్గర పెట్టుకుని 'వెటరన్ ఫోటోగ్రాఫర్'లా చూస్తున్న సుబ్బారావుకు 'రమణ' శాల్తీ కనబడలేదు. కెమేరాను అటు, ఇటూ త్రిప్పి చూశాడు. అయినా ఆ శాల్తీ కన్పించలేదు.

కొన్ని క్షణాల్లో సుబ్బారావు పెట్టెలో దాచుకున్న కొత్త 'టై'ను మెడకు చుట్టుకొని పళ్ళికిలిస్తూ రమణ ప్రత్యక్షమయ్యాడు. సుబ్బారావుకు వొళ్ళు మండుకొచ్చింది. 'ఇజ్రాయేల్' చిన్న దేశమయినా, దాన్ని యేమి చెయ్యలేని 'ఈజిప్టు'లా మనస్సులోనే తిట్టుకున్నాడు. 'ఇజ్రాయేలు'కు 'అమెరికా' సపోర్టు వున్నట్లు, రమణకు వాడి తాతయ్య అండ వుంది.

సగం పడిపోయిన గోడప్రక్క, బాదం చెట్టు నీడలో హిమబిందు తళుక్కున మెరిసింది.

సుబ్బారావు మొహం ఫ్లాషు లైటులా వెలిగింది. యమ అర్జంటుగా జేబులో నుంచి హేండ్‌కర్ఛీఫ్ తీసి మొహం మూడుసార్లు తుడుచుకున్నాడు.

అతను నవ్వాడు.

ఆమె నవ్వలేదు. ఆమెకు నవ్వు రావటం లేదు.

సుబ్బారావు వైపు దీనంగా చూసింది.

ఓపిగ్గా కూర్చున్న పిల్లలు ప్రతిపక్ష సభ్యుల్లా పెద్దగా కేకలు వెయ్యటం మొదలు పెట్టారు.

ఫోటో తీసి పిల్లలపీడ వదిలించుకోవాలనుకున్నాడు. సుబ్బారావు ప్రేమ చూపులు మానేసి, సరైన పొజిషన్‌లోకి వచ్చేసరికి— పిల్లలంతా రాతిబొమ్మలై పోయేరు.

"స్మైల్ ప్లీజ్!" —అన్నాడు పెద్దగా.

రమణగాడు దుర్యోధనుడి నవ్వు నవ్వేశాడు.

సీరియస్‌గా వాళ్ల దగ్గరకెళ్లి నిలబడ్డ వాళ్లని కూర్చోబెట్టి, కూర్చున్న వాళ్లని నిలబెట్టి — వాళ్లమీద కొన్ని క్షణాలు అధికారం చలాయించాడు. ఫోటో తీస్తున్నాడనే గౌరవం కొద్దీ అతను యేం చేసినా కొన్ని క్షణాలు మౌనం వహించారు.

"రెడీ!"

"... ... ..."

"క్లిక్"

ఫోటో తీసేసి వాళ్లని అక్కడనుండి తరిమేశాడు. యెక్కువసేపు అక్కడ నిలబడితే ఫోటో చెడిపోతుందని కొందరిని బెదిరించాడు కూడా.

హిమబిందు ముభావంగా చూస్తూనే వుంది.

ఆమెను పెళ్లి చేసుకోవాలని సుబ్బారావుకు ఐదేళ్లనుంచీ ఐడియా వుంది. ఆమె తండ్రి గుమస్తా కాకుండా గెజిటెడ్ ఆఫీసరైతే, ఆమె చేతులకు మట్టిగాజులు కాకుండా బంగారపు గాజులు వున్నట్లయితే, అప్పు లేకుండా కట్నం యివ్వగల స్థితిలో వుంటే, ఆ అపరంజి బొమ్మ సుబ్బారావు పెళ్లామై వుండేది. పిల్లలతల్లికూడా అయ్యేదేమో!

హిమబిందుతో రెండు మాటలు మాట్లాడడానికి అవకాశం చిక్కింది.

పెరట్లో ... ...

బాదంచెట్టు నీడలో ...

సగం పడిపోయిన గోడ కిరుప్రక్కలా —

వాళ్లిద్దరూ —

"బిందూ!"

జీవితం

— సుధామ

కమ్మని కలలదిండు కాదు జీవితం
కంటకాలతో కూడిన కాలిబాట జీవితం
జీవితం పడకకాదు—జీవితం నడక
చైతన్యపు చెంగలింపు కాదు జీవితం
తరుగులేని తమోనభం జీవితం
పడకపై దిండును కరచుకుని
నరాలచైతన్యపుచెంగలింపుక్రీడేజీవితమన్నట్లు
ఏమిటీ మత్తుమందు సుఖడోల ?
తమస్సే కంటకాలుగా విచ్చుకుని
ఎదపొరల్లో గుచ్చుకుని
నిరాశకు పీఠాం పడుతుంది,
ఈ సుఖడోల తెగిపోయిన రోజు.
ద్వివిధా ప్రవృత్తమైన జీవితాన్ని
ఒకకోణం నుంచే చూడకు మరి
నిమ్నోన్నతాలను రెండింటినీ
ఆలోచనల గ్రాఫ్ కా[illegible]ంలో గుర్తుపెట్టుకుని
ప్రగతి నిర్దేశకత్వ[illegible] చ[illegible]డు
పడుక్కొని నడవకు
నడిచి నడిచి గమ్యంకొసనే పడుకో
కుందేలువు కాకు తాబేలువైనా ఫరవాలేదు
మూపున పగలని ఆశయాన్ని రక్షణగాఅమర్చు[illegible]
పరుగు పందెంలో ఏకాగ్రతలో
హరంవేసిన కమఠం లా బ్రతుకు
మద్యే మార్గంలో మభ్యపెట్టే పూలపొదల్లో దాగకు
ముళ్లల్లో నడిచి పళ్లల్లో తేలు
నటిస్తే బాధితం—నడిస్తే జీవితం

సుబ్బారావు నవ్వేడు

"... ... ..."

"మాట్లాడవేం ?"

"యేం మాట్లాడాలి ? మనస్సంతా మీరే అయినప్పుడు" —

మామూలుగా వున్నట్లయితే బిందు నోటి వెంట ఆ వాక్యం దొర్లేది.

బిందు మామూలుగా లేదు అంటే జ్వరం తగిలిందని కాదు. దెబ్బతిన్న పక్షిలా వుంది.

"యేమిటలా వున్నావు ? నీ ఫోటో తియ్యాలని నేను యెంతో హుషారుగా వస్తే !... బిందూ ! ప్లీజ్... నీ మనస్సులో బాధేమిటో నాకు చెప్పకూడదా ?"

"నన్ను చూడటానికి మళ్లీ యెవరో వస్తున్నారట... ఈ సంబంధం ఖాయమయ్యేటట్లుగా వుంది. యాభయ్యేళ్ల పెళ్లికొడుక్కి పైసా కట్నం అక్కర్లేదట. మావాళ్లు నాకు పెళ్లయినట్లే సంబరపడుతున్నారు."

ఆమె కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

అతని గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి.

అతను మాట్లాడాలనుకుంటున్నాడు. మాట్లాడలేక పోతున్నాడు.

ఆమె దిగులుగా చూస్తుంది.

'రాజధాని ఎక్స్‌ప్రెస్' రాజధానిని వదిలి పెట్టి తన గుండెల్లో పోతున్నట్లుగా ఫీలయ్యాడతను.

పానకంలో పుడకలా... కన్నీళ్లల్లో బొగ్గు నలుసులా—సెన్సారు బోర్డు మెంబరులా—యెవ్వరో పెరట్లోకి రావటంతో ఆమె యింట్లోకి వెళ్లిపోయింది.

నీరసంగా హాల్లోకి వచ్చేసేడు.

పిల్లలు పేకాట ఆడుతున్నారు. ఆట చేతగానివాళ్లు చుట్టూ చేరి గొడవ చేస్తున్నారు. చాపలమీద పడుకుని నిద్రరాక అటు, ఇటు దొర్లుతున్న ఆడవాళ్లు గోలచేస్తున్న పిల్లలను విసుక్కుంటున్నారు.

సుబ్బారావుకు కోపం వచ్చేసింది.

తనబాధని, కసిని, కోపాన్ని యెవ్వరూ గమనించక పొయ్యేసరికి ఆ కోపం—ధరల్లా పెరిగిపోయింది.

మంచినీళ్లు త్రాగుతుంటే చేతిలో గ్లాసు జారిపోయింది.

రేడియో సౌండ్ పెంచేసేడు

మట్టితిన్న పింజేరులా వుండే చిన్న తమ్ముడిని అనవసరంగా నాలుగుబాదేడు.

చొక్కా గుండీలు తెంపుకున్నాడు.

"అసమర్థుడిని"—మొదటిసారి తనలో తాను గొణుక్కున్నాడు...తండ్రితోమాట్లాడి అయినా—పైసా తేల్చుకోవాలనుకున్నాడు... విసవిసానడుస్తూ వరండాలోకి వచ్చేడు.

తండ్రిని చూడగానే 'ఉగాండా సైన్యాధ్యక్షుడు'గుర్తుకు వచ్చేడు.

కొడుకు వైపు చూశాడు తండ్రి.

తండ్రి వైపు సూటిగా చూళ్లేక పోయేడు కొడుకు.

చుట్ట పొగ గుప్పున వదిలేడు ఆయన.

గట్టిగా నిట్టూర్పు విడిచాడు కొడుకు.

...చేతగాని వెధవను ... తండ్రిని అడిగే ధైర్యంలేదు...అసమర్థుడిని ... దద్దమ్మలా, అక్కుపక్షిలా, మూగ వెధవలా పెంచినందుకు వీళ్లనేం చెయ్యాలి ? ... యేమి చెయ్యలేడు తను...చెయ్యకూడదు కూడ ...

సుబ్బారావు మనస్సుకు పక్షవాతం వచ్చినట్లయింది.

చెమర్చిన కళ్లను తుడుచుకుని రోడ్డు మీదకు వచ్చేసేడు. రెండు రిక్షాలు హిమబిందు యింటిముందు ఆగివున్నాయి.

హిమబిందు యేడుస్తూ వుండి వుంటుంది ... ఫోటో తియ్యటానికే సైంలేదు...వీలుపడలేదు.

ఆ అమ్మాయికేం లోపం ? హిమబిందు నాన్నవచ్చి అడిగితే తన తండ్రెందుకో కసురుకున్నాడు. నాన్న వొప్పుకున్నట్లయితే యెంత బాగుండేది ! నాన్నకు డబ్బు కావాలి ! వున్నవాడికి డబ్బు కావాలి ! లేనివాడికి కావాలి !... డబ్బు...పిచ్చి డబ్బు...

పార్కులో, బజార్లో, దుమ్ములో — దూళిలో తిరిగి–తిరిగి యింటికి చేరుకున్నాడు సుబ్బారావు.

హిమబిందు యింటి ముందు రిక్షాలు లేవు.

పెళ్లి కుదిరుండదు ... హాయిగా మళ్లీ కొన్నాళ్లు హిమబిందుతో మాట్లాడవచ్చు... నాన్నతో పోట్లాడాలి ! బిందును పెళ్లి చేసుకోవాలి.

'బవేరియా' ను ఆక్రమించుకోటానికి ముందుకు చొచ్చుకు వెళ్తున్న 'నెపోలియన్'లా యింట్లోకి అడుగు పెట్టాడు.

తండ్రి మాటలు సుబ్బారావు చెవుల్లోకి దూసుకుపోతున్నాయి.

బీరువాపై అరలో పెట్టిన కెమెరాను అందుకోవాలని రమణ తాపత్రయ పడుతున్నాడు.


హిమబిందు పెళ్లి నిశ్చయమైందట.


"అబద్దం ... అంతా వొట్టిదే ... హిమబిందు నా పెళ్లాం" ...— గట్టిగా అరవాలనుకున్నాడు సుబ్బారావు. మెదడులో యేదో నరం "క్లిక్" మని శబ్దం చేస్తూ తెగిపోయింది.

సుబ్బారావు పెద్దగా నవ్వేసేడు.

'రమణ' చేతుల్లోనుంచి తప్పించుకుని క్రిందపడి పగిలిపోయింది 'కెమెరా'.

25—10—74




నేను అత్యధిక సౌలభ్యం గలవని పేరు పడ్డ బ్లేడ్‌లనూ, అంతరిక్షంలోంచి ఊడిపడిన బ్లేడ్‌లనూ వాడాను.
కత్తి పదునుగల బ్లేడ్‌లూ మరియూ చిత్రమైన లోహములు వెదజల్లబడి రూపొందింప బడిన బ్లేడ్‌లూ వాడాను.
కాని ఎంత గొప్ప పేరువడిన బ్లేడ్ వాడినా చర్మం తెగటం, మండడం, గాట్లుపడడం మాత్రం తప్పలేదు.
చివరకు సిల్వర్ ప్రిన్స్ వాడాను అది కేవలం వాగ్దానాలు మాత్రమే చేయని బ్లేడ్-దాంతో నేను నున్నగా, శుభ్రంగా క్షౌరం చేసుకోగలిగాను.
సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని, శుభ్రమైన క్షౌరాలను సమకూర్చే బ్లేడ్
SILVER PRINCE
STAINLESS
సిల్వర్ ప్రిన్స్-క్షౌరం చేసుకొన్న ప్రతిసారి ఆనందానుభూతినిచ్చేందుకు
సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్లేడ్‌తో శుభ్రమైన నున్నని క్షౌరాలు వీలవుతాయి. ప్రతి సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్ పురోగమించిన భారత దేశ సాంకేతిక విజ్ఞానంతో, దిగుమతి చేయబడిన
SILVER
PRINCE
STAINLESS
SILVER PRINCE
స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయబడుతుంది. ఈ కారణాలవల్ల క్షౌరం చేసుకొనేటప్పుడు మీకు అపూర్వమైన ఆనందానుభూతి కలుగుతుంది. సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్‌తో క్షౌరం గొప్పహాయినిస్తుంది.
Grant.5.TL

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

వి. ఆర్. భద్రావతి.

మినీ ఇంటర్వ్యూలో హేమమాలిని, ధర్మేంద్ర, రాజేష్‌ఖన్నా అభిమాన నటులని ఎవాధాంం యిస్తారు.

తప్పేముంది? మనవాళ్ళు ప్రస్తుతం ఇమిటేట్ చేస్తున్నది వాళ్ళనే కదా?

వై. ఎమ్. ఎస్. నవుదురు.

మనసున్న మనిషికంటే మనిషి సంపాదించిన డబ్బుకి సంఘంలో విలువిస్తున్నారు కదా! మరి మనసున్న మంచి మనిషికి సంఘంలో ఆప్తులెవరండి?

డబ్బు!!

బి. కె. కె. పెంటపాడు.

మరుజన్మ ఉన్నదో లేదో! అప్పుడి మమత లేదుపు తాయో...

జ్ఞాపకం చెయ్యకండి. ఇప్పట్నుంచి బాధగా ఉంటుంది!

ఎస్. వి. ఆర్. నందిగామ.

జగమేమాయ—బ్రతుకే మాయ. అన్న పెదాలతో మీరు ఏకీభవిస్తారా?

ఎలా ఏకీభవింపడం— ఈ కష్టాలన్నీ ఏమిటి? మాయ కాదే!!

కల్పన. అంగలూరు.

మీకేదైనా లాటరీలో లక్షరూపాయిలు వస్తే. ఆ టిక్కెట్టు ఎవడో దొంగ ఎత్తుకుపోతే— ఆతనిమీద మీరు పోలీసు కంప్లయింటు యిస్తారా?

కల్పనా—నీపేరు బాగా వూహించి పెట్టారు పెద్దలు. అసలు లాటరీ టికెట్లు కొనే అలవాటే లేని నాకు లక్ష ఎలా వస్తుంది? వచ్చిందేపో. .అది పోతే—ఏమని రిపోర్టిస్తాను. యిస్తానే పో..ఆటికెట్టు పోలీసుచ్చుకుంటాడు గాని నా చేతికి వస్తుందా?! వచ్చిందేపో... అప్పటికి పుచ్చుకునే టైము లిమిటు దాటిపోతుంది!

పి. ఎస్. ఆర్. ఆదోని.

మన ఆదిమ దంపతులయిన ఆడాము ఈవ్‌లపై మీ అభిప్రాయం?

వాళ్ళకంటే మనం వేయి రెట్లు నయం బ్రదర్. మానవ జాతి ఆదిమ దంపతులానాడు ఒక్క ఆపిల్ పండు కోసం స్వర్గాన్ని నరకంగా చేసేశారు. ఇప్పుడిక వారుంటే— రేషన్ కార్డు కోసం, కిరసనాయిలు కోసం, తిండి కోసం, బట్ట కోసం. . ఏం చేసేవారో?! ఏమంటారు?

కె. బి. హెచ్. ఆర్. తొగరం.

మిమ్మల్ని రెండు వేర్వేరు యుగాల నాటి దేవతల పేర్లతో పిలుస్తారు కదా? మీ పెద్దలే వుద్దేశ్యంలో అలా నామకరణం చేశారు?

పెద్దలంత దూరం ఆలోచించినట్టు లేదు రావుగారూ. నా ముక్కు గ్రుటా చూసి మేనత్త పోలిక అని పేరు పెట్టారు. తీరా పెద్దయ్యాక ఆవిడగారి గయ్యాళితనం కూడా వచ్చేసింది!

జి. వి. ఆర్. కాకినాడ.

జరిగిన దుర్ఘటన. . మరచి పోలేక బాధతో కుమిలి పోతున్నాను. .

జరిగి పోయినది గతం. ఆ బాధ కూడా గతించి, పోయినదే! నిజాని కందుకు సంతోషించాలి.

ఎమ్. ఎస్. ఎన్. విశాఖపట్నం.

ప్రేమించినట్టు, ఎలా తెలుస్తుంది ...?
కన్నుల నిద్దురరాకపోతే—
పడ్డామనుకో ప్రేమలో—
తిన్నది హితవు కాకపోతే—
పడ్డామనుకో ప్రేమలో—అని పెదా కవి వివరణ!

ఇ. ఎస్. ఆర్. సూళ్ళూరుపేట.

తప్పు అంటే తెలియక పోవడమే ఏ తప్పు అంటాను.

కాని ఏం లాభం? చేసిన తప్పు తెలియకుండా వుండడం — అసంభవం — లోకానికొక్కక పోయినా మనస్సుకైనా— తెలిసి తీరుతుంది.

పి. వి. పి. పెద్దపల్లి.

కె. రా. గారూ మీరు ప్రధానమంత్రి అయితే?

అబ్బా యిప్పుడా! కాస్త దేశం స్థిమితంగా వున్నప్పుడు చెయ్యండి.. అప్పుడు ఏ మీలాంటివారిని "పి. ఎమ్. ఇన్‌చార్జి"గా పెట్టి ప్రపంచ యాత్ర చేసి వస్తాను..

ఆర్. జి. ఎల్. విశాఖపట్నం.

పొగడ్తల వెనుక స్వార్థం వినుర్నుల ఎటుక అభిమానం వుంటుందని మనిషికి తెలియచేయడం ఎలా?

వనికట్టుకుని తెలియచేయక్కరలేదు—గుర్తించాలన్న కోరిక వుంటే —అవే తెలియచేస్తాయి!!

జె. పి. ఆర్. టి. టి. పి. ఎస్.

మనిషి ఆలోచనలకు ఆచరణలకు అంత తేడా ఎందుకొస్తుందనా? ఏ పని అయినా ఎలా చేయాలో తెలుసుకోవడం సులభం—చేయడంకంటే. అందుచేత—ఆ తేడా!

వి. ఎస్. బరంపురం.

వేశ్యకు కన్నీరెప్పుడు వస్తుంది?

నిత్యం—కాని ఆ కన్నీరు అందరికీ కనబడదు.

ఎమ్. పి. హైద్రాబాదు.

ఈ వాతావరణానికి కొట్టుకుపోతున్నామనిపిస్తూందండి?

మీ హైదరాబాదు వాతావరణం అలాగే వుంది బాబూ ఇప్పుడు! ఎండవేడికి కొందరు కొట్టుకుపోతూంటే— కొందరు వెలుగుచే పట్టంకట్టే వాడా విడితో ఆత్రుతతో— సంఘాలతో సమానేర్కో— పితమాతమైపోతున్నట్టు కన్పిస్తున్నారు!

అమెరికాలో

సెక్సోత్సాహము లేక సెక్సోత్సం

1960 ఆరంభం నాటికి యునైటెడ్ స్టేట్స్‌లో అంతకు ముందున్న స్థితి మారి, జనానికి "సెక్స్" మీద మోజు ప్రారంభమయ్యింది. ఈ మోజు పో పదేళ్లు జీవించింది ప్రపంచంలో మిగతా దేశాల్లో లాగ అమెరికాలో కూడా యువతరంలో పో రకం నిర్లక్ష్యం పెంపొంది, తరాలలో వ్యత్యాసం ఏర్పడింది. జీవితానికి, భార్య అనే పదానికి అర్థం మారిపోయింది.

ఒకరి భార్యను ఒకరు మార్చుకోడమనే క్రొత్త పద్ధతి ఆరంభమయ్యింది. పట్టణాలలో యువకు లొకరి భార్యను ఒకరు మార్చుకోటం చేశారు. ఈ పద్ధతి యునైటెడ్ స్టేట్సాఫ్ అమెరికా అంతా వ్యాపించింది వీటి కోసం ప్రత్యేకంగా మ్యాగజీనులు, బారులు, క్లబ్బులు, కలయికలు పోట్లు తంత్రాలు. కొత్త కొత్తవి పుట్టాయి.

సెక్స్ రచనలపై మోజు

ప్రఖ్యాత సెక్స్ రచయిత గిన్స్‌బర్గ్ వంటివారిని చూసి "ప్లేబాయ్", "జనిసిస్" వంటి బొమ్మల పత్రికలు బయలుదేరాయి ఈ రకం పత్రికలు ప్రతి బుక్ షాపుల్లోనూ స్థానాలు సంపాదించాయి. పేరున్న థియేటరుల్లో "హోహో! కలకత్తా" "హెయిర్", "డియోనిసియస్" వంటి ఉగ్ర, అసభ్య దృశ్యాలున్న నాటక ప్రదర్శనలు విజృంభించాయి. సెక్స్ పుస్తకాలు పెను ప్రవాహంలా అమ్ముడు పోసాగాయి. "జాన్సన్ ప్రయోగాలు" వంటివి సెక్స్‌లో విజ్ఞానానికి సంబంధించినవి అయినా అవి జనం మీద మంత్రంలా పని చేశాయి డాక్టర్ డేవిడ్ రెబిన్, డాక్టర్ అలెక్స్‌కమ్‌ఫర్ట్ వంటి రచయితల పుస్తకాలు చూసి "ప్లేబోయ్" వచ్చి మరింత ఆర్థిక విజయాన్ని చేపట్టింది. "పెస్ ధవుస్" "ఓయ్" వంటి పుస్తకాలు కూడా బయలు దేరాయి సెక్స్ బొమ్మలతో, దిగంబర బొమ్మలతో మ్యాగజేనులు పుస్తకాలే గాక, ఆ రకం సినిమాలు కూడా పుంజుకుని కొత్త రకం జనులను సృష్టించాయి.

బూతు ప్రచురణలకు, సినిమాలకు యావత్ ప్రపంచమూ సారవంతమైన భూమేనని నాటి ప్రచురణ కర్తలు గ్రహించారు. ఈ విషయం బొత్తిగా తెలిని పల్లెటూళ్లు, పట్నాలు కూడా పుస్తకాలుండి ఇలా అసభ్య, అశ్లీల సాహిత్యం విశాల హితవు చూపించనారంభించాయి.

అశ్లీల సాహిత్య నిషేధం !

1969 లో జరిగిన "పోర్నోఫెయిర్" (బూతు సంబంధమైన గ్రంథాలు మొ: గువాటి ప్రదర్శన)

(40 వ పేజీ చూడండి)



—— సీరియల్ ——

లాలస

—— కాకాని కమల ——

(గత సంచిక తరువాయి)

ఆ రోజు ఉస్మానియా హాస్పటల్ మెడికోస్‌తో కోలాహలంగా వుంది. స్టూడెంట్సు ప్రసూతి కేసులుకు హాజర్ అయ్యారు. ఒక్కొక్క స్టూడెంటు 30 కేసులు చేపట్టాలి. శ్రీనివాస్, అతని స్నేహితుడు రమేష్ చేతులు శుభ్రం చేసుకుని హోటల్‌కి దారితీసారు. దగ్గర్లోవున్న చిన్న హోటల్‌లో కూర్చుని కాఫీకి చెప్పారు శ్రీనివాస్ కబుర్లు చెపూ్త మెల్లిగావేళ్లతో టేబుల్ తాటిస్తుంటే వ్రేలినున్న పచ్చరాయి వుంగరం తళుక్కున మెరిసింది.

"రింగు కొత్తగా చేయించావా ? చెప్ప లేదేం!" అన్నాడు రమేష్. శ్రీనివాస్ వ్రేలి మున్న ఉంగరాన్ని చొరవగా తీస్తూ.

"లేదురా! మొన్న అబిడ్సులో కొన్నా. మా ఫాదరిన్‌లా ప్రెజంటేషన్" అన్నాడు.

"అంటే మొన్న పండగ బాపతా" అని నుదురు చిట్లించి "మరి నువు వెళ్లినట్టు లేదే!" అన్నాడు ఆశ్చర్యంగా.

రమేష్ నాలుగు నెల్లకొకసారి మావగారింటికి వెళ్లి వస్తాడు. నిర్మలకోసం!

"లేదు."

"అదేం ?"

"వెళ్లాలనిపించలేదు. పరీక్షలని తప్పించు కున్నాను" అన్నాడు.

"నీ మిసెస్‌కూడా వెళ్లలేదా."

"లేదు" అన్నాడు శ్రీనివాస్ నిర్వికారంగా.

"అన్యాయంరా. నువు ఫస్టయిను కూడా వెళ్లలేదు వాళ్లకెంత డిజప్పాయింటు మెంటు అయివుంటుందో! అటువంటప్పుడు ప్రెజంటేషన్సు ఎందుకు తీసుకుంటున్నావ్" అన్నాడు హేళనగా.

"నేనేం తీసుకోలేదు ఆయన ఎమ్. వో. చేస్తే వాన్న కొన్నారు" అన్నాడు

ఇద్దరిమధ్యా కాస్సేపు నిశ్శబ్దం. చివరికి "నీ పద్ధతేం నచ్చలేదురా" అన్నాడు రమేష్ వ్యధనిండిన స్వరంతో రమేష్‌కి శ్రీనివాస్ పెళ్లి సంగతులు అన్ని తెలుసు. అనూరాధని అతను చూశాడుకూడా. రమేష్ కాబోయే భార్య నిర్మలతో పోల్చుకుంటే అనూరాధ వెయ్యిరెట్లు అందంగా వుంటుంది. శ్రీనివాస్ అదృష్టవంతుడు అనుకున్నాడు. కాని స్నేహితుని వాలకం అతనికే మాత్రం నచ్చలేదు. ఆ పిల్లంటే మొఖం మాడ్చుకోటానికి ఆ అమ్మాయేం చేసిందని ? వీడు ఇష్టమయి పెళ్లిపీటలమీద కూర్చున్నాడు గాని వాళ్లు బలవంతం పెట్టలేదుగా మా అమ్మాయిని చేసుకోమని !

"ఒరేయ్ శ్రీనూ! నిజం చెప్పు. కనీసం రాత్రిపూట అయినా ఆ అమ్మాయితో సరిగా వుంటున్నావా ?" అన్నాడు సూటిగా చూస్తూ.

అంత సీరియస్‌గ వున్న శ్రీనివాస్ ఫకాలున నవ్వాడు.

"అదేం ప్రశ్నరా ఫూల్" అన్నాడు.

"నీలాంటివాడికి వెయ్యతగ్గ ప్రశ్నేలే, చెప్పు" అన్నాడు, అతనూ హాస్యంగా. శ్రీనివాస్ ఇంకా నవ్వుతూనే వున్నాడు అతను అలా నవ్వుతుంటే అతని క్రాపులోంచి చిన్న పాయి జారి నుదుటిమీద పడి అతనికి వింత శోభని చేకూర్చింది.

"రాత్రి అయినా పగలయినా ఆవిడ దారి ఆవిడది. నాదారి నాది" అన్నాడు.

"అంటే !"

"అదంతేలే!. . ముందు కాఫీ తాగు" అన్నాడు.

సర్వర్ ఇద్దరికి చెరోకప్పు ఇచ్చి బిల్లు టేబిల్ మీదపెట్టి వెళ్లాడు. రమేష్‌కి అంతా అయోమయంగా వుంది. చదువుకున్నవాడు. సంస్కారంతో ఆదర్శవంతంగా మెలగవలసిన స్నేహితుడు. భార్య విషయానికి వచ్చేసరికి ఇంత కుసంస్కారంగా మెలగటం అతనికి నచ్చ లేదు. శ్రీనివాస్ అన్ని విధాల వుత్సాహ వంతుడైన యువకుడు! అనూరాధ దురదృష్టం కొద్ది అతని హృదయం సంకుచితమై పోయిందేమోననిపిస్తోంది రమేష్‌కు! ఎందుకో ఆ అమ్మాయికి అన్యాయం జరగటం అతను సహించలేక పోతున్నాడు వాళ్లిద్దరు అరమరికలు లేని స్నేహితులు కానటం వల్ల ఎన్నో విధాల నచ్చచెపుతున్నాడు స్నేహితునిగ అది తన కనీస ధర్మం అని అతని నమ్మకం.

కప్పు ఖాళీచేసి టేబుల్ మీద పెడుతూ "ఆ అమ్మాయి పెళ్లి అయినప్పట్నుంచి మీ యింట్లోనే వుంటోంది కదూ" అన్నాడు.

"ఆఁ..."

"మరి కనీసం రాత్రి పూట అయినా మాట్లాడే అవకాశం లేదంటున్నావ్...అంటే కార్యం యింకా..."

మళ్లీ నవ్వులూ చూశాడు శ్రీనివాస్. స్నేహితుని ఆరాటం గ్రహించి పోలేదు రమేష్ శ్రీనివాస్ యొక్క మొదటి మంచి మిత్రుడు. అతని సంగతులు అన్నికూడా రమేష్‌కు తెలుసు.

"ప్చ్... నాకు పెద్దగ అటువంటి ఆలో చన్లు లేవు. హౌస్ సర్జన్ అయ్యేదాకా అసలు అటువంటివి నాకిష్టం లదు" అంటూ జరిగిన సంగతులు అన్ని చెప్పాడు ఈ సంగతి మా మావగారు వాళ్లకి తెలియదని కూడాచెప్పాడు.

అంతా విని రమేష్ దిగ్భ్రాంతి చెందాడు. "అన్యాయంరా శ్రీనూ! చదువుకున్న నువ్వు కూడా ఇంత అక్రమంగా ప్రవర్తిస్తే దేశం చచ్చినా అభివృద్ధి సాధించలేదు. ఆదర్శవంతంగా మెలగవలసిన మనమే ఆడపిల్లల విషయంలో అందునా భార్య విషయంలో ఇంత అన్యాయం చెయ్యటం తప్పు. నీ కిష్టమయి ఆమె మెళ్లో తాళి కట్టినప్పుడు ఆదరించి సుఖపెట్టవలసిన బాధ్యత నీకుంది. అంత ఇష్టం లేనివాడివి, కొన్ని ఆదర్శాలు పెట్టు కున్న వాడివి అప్పుడే మీ పేరెంట్సుని ఎదిరిం

జరిగినకథ 5: రామనాథంగారి భార్య సుభద్రమ్మ. వారికి అనూరాధ, లక్ష్మి, సుందరి, శోభ అనే నల్గురమ్మాయిలు, రమణ అనే అబ్బాయి ఉన్నారు. అనూరాధకు పెళ్లి సంబంధాలు చూస్తుంటారు రామనాథంగారు. అనూరాధని చూసుకుని వెళతారు పెళ్ళివారు. ఎమ్. బి. బి. ఎస్. చదువు తున్న శ్రీనివాస్‌తో అనూరాధ వివాహం జరుగుతుంది. యౌవ్వనోద్రేకంలో తప్పటడుగు వేస్తారు సుందరి కృష్ణలు. భర్త శ్రీనివాస్‌కు తనంటే ఇష్టంలేదని ఎవరినన్నా ప్రేమించి ఉంటాడని అనుకుంటుంది అనూరాధ. పండక్కి రానందువల్ల కూతురు, అల్లుడికిగాను వియ్యంకుడి పేరున డబ్బు పంపిస్తారు రామనాథంగారు.

చాల్సి వుంది పిరికివాడిలా పరిస్థితులకి లొంగి ఆ పిల్ల మెళ్ళో తాళి కట్టిన వాడివి అదే మనస్తత్వంతో నయినా ఆ అమ్మాయిని ఆదరించాలి కదా! అయినా ఆవిడకేం తక్కువ. సహజ సౌందర్యవతి! చదువు లేదనే కదా నీ బాధ ! ఆమె నిరక్షరాస్యురాలు అసలే కాదు. నీవు తల్చుకుంటే ఆ అమ్మాయిని నాలుగేళ్లల్లో గ్రాడ్యుయేటు చెయ్యొచ్చు. రెండేళ్ల నుంచి మీ ఇంట్లో వుంటూ, నువ్వు ఒక్కమాటైనా ఆమెతో మాట్లాడక పోతే ఆ అమ్మాయి ఎంత బాధపడుతుందో ఆలోచించావా ? ఆ స్థానంలో నువ్వే వుంటే ఎలా వుంటుంది ? ఆ మాత్రం విశాల హృదయం లేనివాడివి అసలు పెళ్లెందుకు చేసుకున్నట్లు ? ఆ అమ్మాయి మీ ఇంట్లో వుండవలసిన అవసరమేమిటి? నిన్ను బట్టేగా! నీ వాళ్లంతా ! ఛా...ఛా...ఏంపని చేశావురా" అన్నాడు బాధగ.

అంతవరకూ నవ్వుతూ వున్న శ్రీనివాస్ సీరియస్‌గ అయిపోయాడు. దీర్ఘంగా శూన్యం లోకి చూస్తూ కూర్చున్నాడు. "ఏమిటో రమేష్! నన్ను నేనే తెలుసుకోలేకుండా వున్నాను" అన్నాడు చివరికి.

"శ్రీనూ! ఒక్క విషయం ఆలోచించు. నా సంగతి తెలుసున్నదే! నేను నిర్మలని పెళ్లిచేసుకుంటున్నానంటే ఎందుకు? "ఏంచూసి!"అని అందరూ అడుగుతున్నారు. నల్లగా పీలగ వుండే నిర్మలలో బాహ్యంగా ఏ ఆకర్షణ లేదు. కాని మొదటి నుంచి మా ఇద్దరికి వరసలు కలిపారు మా పెద్దవాళ్లు. మామయ్య వాళ్లు కూడా పెద్దగ ఆస్థిపరులు కారు. అత్తయ్య మామయ్య కూడా నేనొక డాక్టర్నని, కాబోయే అల్లుడ్నని ఎంతో గౌరవిస్తారు. నన్ను చూసి ఎంతో మురిసిపోతారు. నిర్మలకి నా పట్ల వున్న ఆరాధన ఒక్క మాటలో చెప్తే తీరేదికాదు "నీ ప్రక్కన నేను తగను బావా! కాని నువ్వు నన్ను ఇష్టపడటం నా అదృష్టం" అంటుంది మా నిర్మల. నేను నిజంగా నిర్మలని మనసారా ఒప్పుకున్న దానికి కారణం మా మధ్య వున్న ప్రేమ బంధమే! ఆ అమ్మాయిని ఇల్లాలుగ చేసుకుని నేను పొందే ఆనందం, తృప్తి లక్షల విలువ. "నువ్వు మక్కువ పడ్డ అమ్మాయిని చేసుకోవటం కంటే — నిన్ను ప్రేమించే అమ్మాయిని చేసుకోవటం వల్ల సుఖం వుంది" అది స్వార్థమే కావచ్చు.



కాని మనిషికి కొన్ని విషయాల్లో స్వార్థం ఎంతైనా అవసరం.

ఇంకా నీ భార్య చాలా అందమయిన పిల్ల. నువ్వు ఎందుకింత మూర్ఖంగా ప్రవర్తిస్తున్నావో... ఆ పిల్లపట్ల ఎందుకంత కఠినంగా వుంటున్నావో నాకు అంతు పట్టటంలేదు. మన జీవిత భాగస్వామినిగ, మన్ని అమాయకంగా నమ్మి వచ్చిన అమ్మాయిని సుఖపెట్టి ఆదరించటం కనీస బాధ్యత. ఒరే! శ్రీనివాస్! నీకు నా మీద ఏ మాత్రం గౌరవం, ప్రేమ వున్నా ఆ పిల్ల విషయం కాస్త ఆలోచించి చూడు" అన్నాడు అనునయంగా.

పది నిమిషాలు ఇద్దరి మధ్యా మౌనం రాజ్యం చేసింది. వుంగరం తీసి శ్రీనివాస్ వ్రేలికి తొడిగి "పద పోదాం. ఇప్పటికే ఆలస్యమయింది" అంటూ లేచాడు జీవంలేని కళ్లతో మిత్రుడ్ని అనుసరించాడు శ్రీనివాస్. అప్పుడప్పుడు రమేష్ చేసే హితబోధలు అతని మనస్సుకి మంచి మందులా పనిచేసి మంచి

ఫలితాన్ని ఇస్తున్నాయి. శ్రీనివాస్ మనసులో క్రమేపీ పశ్చాత్తాపం కలుగుతోంది.

*　　*　　*

శాంతకి పెళ్ళి కుదిరింది. సత్యనారాయణ పనిగట్టుకుని రామనాథం ఇంటికి వచ్చి చెప్పాడు. ఎక్కడైనా వడ్డీకి 2, 3 వేలు దొరికితే బాగుణ్ణు అన్నాడు. కట్నం నాలుగు వేల ఐదు వందలు. అల్లుడు సెక్రటేరి యిట్‌లో పని చేస్తున్నాడు. జీతం కాక పైరాబడి కూడా వుంటుందిట అన్నాడు. నాకున్నది ఒక్క ఆడపిల్ల. మెళ్ళో రెండు పేటల గొలుసు వుండనే వుంది. ఓ రెండు జతల గాజులుకూడా చేయిద్దా మనుకుంటు న్నాను అన్నాడు.

అంతా బాగానే వుంది. కాని ఈ మధ్య సీతమ్మ ఆరోగ్యం బాగా దెబ్బతింది. బి. పి. అని చెప్పారు డాక్టర్లు. అస్తమానం పడక వేస్తోంది. శాంత పెళ్లికాగానే త్వరలోనే రామం పెళ్లికూడా అయిందనిపిస్తే, లక్ష్మి వస్తే ఇంట్లో కాస్త ఆసరాగా వుంటుంది. శాంత వెళ్లిపోతే ఇల్లు చిన్నబోతుంది. ఇంక నాకు మాత్రం ఎవరు వున్నారు చెప్పు. డబ్బు ఇబ్బందులు ఎప్పుడూ వున్నవే అన్నాడు

లాలస

సత్యన్నారాయణ !

“అయ్యో ఎంతమాట అన్నయ్యా ! ఎంత అయిన వాళ్లమయినా కనీస మర్యాద లయినా చెయ్యాలా ? తొందర్లో లక్ష్మి పెళ్లి చెయ్యా లనే వుంది. వున్నకొద్దికి మాకు బరువే కదా!” అంది సుభద్రమ్మ

“మీరు దానిగురించేం బెంగపడకండమ్మా! మనకి డబ్బు ఇబ్బందులు తీరేవి కాదు. రామం అది ఇష్టపడ్డారు. వాళ్లు చిన్నపిల్లలు కారు. ఇంకా ఆపటం ధర్మంకాదు. మనం ఆలస్యం చేస్తే వాళ్లే చేసుకునే రోజులివి ! నాకున్నది నాకు చాలు. కట్న కానుకలంటూ ప్రత్యేకం నాకేమి ఇవ్వక్కర్లేదు. మనలో మనకి మర్యాద లేమిటి? అయిన వాళ్ల మయినప్పుడు కూడా ఇటువంటి లాంఛనాలు ఏమిటి?”అన్నాడు.

“ఎంతమాట బావగారు. మీ రా మా ట అన్నారు అంతే చాలు. అయినా మా ముచ్చట మాకు వుంటుందిగా” అన్నాడు రామనాథం.

శాంత పెళ్లికి తాంబూలాలు పుచ్చుకున్న రోజు నాటికి సుభద్రమ్మ, రామనాథం కూడా వెళ్లారు. రెండు నెల్ల తేడాలో పెళ్లి ముహూర్తం పెట్టారు. శాంత అత్తారు నంది గామ.కాని భర్త మాత్రం హైదరాబాదులో వుంటాడు. అనూరాధ అత్తగారిల్లూ అక్కడే. తరచూ వదినా మరదళ్లు ఇద్దరూ కల్సుకో వచ్చు అనుకున్నారు. పనిమీద హైదరాబాద్ వెళ్లినపుడు సత్యనారాయణ స్వయంగా వెళ్లి మేనకోడలికి అత్తారికి కూతురి పెళ్లి విష యం చెప్పి ఆహ్వానించాడు. అతను వెళ్ళేసరికి శ్రీనివాస్ ఇంట్లో లేడు. టైము లేక మేనల్లుణ్ణి కలవకుండానే వచ్చేయాల్సి వచ్చింది సత్యన్నారాయణకి. అదీ ఒకందుకు మంచిదే అనుకుంది అనూరాధ.


*　　*　　*

శ్రీనివాస్ అన్న జగదీష్‌కి ఇ. సి. ఐ. ఎల్. ఆఫీసు చాలా దూరం.9గం.కి ఆఫీసు అయినా 7గం.లకే బస్సు వచ్చేస్తుంది. అంత పెంద్రాళే బయలు దేరాలంటే చాలా ఇబ్బం దిగా వుంటుంది. అందుకని క్వార్టర్సుకి ట్రై చేశాడు. అప్లయి చేసిన ఏడాదికి చాన్సు శాంక్షను అయింది. మంచి రోజు చూసి భార్యతో సహా ఆఫీసు క్వార్టర్సుకి కాపురం మార్చాడు. వాళ్లు వున్నప్పుడు ఇద్దరు పిల్లలతో ఇల్లు సందడిగ వుంది. ఇప్పుడు వాళ్లు వెళ్లిపోయేసరికి ఇల్లు చిన్నబోయినట్లయి వెలితి కొట్టింది

లలితకూడా మంచి కలివిడి మనిషి. తోడి కోడళ్లిద్దరూ పన్లు కలిసి మెలిసి చేసుకునే వారు. ప్రతీ దానికి అక్కగార్ని ముందువుంచి వెనకాల వుండి అనూరాధ చేయూత నిచ్చేది. కాని ఇప్పుడు అనూరాధకి బాధ్యతలెక్కువ అయ్యాయి.


శ్రీనివాస్ భోజనానికి వస్తే అన్నీ టేబుల్ మీద వుంచి ఇవతలకి వచ్చేస్తుంది. కాఫీ ఏ చెల్లెలు చేతో పంపిస్తుంది ఈ మధ్య తప్పనిసరి పరిస్థితుల్లో అనూరాధే టేబుల్ మీద పెట్టవలసి వచ్చింది. ఇదివరకంటె ఆపద్బాంధవుల్లా పిల్లలుండేవారు. ఇప్పుడెవ రున్నారు మరి ?

పెళ్లయి రెండేళ్లు దాటిపోతోంది. శ్రీనివాస్ భార్యని పన్నెత్తి పలకరించలేదు. కన్నెత్తి చూశాడో లేదో ఆమెకి తెలియదు. రోజులు అతి సామాన్యంగా గడిచిపోతున్నాయి. అనూరాధకి ఇంటి బాధ్యతల తోటే సరి పోతోంది. శ్రీనివాస్‌కి చదువుకుందుకే ఎక్కడి టైము చాలదు. భర్త పట్టుదల, శ్రమ చూసి అనూరాధ ఆశ్చర్యపడ కుండా వుండ లేక పోతోంది. శ్రీనివాస్ ఫైనలియర్ లోకి



"హార్లిక్స్ నా ఆరోగ్యభీమా" అంటుంది సుచిత్ర. "నా కుటుంబాన్ని శ్రద్ధగా కాపాడేందుకు యిది బాగా సహాయ పడుతుంది."





రోగ నిరోధక శక్తిని కల్గించి నిత్యం ఆరోగ్యం కాపాడుతుంది.


తన కుటుంబాన్ని యింటినీ జాగ్రత్తగా చూసుకోవటంలో సుచిత్ర ఆనందం అనుభవిస్తుంది తన పనినంతటినీ చేసుకునే శక్తిని కల్గించేందుకు ఆమె రోజూ బలవర్ధక ఆహారం 'హార్లిక్స్' తీసుకుంటుంది.

జీవనాధార మాంసకృత్తులతోనూ, రోగనిరోధక శక్తినీ, బలాన్నీ యిచ్చే పోషకాహార పదార్థాలతోనూ, 'హార్లిక్స్'ని తయారు చేశారు.

అందుచేతనే 100 ఏళ్ళుగా తల్లులూ, డాక్టర్లూ హార్లిక్స్‌ని నమ్ముతున్నారు.

"నేనెరిగిన ఆరోగ్యవంతమైన కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయి.

సహజమైన మాంసకృత్తులూ, కార్బోహైడ్రేట్లూ, ఖనిజాలూ, విటమిన్లతో హార్లిక్స్‌ని ప్రత్యేకంగా తయారు చేశారు. ఇది రోగ నిరోధక శక్తిని కల్గించి, నిన్ను మంచి ఆరోగ్యంగా వుంచుతుంది."





దీనిలో ఆరోగ్యముంది.

హార్లిక్స్

మంచి పుష్టికరమైనది

'హార్లిక్స్' రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు

త్వరలో కొత్త సీరియల్

"ఇద్దరమ్మాయిల కథ"

ప్రారంభం! సం.

యువ

పాఠకులకు విజ్ఞప్తి

యువ డిసెంబరు '74 సంచిక రు. 3–00

కాగితం ధర విపరీతంగా పెరగటం వల్లా, కొరతవల్లా యువ డిసెంబరు '74 సంచిక నుండి 3-00 మూడు రూపాయలకు పెంచుతున్నాము.

యువ మామూలు ఆకర్షణలతో, 200 పేజీలతో డిసెంబరు '74 సంచిక వెలువడుతుంది. కాపీలు తగ్గించి ముద్రిస్తున్నాము గాన యువ పాఠకులు, ముందుగా ఏజంటు వద్ద కాపీ రిజర్వు చేసుకొమ్మని విజ్ఞప్తి.

యువ దీపావళి సంచిక 6–00

ప్రత్యేక ఆకర్షణతో పాటు ఆంధ్ర సంస్కృతికి సంబంధించిన మూడు త్రివర్ణ చిత్రములు ప్రకటిస్తాము.

యువ ఆఫీసు, హైద్రాబాదు - 500001.

లాలస

వచ్చాడు. "తరువాత ఒక ఏడాది హవుస్ సర్జన్ చేస్తే ఎక్కడో గవర్నమెంటు జాబ్‌లో స్థిరపడవచ్చు. ప్రవైటు ప్రాక్టీసు పెట్టే స్థోమతు ఎలాగూ లేదు" —అనుకున్నాడు

ఇప్పటికి నాలుగు రోజుల నుంచి పనిమనిషి రావటంలేదు. అనూరాధ ఎడతెగని పనితో సతమత మవుతున్నది. ఆ రోజు శుక్రవారం కావటంతో చీకట్లు విడకుండా లేచి తలంటు కుంది. తరువాత ఆడపడుచు అంటుకుంది. ఆ పిల్ల ఈ రోజు ఉదయం పూట కూడా ట్యైపు క్లాసు కెళ్లింది.

ఎనిమిది గంటలు అయ్యేసరికి అందరి కాఫీలు స్నానాలు అయ్యాయి. శ్రీనివాస్ కోసం అత్తగారు కాఫీ కుంపటి మీదే 'వుస్మా' కలియ బెట్టింది.

ఆ రోజు అనూరాధ గులాబిరంగు చీర జాకట్ వేసుకుంది. తెల్లటి ముఖానికి పసుపు రాయటం వల్ల వింత శోభతో మెరుస్తున్నది. గుండ్రంగా ఎర్రటి తిలకం రెండు కను బొమ్మల మధ్య పెట్టుకుంది. తలంటుకున్న జుట్టుని లూజుగా రిబ్బనుతో కట్టింది. చిన్న పీట వేసుకుని కత్తిపీట ముందు కూర్చుని 'క్యాబేజీ' సన్నగా తరగటం మొదలు పెట్టింది. హాల్లో రేడియో లో నుంచి ... ...

"ఈ పేద పూవలపు లేపగిది చేరునో"...

అన్న లలిత గీతం శ్రావ్యంగా వినవస్తున్నది. ఈ పాట ఆడవాళ్ళు పాడాలిగాని మగవాళ్ళు పాడటమేమిటి ? అనుకుంది అనూరాధ. క్యాబేజీ పువ్వుకి అరచేతికి మధ్య కత్తివుంది. సన్నగ అతివాకచక్యంగా తరిగి పోస్తున్నది. తల వంచుకొని దీక్షగా పనిలో మునిగిన అనూరాధ భర్త రాకని గమనించలేదు. అసలు ఆమె దృష్టి అంతా తరిగే కూరమీద కన్న వినవచ్చే పాటమీదే వుంది. శ్రీనివాస్ డ్రస్ చేసుకుని టిఫిన్‌కోనం వచ్చి కూర్చున్నాడు. తల్లి దొడ్లో గోడదగ్గర నుంచుని ప్రక్కింటి ఆవిడతో మాట్లాడుతోంది. ఆరోజు శ్రీనివాస్ 8-30 గంటలకే కాలేజికి వెళ్ళాలి. 9 గంటలకి ఒక ముఖ్యమయిన ఆపరేషన్ వుంది ఆ సమయానికి అటెండు అవ్వాలి. అందుకని టిఫిన్‌చేసి వెడతానని చెప్పాడు. అతను చప్పుడు కాకుండా వచ్చి కూర్చోవటంతో అనూరాధ గమనించలేదు. పైగా తలంటుకున్న జుట్టు తేలికయి నుదుటిమీద పడి కళ్లను ప్రక్కలనుంచి కప్పేస్తోంది.

అట్లా కూర తరుగుతున్న అనూరాధని—మొదటిసారిగా—దీక్షగా చూశాడు శ్రీనివాస్. ఆ క్షణంలో ఆమెపై అతనికెందుకో చాలా మక్కువ కలిగింది. అతి నిశ్శబ్దంగా సహనంతో సాగిపోయే అనూరాధని చూస్తుంటే అతనిలో ఈమధ్య కొంచెం మార్పు కలుగుతోంది. మనిషన్నవాడికి అది సహజం ! ఒక్కొక్క భంగిమలో అనూరాధని చూస్తుంటే అతనికి ఒకోసారి ఆమెని దగ్గరికి తీసుకుని లాలించా లనిపిస్తోంది. పైగా అతని ప్రాణమిత్రుడు రమేష్ బాగా సంచలనాన్ని రేపి అతనిలోని మానవత్వాన్ని మేల్కొల్పుతున్నాడు. అనూరాధకి తాను అన్యాయం చేస్తున్నానేమోనన్న శంక హృదయాంతరాలల్లో కలవర పెడుతున్నది. నిజమే ! ఆ పిల్లలో తప్పేముంది? అనిపిస్తున్నది అతనికి. అహంకారంతో దుర్వర్తనుడయినా, శ్రీనివాసు చదువుకున్న వాడు. ఎప్పుడో అప్పుడు అతనిలోని నిద్రాణమైయున్న సంస్కారం మేల్కొనక మానదా? కాలేజీ మర్చిపోయి అట్లాగే అలోచిస్తూ, పంటితో క్రింది పెదవి నొక్కి బొటనవ్రేలితో గెడ్డం రాచుకుంటూ భార్యకేసే చూస్తూ కూర్చున్నాడు. మోచేత్తో ముంగురులు పైకి తోసుకుంటూ తలెత్తిన అనూరాధ ఎదురుగా కూర్చున్న భర్తని చూసి తృళ్ళిపడింది. ఆ ఖంగారులో కాలికింద నున్న కత్తిపీట జారిగి ఆమె చేతి బొటనవ్రేలు తెగింది. 'అబ్బా' అంది చిన్నగా. అప్పుడే ఎర్రగా నెత్తురు చిమ్ముకు వచ్చింది.

"అరె... రె... తెగిందా" అంటూ అప్రయత్నంగా లేచి వచ్చాడు శ్రీనివాస్... అనూరాధ చటుక్కున లేచి నుంచుంది. శ్రీనివాస్ ఆమె దగ్గరకు వచ్చి తన చేతుల్లోకి ఆమె వ్రేలు తీసుకుని నెమ్మదిగ వత్తి చూశాడు. "వుండు... వస్తా" అంటూ గబగబా గదిలోకి వెళ్లి అయోడిన్‌సీసా దూది తెచ్చాడు. అతని ఈ చర్యకి అనూరాధ దిగ్భ్రాంతి చెందింది. ఆమెకి ఇదంతా ఒక కలగా తోచింది. తనను చూస్తేనే మొఖం చిట్లించుకునే భర్త ప్రవర్తన ఆమెకి ఆశ్చర్యంగా వుంది. ప్రక్కనేవున్న మసిబట్టకి వ్రేలు వత్తిపెట్టింది.


"అరె ! అదేం పని... వచ్చేలోగా" అంటూ గద్దించి ఆ గుడ్డ తీసేసి నీళ్లతో గాయాన్ని కడిగి, దూదితో అయోడిన్ అద్దాడు. తెల్లగావున్న బాండేజి గుడ్డని సన్నగా కత్తిరించి కట్టాడు. తల వంచుకుని దీక్షగా ఆ కాస్త పనిని అతను చేస్తున్నప్పుడు స్వప్నలోకంలోంచి చూస్తున్నట్లుగా అతన్ని చూడసాగింది. తెల్లటి అతని మొఖంలో గెడ్డం గీసినంత మేరా పచ్చటి తమలపాకు వర్ణంలో మెరుస్తున్నది. కృతజ్ఞతతో ... ... ఆనందంతో ఆమె కళ్లు నిండి కన్నీటి పొర క్రమ్మింది. కళ్లు ఎత్తి చూసే ధైర్యం లేక పడి పడిగ పెరట్లోకి ఒచ్చేసింది. ఆమె హృదయం దడ దడ లాడుతున్నది. పెళ్లి అయిన ఇన్ని రోజులకి భర్త ప్రేమామృతాన్ని చవిచూసిన తొలిరోజు ఇది. ఆరోజే ఆమె నూరేళ్ళ దాంపత్య జీవనానికి నాందీ గీతం పలికింది.

గబగబా అత్తగారి దగ్గరకు వెళ్లి "ఆయన టిఫిన్‌కు వచ్చారు" అని చెప్పింది. రాజ్యలక్ష్మమ్మ కబుర్లు కట్టిపెట్టి వంటగది లోనికి వచ్చింది. అప్పుడే ఆడబిడ్డ గీతకూడా పైపు క్లాసునుంచి వచ్చింది. ఆరోజు ఆమెకి థియరీ క్లాసు ఉండటంవల్ల ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లింది.

భర్త టిఫిన్‌చేసి వెళ్లిపోయేదాకా మళ్లీ అతని కంట పడలేదు. భర్త ప్రవర్తన ఆమెకి వింత అనుభూతిని రేకెత్తించిమనసులో గిలిగింతలు పెడుతున్నది. ఆయనెందుకలా చేశారు ? నామీద ప్రేమచేతా ! అనుకుంది. కాని అలా అనుకుందుకు ఎక్కడా ఆస్కారం కనిపించలేదు. ఈ రెండేళ్లబట్టి లేనిప్రేమ ఒక్కసారే ఎలా వస్తుంది? కాదు అనుకుంది నిరాశగా. అతను డాక్టరు. బాధలోవున్న వాళ్ళకి వుపశమనం చెయ్యటం అతని విధి. వైద్య వృత్తి చేపట్టినవాళ్లు వాళ్ళకి తెలియకుండానే ఆ విధంగా ప్రవర్తిస్తారేమో. ఆయన అంతే ! కావచ్చు, అన్న నిర్ణయానికి వచ్చింది.

కాని ఆ రోజంతా ఆమెకి తెలియని ఆనందం మదిలో నాట్యం చేసింది. పదే పదే అదే సంఘటన తలుపుకు రాసాగింది.

(ఇంకా వుంది)



వారఫలం

—మహేష్—

25–10–1974 శుక్రవారం మొదలు 31–10–1974 గురువారం వరకు.

మేషం — వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి ప్రయాణాలు ఫలిస్తాయి ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి ఆందోళన కలుగుతుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది నూతన విషయాలను తెల్సుకొంటారు

వృషభం — అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి పుణ్యకార్యాలు చేస్తారు విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది సాహసిక వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమకు గురికాగలరు స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది వ్యతిరేకమైన వార్తలను వింటారు

మిథునం — వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది నూతన వ్యవహారాలు లాభిస్తాయి స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి వారం ఆఖరులో మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

కర్కాటకం —మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి రావలసిన డబ్బు అందుతుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు దైవకార్యాలు నెరవేరతాయి

సింహం — మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది వారం మధ్యలో వ్యతిరేక పరిస్థితి ఏర్పడుతుంది సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి బంధువులకు చికాకులు ఏర్పడతాయి

కన్య — ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు పోటీవారితో మాట పట్టింపులు తగవు ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలోచనలు చేస్తారు వారం ఆఖరులో ప్రయాణ పిదప, ప్రయోజనం మరొకరిది కావచ్చును స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది

తుల — వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి మిత్రుల సహాయం లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులువస్తాయి వారం ఆఖరులో భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి స్త్రీలకు-- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది

వృశ్చికం — మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది పోటీవారితో గౌరవం లభిస్తుంది వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి అనవసరమైన సందేహాలు కలుగుతాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు

ధనుస్సు — వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది ప్రయాణాలు బాగుంటాయి ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది స్త్రీలకు అనుకూలమైన వార్తలను వింటారు బంధుమిత్రులను కల్సుకొంటారు

మకరం — మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది రావలసిన డబ్బు అందుతుంది అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు వారం ఆఖరులో మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది నూతన విషయాలను తెల్సుకొంటారు

కుంభం — మీ కార్యక్రమాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు సాహసిక వ్యవహారాలు లాభించగలవు స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

మీనం — చేజిక్కిన అవకాశము కూడా జారిపోవచ్చును ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు ప్రయాణాలోచనలు చేస్తారు ●


ఈ ఏటి మేటి కేలి-క్లాత్ చీరెలలో కొన్ని క్రొత్త డిజైనులు.
కల్పనా కృతులు
సాంప్రదాయక సొంపులు
ంగుల్లో త్రికోణాలు
పూల పరువాలు
గీతల హరివిల్లు
కేలి–క్లాత్ చీరెలు
100% సింథెటిక్సు, సింథెటిక్-నూలు మిశ్రమాలు, 100% నూలు రకములలో.
Shilpi 2 CM-9/74 Tel

ప్రేమకథ

జ్యోతిప్రసాద్



'మాస్టారూ మీకు ఉత్తరం వుంది' పోస్ట్ మాన్ నరసయ్య పిలిచాడు ప్రకాశాన్ని

ఎక్కడినుండా అని అన్యమనస్కంగా ఆలోచిస్తూ కవరు చింపిన ప్రకాశానికి ఈస్ట్‌మన్ కలర్ సినిమాలో టైటిల్స్‌లా కనిపించాయా అక్షరాలు 'ప్రజలూ — సినిమా' శీర్షికపై పత్రికవారు నడిపిన వ్యాసరచన పోటీలో తన వ్యాసానికి కన్సొలేషన్ బహుమతి వంద రూపాయలు ఫొటోతోపాటు జీవిత వివరాలు పంపమని వ్రాశారు

అంతకుమునుపు తాను పంపిన రెండు మూడు కథలూ, ఐదారు గేయాలూ త్రిప్పి పంపారు మర్యాదగా వివిధ పత్రికలవారు ఇప్పుడు ప్రకాశానికి ఒళ్లంతా ఏమిటో పులకింత మనసంతా యేదో గిలిగింత ఆ దివ్యానుభూతి మనుష లందరికీ లభించేది కాదు ఒక్క రచయితలకే ఆ లవకాశం అందులోను తన రచన మొదటిసారిగా అచ్చయ్యే తరుణంలో రచయితలు పొందే మధురానుభూతీ అభూతపూర్వమైన ఆ ఆనందమూ మామూలు వాళ్లకు అర్థం కావు

"హార్టీ కంగ్రాచ్యులేషన్స్ ప్రకాశం" అని జ్యోత్స్న విరబూసిన గులాబిలా నవ్వుతూ అభినందించి, కాఫీ యిచ్చినప్పుడు ప్రకాశం పొందిన ఆనందాన్ని కొలవడానికి ఈ లోకంలో సాధనం లేదు

"కథలేమైనా వ్రాయరాదా ప్రకాశం" జ్యోత్స్న ముంగురులు సవరించుకుంటూ మంచి పోజుతో అంది

"కొన్ని థీమ్స్ ఉన్నాయి ఇంకా ఎలాబరేట్ చెయ్యలేదు"

"ప్రేమ కథ లేవన్నా ఉన్నాయా ?"

'ప్రేమ కథలు నేను వ్రాయను జ్యోత్స్నా! సమాజంలో ఎటు చూసినా అవినీతి, స్వార్థం, అరాచకం, ఆకలి, కన్నీళ్లు, నిరుద్యోగం, నిరాశా నిస్పృహలు వేయి నాలుకల పాముల్లా విజృంభిస్తుంటే, పాతబడిన పుచ్చిపోయిన ప్రేమ కథలు వ్రాయడమంటే నా కిష్టంలేదు"

"అయితే పెద్ద ఆశయాలు, ఉత్తమ అభిరుచులే వున్నాయన్నమాట ఈ భవిష్యద్రచయితకు!" ప్రకాశం యిచ్చిన కాఫీ కప్పును అందుకొనేటప్పుడు సున్నితంగా జోత్స్న వ్రేళ్లు అతన్ని తగిలాయి

"ఇదే పెద్ద ఆశయం అని నేననుకోను జ్యోత్స్నా! సమకాలిక సమాజంలోని సమస్యలను దర్పణంలో ప్రతిబింబంలా తన రచనల్లో ప్రతిఫలింప చేయడం రచయితల కనీస కర్తవ్యం అనే నా అభిప్రాయం" జోత్స్న వేపు ఆత్మీయంగా చూస్తూ అన్నాడు ప్రకాశం

"ఏమో బాబూ! నేను ప్రేమ కథ లంటేనే బాగా యిష్టపడతాను సమాజంలో సమస్యలు కాలాంతరంలో రూపాంతరం పొందుతాయేమో గాని ప్రేమ అజరామరంగా ఉంటుంది ప్రకాశం! నిన్న ఉన్నది నేడు ఉన్నది రేపుకూడా ఉండేది ప్రేమ అసలు ప్రేమ కథ వ్రాయలేని రచయిత రచయితేనా ?" — క్వశ్చన్‌మార్కు ముఖంపెట్టి పంతుమ్మలా నుంచున్న జ్యోత్స్నను కాసేపు కన్నార్పకుండా చూస్తూ వుండిపోయాడు ప్రకాశం పదోతరగతి చదివిన జ్యోత్స్నలో ఎంత తార్కిక శక్తి ఉందనుకున్నాడు ప్రకాశం

* * *

రెండు నెలల తరువాత ప్రకాశం వ్రాసిన 'నడుస్తున్న చరిత్ర' అనే కథ ప్రచురితమైంది ఓ మాస పత్రికలో 'సెక్యులర్' సమాజంలో ప్రభుత్వం జరుపుతూన్న తారతమ్యాలూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు పడుతున్న అవస్థలూ చక్కగా నిరూపించాడా కథలో ప్రకాశం ఆ కథను అభినందిస్తూ నలుగైదు లేఖలు కూడా వ్రాశారు పాఠకులు వార పత్రికలో 'వీరరాజు కథ' అని ఒక కథ వ్రాశాడు అందులో సినిమాల్లో చేరాలని యువతీ యువకులు మద్రాసు చేరి పడే యమ యాతనలను వ్యంగ్యంగా హాస్యోక్తులతో చక్కగా వ్రాశాడు 'న్యాయం' అనే పేరుతో ఆఫసుల్లో, న్యాయస్థానాల్లో సమాజంలో జరిగే వివిధ అక్రమాలను కళ్లకు కట్టేసట్లు వివరిస్తూ ఓ కథ వ్రాశాడు 'థీమ్' అంటూ దొరికితే దాన్ని కథగా మార్చగల శక్తి, నేర్పు ప్రకాశానికి అలవడ్డాయి ఇప్పుడు ప్రకాశం కథలూ, గేయాలూ వ్రాసే రచయితల రంగంలో కాస్త చెయ్యితిరిగిన వాడుగా తయారౌతున్నాడు అతని రచనలు ప్రచురింపబడినప్పుడు ఎవరికీ చెప్పడు ఎవరికీ చూపించడు ఎందుకంటే తానుగా 'నేనూ ఒక రచయితను' అని చెప్పుకునేటంత స్థాయి తనకు లేదనే అతని విశ్వాసం కానీ జ్యోత్స్నకు, పత్రికా సంపాదకులు పచురణకు ఆమోదం తెలుపుతూ ఉత్తరం వ్రాసిన దగ్గర నుండీ అన్నీ చెప్తుంటాడు ఆ సంచిక చూపిస్తాడు వాటిని జ్యోత్స్న విమర్శిస్తుంటే ప్రకాశం హృదయం పల్లవిస్తుంది ఆమెచేత అభినందన లందుకొనేటప్పుడు అతని హృదయం ఆట వస్తువు నందుకున్న పిల్లవానిలా పరవశమౌతుంది

ప్రకాశం ప్రేమ కథ వ్రాయలేదు కానీ నిజ జీవితంలో ప్రేమకు దూరంగా ఉండలేకపోయాడు అతని హృదయ క్షేత్రంలో ప్రేమ బీజం అంకురించింది జ్యోత్స్న జ్యోతిలా వుంటుంది ఎర్రగా పండు కోతిలా వుండదు చామనచాయగా, నాజూగ్గా వాడి బాణంలా వుంటుంది నిక్కచ్చిగా మాటాడుతుంది చక్కని విమర్శలు చేస్తుంది జ్యోత్స్నను తన జీవిత భాగస్వామినిగా చేసికోవాలని అతని హృదయ కుహరం ఆరాట పడుతూంది క్రిందటి నెలలో తన గేయం ప్రచురింపబడ్డప్పుడు చూశడు జ్యోత్స్నను మళ్లీ కలుసుకోలేదు ఇవాళ జ్యోత్స్నకు తన మనోభిప్రాయం నివేదించి, కొద్ది రోజుల్లో రామనాధంగారి పర్మిషన్‌తో తన

దాన్నిగా జ్యోత్స్నను చేసికోవాలనే ఆరాటంతో ఉత్సుకతతో ఈలపాటతో బయలుదేరాడు ప్రకాశం

ప్రకాశాన్ని చూస్తూనే "అభ్యుదయ రచయితలకు సుస్వాగతం!" అంటూ ఆహ్వానించింది జ్యోత్స్న ఆ నిముషంలో సిగ్గుతో ఆనందంతో కుంచించుకుపోయి కుర్చీలో కూలబడ్డాడు ప్రకాశం 'కాఫీ తెస్తాను' అంటూ తూనీగలా లోనికి వెళ్లింది జ్యోత్స్న

"నానిూద నీ అభిప్రాయం ఏమిటి జ్యోత్స్నా!" అని అడుగుదామా? అసలెలా ప్రారంభిద్దామా అని పథకంకోసం ఆలోచిస్తూ పరధ్యానంగా వున్న ప్రకాశాన్ని చూస్తూ, "ఏదైనా కథకు ప్లాట్ ఆలోచిస్తున్నావా ప్రకాశం!" అంటూ కాఫీ కప్పుతో గదిలోకి వచ్చింది జ్యోత్స్న ఇవాళ సౌందర్యం అంతా జ్యోత్స్నలోనే కనిపిస్తోంది ప్రకాశానికి "లేదు లేదు" అంటూ తొట్రుపాటు పడ్తూ కాఫీ అందుకున్నాడు ప్రకాశం చివరిగుక్క చప్పరిస్తూ కప్పు క్రింద పెట్టిన ప్రకాశానికి, ఆకు పచ్చని అక్షరాలపై తెల్లని తళుకులతో మెరిసి పోతున్న 'వెడ్డింగ్ కార్డ్' అందించింది జ్యోత్స్న


పెండ్లి పిలుపు

వధువు చి సౌ జ్యోత్స్న
వరుడు చి చంద్రకిరణ్ బి కామ్ కు
సమయం 26–10–74 తేదీ ఉదయం 7–40 ని

కళ్యాణ వేదిక రవీంద్ర భవనం తామెల్లరూ విచ్చేసి వధూవరుల నాశీర్వదించ ప్రార్థితులు

ముక్తసరిగా ఉన్న ఆ శుభలేఖ చూసిన ప్రకాశానికి ముచ్చెమటలు పోశాయి స్వేద బిందువులు కణతల మీాదికి జారాయి ఆ అక్షరాలు, పచ్చగానూ, తెల్లగానూ, ఎర్రగానూ పంచరంగుల్లో కన్పిస్తున్నాయ్ ప్రకాశానికి మెదడులో సూదులు గ్రుచ్చుతున్నట్లు నరాలకు ఇంజెక్షన్లు చేస్తున్నట్లు ఫీలవుతున్న ప్రకాశాన్ని గమనించని జ్యోత్స్న, సిగ్గు పడుతూ "తప్పక రావాలి ప్రకాశం!" అంటూ తల వంచుకుంది

పరిసరాల్ని గుర్తు తెచ్చుకుంటూ, తన్ను తాను నిగ్రహించుకుంటూ అన్నాడు ప్రకాశం 'తప్పక వస్తాను నీ వన్నట్లు జీవితంలో ప్రేమకు ప్రత్యేకస్థానం వుంది జ్యోత్స్నా! త్వరలో ప్రేమకథ వ్రాస్తాను" అంటూ సమాధానంకోసం నిరీక్షించకుండా చరచరా బయటకి నడిచాడు ప్రకాశం ●



పుత్తడి బొమ్మ

సీరియల్

రామవరపు వేణుగోపాలరావు

(గత సంచిక తరువాయి)

ఆ విధంగా కనకారావు మీాదున్న తన రాజకీయకక్షని సునాయాసంగా తీర్చుకున్నాడు గవరయ్యబుగత

కనకారావు కూడా గవరయ్య బుగతలా మోతుబరి రైతే అతనంత పేరూ, పలుకుబడీ వున్నవాడే రసికతలో, వ్యసనాల్లో ఇద్దరూ సమవుజ్జీలే! ఒకడు రావణాసురుడు ఇంకొకడు కీచకాధముడు అంతే తేడా మరో ఆరు మాసాల్లో రాబోయే ఎన్నికలలో కనకారావుకి చాలా కీలకమైన స్థానం వుంది గవరయ్య బుగత చేసిన కొన్ని అత్యాచారాలు మరీ ప్రముఖంగా బయటపడడంతో, జనం కనకారావు వేపే మొగ్గుతున్నారు ఇదీ పూర్వ కథ !

పోలీసులు వచ్చేరు కేసులు నడిచేయి మధ్యాహ్నం పదకొండు గంటలప్పుడు చుక్కమ్మ తవుడు కోసం కనకారావుగారి రైసు మిల్లులోకి వెళ్లింది అక్కడ కవకారావు ఇద్దరు ముగ్గురు నేస్తాలతో పేకాడుతున్నాడు సిల్కు చీరని ఆశ చూపించి, చుక్కని కవకారావు లొంగదీసేడు ఒంటరి చుక్కమ్మ కనకారావు కామానికీ, అతని నేస్తాల దాహానికీ ఆహుతై, విపరీతమైన రక్తస్రావం వల్ల అక్కడి కక్కడే ప్రాణాలు విడిచింది స్నేహితులందరూ కలిసి దాన్ని రైస్‌మిల్లు కాంపౌండులో ఓ మూల తాత్కాలికంగా దాచేరు అంతలో— అంతవరకూ ఎందుచేతనో, అజ్ఞాతవాసం చేస్తున్న 'ధర్మిగాడు' తన చెల్లెలికి పట్టిన గతి తెలుసుకుని రంగంలోకి దిగాడు గుడిసెకి వెళ్లి గొడ్డలి చేత్తో పట్టుకుని రైసుమిల్లులో ఒంటరిగా వున్న కనకారావుని పగ తీర్చుకుందికి, చంపేసేడు గొడ్డలిని అక్కడే వదిలేసి ఎటో పరారీ అయ్యేడు ఆ మర్నాటికి అపస్మారం నుంచి తేరుకున్న రాములు జరిగిన ఘోరాల్ని విని మళ్లీ కొయ్యబారి అపస్మారంలో పడిపోయేడు ఇది, ఆ తర్వాత ఆ వూరి జనం తెలుసుకున్న కథ!!

8

తన మనసులోని మాటని తల్లితో చెప్పడానికి అనువైన సమయంకోసం రవి ఎదురు చూస్తున్నాడు సరస్వతమ్మ ఎప్పుడు చూసినా ఏదో ఒక పనిలో వుంటూంది తీరా, ఎప్పుడైనా పని లేకుండా తీరుబడిగా కూర్చుందనేసరికి, ఎవరో స్నేహితులు వచ్చి, రవి ప్రయత్నాన్ని విఫలం చేసేవారు అలా అతని ప్రయత్నాలు రెండుసార్లు విఫలమయ్యేయి చివరికి శనివారం సాయంకాలం కాని సరస్వతమ్మతో అతను మాట్లాడలేకపోయేడు

శనివారం రాత్రివూట తల్లీకొడుకు లిద్దరూ భోజనం చెయ్యరు అంచేత ఫలహారం చేసేసి, ఏదో పురాణ గ్రంథాన్ని సరస్వతమ్మ ముందేసుకు కూర్చుంది కళ్లజోడు ముక్కుమీదకి లాక్కుంటూ దీక్షగా చదువుకోసాగింది సాయంకాలం ఎటో ఒక వేపు షికారుగా వెళ్లే రవి ఎక్కడికీ వెళ్లకుండా ఇంట్లోనే వున్నాడు నెమ్మదిగా తల్లికి ఎదురుగా చాపమీద కూర్చున్నాడు తను చెప్పిన పని చెయ్యనందుకూ, పార్వతీశంగారింటికి వెళ్లనందుకూ ఆమెకి కొడుకుమీద కోపంగా వుంది కాని, ఇంతవరకూ దాన్ని బయటపెట్టలేదు ఎదురుగా కూర్చున్న రవిని చూసి సరస్వతమ్మ ప్రశ్నార్థకంగా తలెత్తింది తన భర్తకి ప్రతిరూపంలా వున్న కొడుకుని చూసి, ఏదో భావం ఆమె మనస్సులో తలెత్తగా, ఒక్కసారి ఉలిక్కిపడినట్టయింది

"నీతో ఒక విషయం మాట్లాడాలమ్మా!"

రవి ముఖంలోని గంభీరతా, పట్టుదలా చూసి సరస్వతమ్మ మారు మాట్లాడకుండా, చేతిలోని పుస్తకాన్ని మూసి పక్కనే పెట్టింది కళ్లజోడు తీసేసి కేసులో పెట్టింది చెంగుతో కళ్లు తుడుచుకుంటూ ప్రశ్నార్థకంగా చూస్తూ "ఏమిటది?" అంది

"నేనంటే నీకు ఎంతో ప్రేమ అభిమానం కదమ్మా?"

"అవును"

"నా కోరిక ఒకటి నువ్వు తీర్చాలి"

"నువ్వు కోరిన కోరిక, నేను తీర్చలేనిదైతే, నీమీాద నాకు అభిమానంగ్రటా లేనట్టేనా?"

"—అని నే నెలా అంటాను? కాని ఆ కోరిక తీర్చమని నిన్ను అడగడం నీ దృష్టిలో దుస్సాహసం అయినట్టయితే నన్ను క్షమించగలవా?"

"నువ్వేం చేసినా నేను క్షమించగలను నిన్ను చిన్నప్పటి నుంచీ పెంచేను గనక నిన్ను నేను బాగానే

జరిగిన కథ : సరస్వతమ్మ వ్యసన పరుడైన భర్త క్షయవ్యాధితో మరణించటంతో ఒంటరి దవుతుంది కులం కానివాడిని పెళ్లి చేసుకున్న కూతురు జానకిని వెళ్లగొడుతుంది 'లా' చదువుతున్న రవి, పెళ్లి చూపులకు పోవ నిరాకరించగా బాధ పడ్తుంది కంబారి పుల్లిగాణ్ణి దారుణంగా హింసిస్తున్న గవరయ్య బుగతని ఎదిరించి పుల్లిగాడ్ని విడిపిస్తాడు ధర్మయ్య తల్లి వద్దంటున్నా అక్క జానకిని చూడటానికి వచ్చిన రవి తనకు రజనిని పెళ్లి చేసుకోవటం ఇష్టమేనని తెలియచేస్తాడు ధర్మయ్యపై పగబడ్తాడు గవరయ్య బుగత బియ్యం బాగు చేయడానికని ఇంటికి వచ్చిన చుక్కను చెరచ ప్రయత్నించి విఫలుడయిన గవరయ్య బుగత కనకారావుపై తనకున్న రాజకీయ కక్షని తీర్చుకోవడానికి పథకం వేస్తాడు

అర్థం చేసుకున్నాను ''

''అందుకే - నిన్నా కోరిక తీర్చమని కోరుకుంటున్నాను అడిగనక తీర్చావంటే – నా జన్మలో నిన్ను యింకేవీ అడగను నా కోరిక గనక నెరవేరితే నువ్వు నా కోసం మనింటికి స్వర్గం తెచ్చినట్టు సంతోషిస్తాను ''

''ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు? అదేమిటో ఒక్క ముక్కలో చెప్పరాదూ ?''

''నేనో అమ్మాయిని ప్రేమిస్తున్నాను ఆ అమ్మాయిని తప్ప ఇంకెవర్నీ పెళ్లి చేసుకోవాలని లేదు నాకు ఆ అమ్మాయినే గనక నేను పెళ్లి చేసుకోలేకపోతే, నా జీవితం అంతా శూన్యం అనుకుంటాను అంత తీవ్రంగా నేనామెని వాంఛిస్తున్నాను ! ఇదేనమ్మా, నా కోరిక ఇది నువ్వు తీర్చలేనిదేం కాదు నా బతుకులో ఆనందం నింపడానికి ఈ వొక్కసారీ నువ్వు 'వూఁ' అంటే చాలు!''

సరస్వతమ్మ మొహం ఒక్కసారిగా నల్లబడిపోయింది దిగాలుగా రవి మొహంలోకి చూసింది తన భర్తలో వుండే మొండి పట్టుదలా, ఒకనాటి జానకి సాహసం ఆమె మనస్సులో మెదిలేయి

''నిన్ను చూస్తుంటే నాకు ఒకందుకు సంతోషంగా వుందిరా రవీ ! మీ అక్కలాగా అంతా అయిపోయేక, ఆశీర్వదించమని అడగడానికి రాలేదు నువ్వు ఇంతకీ ఎవరా అమ్మాయి ?''

''రజని ''

తల్లి మొహంలోకి చూసే ధైర్యం లేక, మరో వేపు తల తిప్పేడు రెండు మూడు నిమిషాల వరకూ ఆమె నుంచి ఎలాంటి జవాబూ రాలేదు

''మీ నాన్న ఇచ్చిపోయిన భూముల్ని ఇన్నాళ్లూ భద్రంగా చూసుకుంటూ వచ్చేను ఇహ, నువ్వు పెద్దవాడివయ్యేవు గనక, అవి నీకు అప్పచెప్పేసి, నేనెటేనా వెళ్లిపోతాను. ఏ కాశీనో, రామేశ్వరమో పోయి, మిగిలిన జీవితం అంతా అక్కడే గడిపేస్తాను రేపే నన్ను బండి ఎక్కించరా ! ఆ తర్వాత నువ్వేం చేసుకున్నా ఫర్వాలేదు !''

''ఎందుకమ్మా, అలాంటి మాటలంటావు ?''

''ఏ నూతిలోనో పడి ఛస్తే నీకు అప్రతిష్ఠ వస్తుంది ఏ కాశీలోనో ఛస్తే, ఎవరికీ తెలీదు ఏ గొడవా రాదు . . అందుకని అలా అన్నాను...''

కాస్సేపు రవి వూరుకుండిపోయేడు.

''అక్క విషయంలో నీ మనస్సింక మరెప్పటికీ మారదేమిటమ్మా ?''

''దాని విషయంలో నా మనస్సు మారడం అనే ప్రసక్తి లేదు నా మనస్సు విరిగి ఇరవయ్యేళ్లపైనే అయింది. మరో నలభై యేళ్లు గడిచి నాకు నూరేళ్లు వచ్చినా అది మరింక అతకదు ! నువ్వేం అంటావు ?''

ఏమనగలడు తను ?

తనకి జానకి అక్క అంతకు ముందే ఆమెకి కూతురు తనకి జ్ఞానం రాకముందే వాళ్లిద్దరి మధ్యా వైరం పాతుకుపోయి వుంది ఈనాటికీ కూతుర్ని ఆజన్మ శత్రువులా చూస్తోంది ఒక్క రోజులో లేదా ఒక్క ఏడాదిలో ఆమె మనస్సు ఎలా మారుతుంది ?

''అక్కా బావల విషయంలో నీ వూహ చాలా పొరపాటు అమ్మా ! వాళ్లిద్దరూ ఎంత మంచివాళ్లో వూళ్లో ఎవరినేనా అడుగు రజని ఇప్పుడు మెడిసిన్ చదువుతూంది ఎంతో తెలివైనదీ, చక్కనైనది కూడాను. రజనిని గనక నేను పెళ్లి చేసుకోలేకపోతే – నా బతుకంతా శూన్యం అయినట్టుంటుంది. అన్నీ వుండీ లేనివాడిలా నా జీవితమంతా గడపాల్సి వస్తుంది. నీకు నా మనస్సు ఇంతకన్నా ఎక్కువగా విప్పి చెప్పలేను ఏమంటావు అమ్మా ?'' అంటూ ఆశగా తల్లి మొహంలోకి చూశాడు రవి

''నీకు అన్నీ తెలుసు నేను మళ్లీ నీకు అన్నిటినీ విప్పి చెప్పనవసరం లేదు కూడా ! నువ్వు ఆ చెడిపోయిన జానకి కూతుర్ని పెళ్లి చేసుకొనే రోజూ, నా చావు రోజూ ఒకటే అవుతాయి ఈ విషయం ఇంతటితో ఆపడం మంచిది మరెప్పుడూ ఈ ప్రసక్తి నా దగ్గిర తీసుకురాకు !'' అంటూ విసురుగా లేచి సరస్వతమ్మ పెరటివేపు నడచింది

బరువుగా నిట్టూరుస్తూ రవి లేచి నిలబడ్డాడు తనింక ఎంత వాదించినా, ప్రార్థించినా, తల్లి మనస్సు మారదని అతనెప్పుడే అర్థం చేసుకున్నాడు

రేపే ఆదివారం తను వొస్తానని అక్కకి ప్రమాణం చేసి మరీ చెప్పాడు వెళ్లి, ఏం చెప్పాలి ఆమెకు ? రజనికి ఏం సమాధానం చెప్పాలి. ''

తన గదిలోకి వెళ్లి కాగితం, కలం తీసి మంచంమీద కూర్చున్నాడు రవి. కాస్సేపు ఏదేదో ఆలోచించి రాయడం మొదలుపెట్టాడు

* * *

'డియర్ రజనీ,

అమ్మని అడిగాను.

కాని, నేను ఆశించినట్టుగానే అవుతుందనుకున్నాను.

అవలేదు

పెళ్లి విషయం ఎత్తినప్పుడల్లా, మాటిమాటికీ, ఎందులోనయినా పడి చచ్చిపోతానని అంటూంది. ఏం చెయ్యాలో తోచడంలేదు నాకు.

నేను సూర్యుడిని ... నువ్వు వెన్నెలవి...

వెన్నెలకీ – రవి కిరణాలకీ–

ఎక్కడా పొత్తు కుదరదు. .

కాని, మన జీవితాలు అలా కావడానికి వీల్లేదు

పట్టపగలే సిరి వెన్నెల చిందించాలి మనం !

రజనీ, నాకిప్పుడేం తోచడంలేదు, నీతో చాలా విషయాలు మాట్లాడాలి నేను

నా హృదయం నీతో విప్పి చెప్పకోవాలి !

ఎప్పుడు ?

నువ్వు వొచ్చే ఆదివారం విశాఖపట్నం బయలుదేరు అంతకుముందే నేను నీకోసం ఎదురు చూస్తూ వాల్తేరు స్టేషన్లో వుంటాను. మనిద్దరం కలిసి ముందు హైదరాబాద్ వెళ్దాం ఆ తర్వాత మద్రాస్, మహాబలిపురం, మొత్తం దక్షిణ దేశం అంతా చూద్దాం ! మన యాత్రలో అన్ని విషయాలూ మాట్లాడుకుందాం.

తప్పకుండా రా !

కోటి కోట్ల కళ్లతో నీకోసం వాల్తేరు స్టేషన్లో ఎదురుచూస్తూ వుంటాను

నీ

–రవి'

– మరోసారి ఆ ఉత్తరం చదవబోయిన రజనికి కళ్లముందు నీటి తెరలు అడ్డు వచ్చేయి. అక్షరాలు మసక మసగ్గా కనిపించి ఆ తర్వాత అతుక్కుపోయేయి ఉత్తరాన్ని గబగబ మడిచి జాకెట్లో దోపుకొంది అప్పుడే అటువేపొచ్చిన జానకి కూతుర్ని చూస్తూ 'రజనీ, ఇవాళ మావయ్యొస్తానన్నాడు ఇంకా రాలేదేమే ?'' అంది.

''ఏమో, నాకేం తెలుసు ?''

రజని గొంతులోని విషాదపు జీర గమనించి బాధగా నవ్వుకుంది జానకి.

'నల్లని నాపరాయైనా కరుగుతుంది గానీ, అమ్మ మనసు మాత్రం కరగదు, నీకేం తెలుసురా రవీ, అమ్మ సంగతి ?!' అనుకుంది జానకి వీధి గుమ్మంలోకి వెళ్లి వీధంతా కలయజూసింది. .

రవి జాడ మాత్రం ఆమెకి ఎక్కడా కన్పించ లేదు !

9

అపస్మారం నుంచి మూడు రోజులకి తేరుకున్న రాములు దగ్గూ, ఆయాసంతో మంచం ఎక్కేడు. మంచం మీంచి దిగి, నీరసంగా నడవడానికి మరో మూడు నెలలు పట్టింది. . అంత నీరసంలోనీ గవరయ్య బుగత కొలువు మర్చిపోలేదు రాములు.

ఓ రోజు దమ్ములో వున్న రాముల్ని పిలిపించాడు గవరయ్య బుగత ! మర్నాటి నుంచీ కొలువులోకి రావొద్దనీ, కూలి గింజలు కొలిచి యిస్తాను తీసుకుపొమ్మనీ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పాడు. రాములు అతని కాళ్లా వేళ్లా పడ్డాడు కళ్లనీళ్లు పెట్టుకుని బతిమాలేడు కాని బుగత కరగలేదు

''నివ్వు నాకు బాకీ వున్న అయిదొందలు కూడా వాను వొగ్గేసుకుంటన్నా(నా! రేపు విన్నేదేన మాటొరసకి అంటే – నీ కొడుకొచ్చి నా పేనాలు తీసేస్తే నా నేటైపోవాల్రా ! కనకారావుని సపొ జేస్సిన గాతుకుడు రేపు నా పేణాలు తీసీడని ఏటుంది ? మరం చేత ఒరేయ్, రావులూ ! నువ్వు మరింక నాకాడ పన్పెయ్యనానికి రాకు! ఇంకేడన్నా మూసుకో...''– అని ఖండితంగా చెప్పాడు.

''దప్పిక కాసుకుంటే నెలన్నా రావియి !'' అనుకున్నాడు రాములు బుగత కొలిచి యిచ్చిన కూలి గింజల్ని చూసుకొంటూ

నెల రోజులు గడిచేయి

ఒకనాడు — రాములు తమ దగ్గర కంబారిగా చేరితే బాగుణ్నని ఎంతోమంది కామందులు అనుకునేవారు ! రాములు ముగ్గురు మనుషులు చేసే పనిని ఒక్కడే చేసేవాడు అంత బలం, దారుఢ్యం అతనిలో వుండేవి ఇప్పుడో — ఏభయ్యేళ్లు పైబడ్డాయి నడుం వంగింది చర్మం మెత్తబడింది కూతురి చావూ, కొడుకు అజ్ఞాతవాసం మనిషిని మరీ క్రుంగదీసి, మానసికంగా కూడా అతన్ని బలహీనుడిని చేశాయి ఏ పనీ చెయ్యలేక పోతున్నాడు

రోజు కూలీ పన్లకి కూడా అతన్ని ఎవరూ పిలవటం లేదు ఎవర్ని పని కోసం ప్రాధేయపడి, అడిగినా, 'కూలి దండుగ' ఒద్దంటున్నారు ఒకనాడు కంబారిగా అయితేనేం, పౌరుషంగా — పరువుగా బ్రతికిన రాములు బ్రతుకిప్పుడు కుక్క చింపిన విస్తరి అయిపోయింది. . రోజులు బరువుగా, భారంగా గడుస్తున్నాయి

ఒకనాటి రాత్రి ఎవరో లేపినట్టయి, కళ్లు విప్పి చూసిన రాములికి కొడుకు ధర్మయ్య కనిపించేడు ఆశ్చర్యంతో అరవబోయిన తండ్రిని మాటాడొద్దని హెచ్చరించేడు నెమ్మదిగా తన అజ్ఞాతవాసం గురించి చెప్పేడు ఏ కొండల్లో, ఏ కోనల్లో, వానకి తడిసి, ఎండకి ఎండి, పండులు కూడా తినని మామిడి టెంక పిండి అంబలి తాగుతూ క్షణమో యుగంలా నెట్టుకొస్తూన్న తన బ్రతుకు గురించి చెప్పేడు ఇంత వయసొచ్చీ, తను కూడా తెలుసుకోలేకపోయిన లోకం తీరు గురించి వివరించి చెప్పేడు చుక్క ఎలా చచ్చిపోయిందో, కనకారావు హత్యకి తనెలా బాధ్యుడు కాడో బోధపరిచేడు

అంతా చెప్పి, చివరి కిలా అన్నాడు

''ఓరయ్యా, ఇది మణుసులుండే నోకం కాదు రయ్యా ! ఇది అడివి పెద్దాడివి ఇందలున్నోల్లు మణుసులు కారు జెంతువులు సిన్నదాన్ని పెద్దదీ, ఆ పెద్దాన్ని మరో పెద్దదీ తిన్నట్టుగా — ఈడ కూడా ఒకల్నొకల సంపి తింతారు బలవున్నవోడిదే రాజ్జెం ఇక్కడ ! ఆలే రాజుగోర్లు మరందికే నయ్యా ! సుక్కమ్మ దిక్కులేని సావు సచ్చింది ఎవుడో ఎందుకో కనకారావుని సంపీత్తే వానే సేశ్నానని పోలీసులు నాకోసం ఎనుకుతున్నారు అయ్యా, నాకోసం నువ్వు బయ్యింపడక నా బతుకు నానె లాగో సూసుకుంతాను నువ్వు మాత్రం ఈడ వుండకురయ్యా ! ఏడకేనా ఎళిపో. ఈ వూర్లో నీకు కూడు మరింక పుట్టదుగాక పుట్టదు బిచ్చం కూడా ఎవురూ ఎయ్యరు !

''గుడ్డెద్దునాగ పన్సేసి నువ్వు గవరయ్య బుగత బూవి పండించేవు ఆడు తాగనానికి సారా బుడ్లూ, తొంగోనానికి వూరాడోల్లనీ తీసుకెల్లేవు. ముదనష్టపోడికన్నా కనికిస్టంగా బతికీసేవు. ఆడి సుకం కోసం నీ సుకం కూడా సూస్కోలేదు పాయిదా కింద అన్నేయంగా కూలి గింజలు కోసుకున్నా — నువ్వు మాటాడ్నేదు నీ కొడుకు పెద్దోడవుతున్నాడు నీ బొట్టె పెద్దదై పోతున్నాది నీ కూలి మాత్రం ఏగాసైనా పెరిగినాదా ? నేదే ! బుగతమీన తిరగబడ్డవూ దేవునిమీద తిరగబడ్డవూ ఒకటేనన్నావు ఆయేల !

''ఇప్పిడా బుగత ఏం జేస్సేడు నీకు ? ఆడి బతుకు బాగు సేసుకోనానికి నీ బతుకుల బండలు పోస్సేడు నీ ఆడకూతురి గొంతుకు కోస్సేడు నీ బొట్టెడిని అంతకుడిగా జేస్సేడు . నువ్వు ముసిలోడివై పోనాక, నువు మరింక సాకిరీ సెయ్యలేవని నీ మెడపట్టి గెంటేసినాడిప్పుడు ... నీకేటి చేస్సేడయ్యా, నీ బుగత ?! అంతేనా ?

''అంచేత ఓరయ్యా, నువ్వు మరింక ఈ ఊర్లో వుండొద్దు ! ఇంకెక్కడికీన ఎళిపో ! నాగురుంచి సూడకు మల్లీ నాకు బలవొచ్చిన్నాడు నీకు నానవుపిస్తాను. అంతదాక, మరంతే !

''ఓరయ్యో, రేపే ఎలిపొమ్మి ! ఇదిగో ఈ ఇరవై రూపాయిలూ కరుసుకి వుంచుకో ! ఎళిపో . బేగి ఎళిపో ? !''

— అని ఆ చీకట్లో, ఆ రాత్రిలో అదృశ్యమై ఎటో వెళ్లిపోయేడు ధర్మయ్య

చేతిలోని రూపాయల్ని వెర్రిగా చూసుకున్నాడు రాములు. !

అలా ఎంతోసేపు చూసేక, నీరసంగా మళ్లీ నులక మంచంలో వాలిపోయేడు.



10

''వెరీగుడ్, నువ్వు వస్తావో రావోనని యింత వరకూ హడిలిపోయేను మొత్తానికి వచ్చావు థాంక్యూ !'' అన్నాడు రవి ట్రెయిన్‌లోంచి కిందికి దిగుతూన్న రజని సామాను అందుకుంటూ.

''భలేవాడివి మావయ్యా ! నువ్వు రమ్మని రాయడం, నేను రాకపోవడమూనా ? ఇంతకీ నెక్స్ట ప్రోగ్రాం ఏమిటి ?''

''హైదరాబాద్‌కి రెండు టికెట్లు తీసుకున్నాను. సీట్స్ కూడా రిజర్వ్ చేయించేను ఆ తర్వాత మద్రాస్, కొచ్చిన్, వగైరా ఊళ్లన్నీ కూడా మనం తిరుగుతాం మరో రెండు గంటల్లో ట్రెయి నెక్కడం ... మనం ప్రయాణించడం ''

''అబ్బో . . ఆ వూళ్లన్నీ ఎందుకూ ?''

''మనం మాట్లాడుకోడానికి !''

''దానికోసం అంత దూరం పోవాలా ?''

''ఒకరినొకరు అర్థం చేసుకోడానికి కూడా !''

''దానికైనాసరే — అంత దూరం పోవాలా ?''

''మరేంటనుకున్నావ్ ?''

* * *

కాస్సేపటికి హైదరాబాద్ పోయే ఎక్స్‌ప్రెస్ వచ్చింది.

(30 వ పేజీ చూడండి)



"భారతి"లో లత

సత్యానికి సంకెళ్లు - ఒక పరిశీలన

ఈ మధ్య చూచిన నలుపు — తెలుపు చిత్రాలలో లక్ష్మి చిత్రవారి "సత్యానికి సంకెళ్లు" నన్ను ఎంతగానో ఆకర్షించింది. రియలిజానికి దగ్గరగా వుండే కథ గాబట్టి అందరినీ తృప్తి పరచడం



సినిమా

"సత్యానికి సంకెళ్లు" చిత్రాన్ని సర్వజన ఆకర్షణీయంగా రూపొందించిన దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావును మొదటి హీరోగా పేర్కొనడమే న్యాయం అనిపించింది. కథలో పిట్టకథలు అల్లకుండా, చిత్రాన్ని చక్కగా చిత్రీకరించిన నిజాన్ని ప్రేక్షకులు కాదనలేరు. ఈ చిత్రానికి గొల్లపూడి రచనను, చక్రవర్తి సంగీతాన్ని, శ్రీకాంత్ ఛాయను, మోహన కళను, బి. జి. కూర్పును, రామమోహనరావు సహదర్శకత్వాన్ని, జి. కృష్ణారావు ప్రొడక్షన్ను సమర్థవంతంగా నిర్వహించారు. చిత్ర నిర్మాతలు రామకృష్ణారావు, ఏకాంబరంగార్లకు యీ చిత్రం ధనార్జన చేసిపెట్టడం ఖాయం. నవంబరు ఒకటిన విజయా కంబైన్స్ ద్వారా విడుదల.

కె. ఎస్. పి. నుండి మరొక మంచి చిత్రం

విఖ్యాత దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావు ఆంధ్ర ప్రేక్షకులకు అందించే మరొక ఆణిముత్యము రంజిత్ మూవీస్‌వారి రంగుల చిత్రం "చీకటి వెలుగులు". ఇదొ[illegible] విచిత్రమైన కథ. వింత స్వభావం గొప్ప కథానాయకుడి పాత్రను కృష్ణ

★ హాస్య నటి రమాప్రభ "వింత యిల్లు — సంత గోల" పేరిట సంపూర్ణ హాస్య చిత్రాన్ని నిర్మిస్తున్నది. శరత్ బాబు నాయకుడు.

★ అమృతా ఫిలింస్ నిర్మిస్తున్న కొత్త చిత్రానికి "అన్నదమ్ముల కథ" అని పేరు పెట్టడం జరిగింది. డి. ఎస్. ప్రకాశరావు దర్శకుడు.

★ 'నట సామ్రాట్' నాగేశ్వరరావు అమెరికాలో మూడు నెలలు పర్యటిస్తారు. ఇది విహార యాత్ర. డిశంబరులో స్వదేశానికి వస్తారు. జనవరి నుంచి బిజీగా షూటింగుల్లో పాల్గొంటారు.

★ ఏ. వి. ఎమ్. నిర్మించిన "నోము" చిత్రం యిప్పటికీ హౌస్ ఫుల్ వసూళ్లతో ప్రదర్శింపబడుతూ వుంది. రామకృష్ణ జాతకం యీ దెబ్బతో మారింది. తరువాతి చిత్రంలో కూడా రామకృష్ణ హీరో.

తోట రాముడు !

శ్రీ సారథీ అండ్ చలం కంబైన్స్ నిర్మిస్తున్న యీ చిత్రం షూటింగు అక్టోబరు ఒకటి నుండి పది రోజులపాటు హైదరాబాద్ సారథీలో జరిగింది. ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు క్లాప్ కొట్టారు. నవయుగ శ్రీనివాసరావు స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్రం తాలుకు పాటలను ఆత్రేయ, దాశరథి, నారాయణరెడ్డి, కొసరాజు వ్రాయడం, అన్నిటినీ రికార్డ్ చెయ్యడం సెప్టెంబరు చివరి వారంలో జరిగింది. సత్యం సంగీత సారధి. బాలు, సుశీల గాయకులు.

చలం గమ్మత్తయిన పాత్రను పోషిస్తున్న యీ చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు. మాటలను పినిశెట్టి, ఛాయను ప్రకాష్ నిర్వహిస్తున్నారు.

కథానాయికగా కొత్త నటి పరిచయం అవుతున్నది. సహాయ భూమికలను ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, కె. వి. చలం, సాక్షి రంగారావు, చిట్టిబాబు, పండరీబాయి, రమాప్రభ ధరిస్తున్నారు.

నెలన్నర రోజులలో యీ చిత్రం షూటింగు పూర్తి చెయ్యడానికి షెడ్యూల్సు వెయ్యడం జరిగింది. జి. డి. ప్రసాదరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి శ్రీ ఫిలింస్ పంపిణీదారులు.

విజయలలితకు అపూర్వ అవకాశం

చక్రపాణి మూవీస్ వారి "మా యింటి దేవుడు" వర్ణ చిత్రం రషస్‌ను ఇటీవల పాత్రికేయులకు చూపించారు, నిర్మాత జయరామిరెడ్డి.

ఈ చిత్రంలో విజయలలితకు యివ్వబడిన వేషం యింతవరకు ఆమె చెయ్యనిది. ఈమెచేత అసాధారణంగా నటింప చేసిన దర్శకుడు బి. వి. ప్రసాద్ అభినందనీయుడు. చాలా గొప్పగా తన కిచ్చిన పాత్రను విజయలలిత [illegible]ంచింది.

ఈ చిత్రంలో బ్రహ్మం [illegible] నటుడు అద్భు

పార్వతి : పొరుగింటి దొరగారికి పొగరు ఎక్కువ!
దేవదాస్ : ఇరుగింటి అమ్మాయికి తగని మక్కువ!

అనెడి ఈ పాటలో కృష్ణ పెద్ద దేవదాసుగా, విజయనిర్మల పెద్ద పార్వతిగా; నరేష్ చిన్న దేవుడిగా, సుమతి చిన్న పారుగా పాల్గొన్నారు. ఈ పాటతోబాటు కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు తీయడం జరిగింది. దీంతో "దేవదాసు" కలర్



''ఊర్వశి''లో గిరిబాబు, రాజశ్రీ

తథ్యము అనిపించింది.

నిజం చెపితే నేరమా ? నిజాయితీగా బ్రతకడం అపరాధమా ? మంచిని సంస్కరించడం అనవసరమా ? ఇలాంటి మంచి పనులకు ప్రతిరూపమైన సత్యానికి సంకెళ్ళు సంప్రాప్తించాయి. నివరివరకు నిజాన్ని, న్యాయాన్ని నమ్మిన సత్యంగా కృష్ణ చాలా సహజంగా నటించి, పాత్రగా పరకాయ ప్రవేశం చేసి, ప్రేక్షకులను తన నటనా ప్రాధాన్యంలో పరవశింప చేశారు. ప్రజల విశేష గౌరవాన్ని అందుకునే విధంగా కృష్ణ నటించారు.

లక్ష్మిగా వాణిశ్రీ యీ చిత్రానికి జీవం అని చెప్పితీరాలి. తనకు అయినవాడు అనవసరంగా కటకటాల నడుమ కష్టాల నమభవిస్తుంటే, కన్నీరు కార్చి, అతడి ధ్యానంలో తను వెర్రి వెర్రిగా ప్రవర్తిస్తూ, ప్రజలలో విప్లవ ధ్వనిని రేకెత్తించి, సంఘ విద్రోహుల మదమణచిన వీరవనితగా వాణిశ్రీ అద్వితీయంగా నటించింది.

అయిదు వ్రేళ్ల సిద్ధాంతిగా సత్యనారాయణ నవ్విస్తూ, నయవంచన చేసే పెద్ద మనిషిగా గొప్పగా నటించారు. ఆయన సహధర్మచారిణిగా నిర్మల నటించింది. సహాయపాత్రలను చంద్రమోహన్, రాజబాబు, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, జగ్గారావు, శుభ, రమాప్రభ పోషించారు.


''యశోదా కృష్ణ''లో రంగారావు, కృష్ణకుమారి


''భాగస్తులు''లో చంద్రమోహన్, జయసుధ

పోషిస్తున్నారు. నవరసాలు మిళితమైన పాత్రలో కృష్ణ ప్రశంసాపాత్రంగా నటిస్తున్నట్లు వార్త. అయనకు తోడుగా యీచిత్రంలో కూడా వాణిశ్రీ అంతే ప్రాధాన్యత వున్న పాత్రను పోషిస్తున్నది. ఇద్దరూ పోటీపడి నటించే ఘట్టాలు చాలా వున్నాయి. విల్లిద్దరితోబాటు పద్మప్రియ అనే అమ్మాయి ఒక ముఖ్య భూమికను ధరిస్తున్నది. సహాయపాత్రలను చేపట్టిన గుమ్మడి, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, రమణారెడ్డి, సి. హెచ్. నారాయణరావు, సూర్యకాంతం, రమాప్రభ, కృష్ణకుమారి, నిర్మలల నటన గూర్చి వేరే వ్రాయాలా ?

ఈ చిత్రానికి వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణ (?) తను చేకూర్చి, చక్రవర్తి మధురిమను చేకూర్చి, మోహన కళావైభవాన్ని చూపెట్ట, నిర్మాత రంజిత్ కుమార్‌కి రాజయోగ ప్రాప్తము తథ్యము. అక్టోబర్ రిలీజ్.

తంగా నటించాడు. హీరో పాత్రను పోషిస్తున్న ప్రసాద్‌కు సంబంధించిన దృశ్యాలను చూడలేదుగాని మనిషిని చూడగానే బాగా చెయ్యగలడన్న నమ్మకం కుదిరింది.

ఈ చిత్రంలో వాణి అనే అమ్మాయి చక్కగా చేసింది. కథలో వటుత్వం వుండడంవల్ల, దర్శకుడు ప్రసాద్ గట్టివాడవడం వల్ల ''మా ఇంటి దేవుడు'' చిత్రం జనరంజకంగా రావడానికి ఆస్కారం వున్నది.

ఈ చిత్రం యొక్క సంభాషణలను రాసే పేరాల సుబ్రమణ్యం సిరాలో మహిమ వున్నదని పించింది. ఈ చిత్రానికి సత్యం సంగీతానికి, ఎస్. ఎస్. లాల్ ఛాయకు కర్తలు.

ఊటీలో దేవదాసు

మదరాసులో ఇన్‌డోర్ షూటింగును నెల్లాళ్ల రోజులలో పూర్తిచేసిన దర్శకురాలు విజయనిర్మల ఒక పాట చిత్రీకరణకోసం ఊటీకి వెళ్లారు. అక్కడ పారు, దేవదాల ప్రేమ పాట చిత్రీకరించబడింది.

ప్రముఖ రచయిత ఆరుద్ర రాసిన ఆ పాటలో కొంత వివరిస్తాను. సంగీతసారధి రమేష్‌నాయుడు. పాడినవారు : బాలు, సుశీల.

''రాజ్యంలో రాబందులు''లో వి... లలిత

సినిమాస్కోప్ షూటింగు పూర్తయి...

ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న ''దేవదాసు'' చిత్రం నవంబరు రెండవ వారంలో శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రాన్ని వీక్షించిన వారందరూ కృష్ణ నటన గూర్చి విశేషించి ప్రశంసిస్తున్నారు. మిగతావాళ్లయిన విజయనిర్మల, జగ్గయ్య, గుమ్మడి, సత్యనారాయణ, మిక్కిలినేని, జయంతి, కృష్ణకుమారి, నిర్మల, శ్రీధర్, మణిమాల, పండరీబాయి అసాధారణంగా నటించారని ప్రముఖుల వార్త.

ముఖ్యంగా మహిళా దర్శకురాలు విజయనిర్మల ప్రతిభా సంపత్తిని అందరూ మెచ్చారు. మాటల రచయిత ఆత్రేయ, ఛాయాగ్రహణ దర్శకుడు స్వామి, సంగీత సారధి రమేష్‌నాయుడు, పాటల కర్త ఆరుద్రగార్ల కృషి వర్ణనాతీతం.

మాయా మచ్ఛీంద్ర

''నటరత్న'' నందమూరి మహావిష్ణువుగా, మచ్ఛీంద్రుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్న చిత్రం షూటింగు అక్టోబరు ఇరవైన ఆరంభం అయ్యేలోగా, ఆ చిత్రం తాలుకు పాట లన్నిటినీ రికార్డ్ చేయించారు, నిర్మాత సింజం సుబ్బారావు. ఇది ఈస్ట్‌మన్ కలర్ చిత్రం. గబ్బిట వెంకట్రావు రాసిన —

తారక నామమే మధురమురా, ఆ
స్మరణే ముక్తికి మార్గమురా
పలు తలపులతో పరుగిడువారికి
ఫలితము శూన్యమురా'' అనేడి పాటను,

సత్యం సారధ్యంలో బాలు మధుర మనోహరంగా పాడారు.

ప్రముఖ హిందీ దర్శకుడు బాబుభాయ్‌మిస్త్రీ దర్శకత్వాన్ని, కె. ఎస్. ప్రసాద్ ఛాయాగ్రహణాన్ని, గబ్బిట వెంకట్రావు రచనా విభాగాన్ని, సత్యం సంగీత శాఖను నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రంలో రామకృష్ణ శివుడిగా, గోరక్‌నాథ్‌గా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కథానాయకగా వాణిశ్రీ నటించే ఈ చిత్రంలో కాంతారావు, శ్రీవిద్య, ధనశ్రీ సహా తారాగణం.

మూడు సంవత్సరాల తరువాత పి. ఎస్. ఆర్. పిక్చర్స్ తలపెట్టిన ఈ రసమయ చిత్రానికి రసజ్ఞుల ఆశీస్సులు ఎంతేని అవసరము.



"పుట్టింటి గౌరవం"లో భారతి, కృష్ణంరాజు

సినిమా

మూడు పువ్వులు - ఆరు కాయలు !

ఎస్. వి. ఎస్. ఫిలింస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రానికి కధ, మాటలను మోదుకూరి జాన్సన్ రచించారు. ఈ కధను అమోఘంగా తీయాలన్న తలంపు స్వర్గీయ మిద్దె జగన్నాధరావుగారికి వుండేది. ఆయన జీవితాశయాన్ని కుమారులు తీర్చడానికి పూనుకొన్నారు.

ఈ చిత్రానికి విజయనిర్మల దర్శక భారాన్ని, నాయికా నిర్వహణ భారాన్ని అంగీకరించింది. నాయక పాత్రను కృష్ణ పోషిస్తున్నారు. సాంకేతిక శాఖలను రమేష్‌నాయుడు, వి. ఎస్. ఆర్. స్వామి, తోట, కోటగిరి గోపాలరావు లాంటి నిష్ణాతులు నిర్వహిస్తారు. దీనికి వెంకన్నబాబు నిర్మాణ నిర్వాహకుడు.

చిత్రంలో అగుపించే పాత్రలను జగ్గయ్య, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, మిక్కిలినేని, రమాప్రభ పోషిస్తున్నారు.

డిశంబరు నుండి షూటింగు ఆరంభం అని జగన్నాధరావుగారి నలుగురబ్బాయిలు చెప్పారు. ఈ చిత్రానికి తారకరామ, నవభారత్, శ్రీ తారకరామ పంపిణీదారులు.

హీరోను ప్రేమించిన హీరోయిను !

ఎవరా హీరోయిను ? హీరో ఎవరు. హీరోయిను భారతి. హీరో రామారావు. రామారావును ప్రేమించింది భారతి. భారతి ప్రేమను వారించలేక పోయాడు రామారావు. బదులుగా తాను వలచాడు. ఎదలోని భావాలు బయటికి రావాలంటే పెదవులు కదలాలి. పాట రూపంలో ఆ భావ తరంగాలు వుప్పొంగి రావాలి. అందుకేనేమో "మిసిరి చూపి, మనసును దోచిన మొనగాడా" అని భారతి పలికితే, "గడసిరి చూపుల గారడి చేసిన చినదానా" అని నటరత్న బదులిచ్చారు. పాట సరే పాడుకున్నారు. ఆ పాటకు అనువైన ప్రదేశం కావాలిగా అందుకే సాతనూర్ డామ్‌కు వెళ్లారు ప్రేమికులిద్దరూ. వారి ప్రేమ పాటలను చిత్రీకరించారు దర్శకుడు యోగానంద్. పరవశింపచేసే ఈ ప్రణయ ఘట్టం తారకరామాపిక్చర్స్‌వారి "కధానాయకునికథ" చిత్రంలో కన్పిస్తుంది. పై దాశరధి గీతాన్ని, మహదేవన్ స్వరకల్పనలో, బాలు, వాణీజయరాంపాడారు.

చిత్రం ఇప్పటికి పధ్నాలుగు రీళ్లు పూర్తయింది. కె. దేవి వరప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి జాన్సన్ రచన్ను, జె. సత్యనారాయణ ఛాయను, కృష్ణారావు కళను, కందస్వామి కూర్పును నిర్వహిస్తున్నారు. విజయా విడుదల చేసే ఈ చిత్రంలో వాణిశ్రీ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, కాకరాల, రమాప్రభ, శ్రీవిద్య, జి. వరలక్ష్మి, పండరీబాయి, ఛాయాదేవి, మమత, రాజబాబు, అల్లురామలింగయ్య, మిక్కిలినేని ప్రధాన తారాగణం,

పాలాక్షుని డైరీ

ఢిల్లీలో ఆదాయప్పన్ను వింత !

ఈనాటికి 76 సంవత్సరాల క్రితం, అనగా 1898 లో ఆదాయపు పన్ను మొట్టమొదటిసారిగా ఢిల్లీలో పుట్టి, అక్కడి జనంమీద విరుచుకు పడబోయి, అట్టే వుండిపోయిందట. ఢిల్లీలో నివసిస్తున్న రెండు లక్షల జనులలో 973 మందికే నెలకు యాభై రూపాయల పైన ఆదాయం వున్నదట. ఇహ పీళ్లమీదా దాయప్పన్నేమిటని ఆ శాఖవారు తమ బాణాన్ని ఉపసంహరించుకున్నారట — నాటికి నేటికి భేదము !

మధ్యప్రదేశ్‌లో నిరాశ్రయులు

మధ్యప్రదేశ్‌కు చెందిన బిలాస్‌పూరు, రాయఘర్, సార్గుజా జిల్లాలలో వున్న 50 లక్షల జనాభాలో ఈసారి అతివృష్టి, అనావృష్టి కాటకాల వల్ల కనీసం యిరవై లక్షల మందయినా నిరాశ్రయులయ్యారట. ఈ విషయం బిలాసపూర్ డివిజన్ కమిషనర్ మిస్టర్ షంకర్‌లాల్ షర్మ బయట పెట్టారట.

ఆకలి తీర్చిన పిల్లశవం

కూచ్‌బిహారులో వ్యాపారుల సంఘం వారు ఉచిత భోజనం బీదలకు పెట్టారట (21 న.) ఆ క్యూలో ఒకావిడ తనకు, తన పిల్లకు అని భుజంమీద పడుకున్న పిల్లను చూపి, రెండు భోజనాలు తీసుకుని, రెండు తనే తినేసి, ఆ పిల్లనక్కడే వదలేసి, ఝామ్మని వెళ్లిపోయిందట. అదేమని చూస్తే ఆ పిల్ల చనిపోయి వుందట. పరీక్షిస్తే ఆ పిల్ల చనిపోయి చాలా గంటలయి ఉన్నట్టు తేలిందట. పూర్తి భోజనంకోసం ఆ తల్లి తన పిల్ల శవాన్ని (లేకపోతే ఎవరి పిల్ల శవాన్నో) తెచ్చి పని పూర్తి చేసుకు చక్కా పోయిందిట !

బస్సులో దొంగ !

మద్రాసులోని ఓ మానె మిల్లులో పనిచేస్తున్న ఒకాయన బ్యాంకులో కట్టడానికి పదివేల రూపాయలు గుడ్డ సంచిలో వేసుకుని, బస్సెక్కి పోతూంటే ఓ యిద్దరు తోటి ప్రయాణీకు లాతని సంచి కత్తిరించి, డబ్బు తస్కరించి, బస్సులోంచి దూకి పరుగు ప్రారంభించారట. దారిన పోయేవారి దేవిటని వారిని తరిమి పట్టుకున్నారట — ఇది 13 వ తేదీన జరిగింది ... కాపోయినా అంత డబ్బు గుడ్డ సంచిలో తీసుకుపోవడమే గాక - సిటీబస్సులో కూడానా !

విమానంలో దేవదూతతో వివాహం !

తన ప్రియురాలు దేవదూత అనీ, కనుక తానామెను భూమ్మీద వివాహం చేసుకోరాదనీ వెస్ట్ వర్జీనియాకు చెందిన 28 ఏళ్ల వేన్‌రస్సెల్ నిర్ణయించుకుని, మేరీ ఆన్‌శ్రల్‌ను భూమికి రెండు వేల అడుగుల ఎత్తులో ఎగురుతున్న విమానంలో వివాహం చేసుకున్నాడట — ఆఫ్కోర్స్ అనక ఇద్దరూ చేరి భూమ్మీదకు దిగొచ్చారట — బతకద్దూ మరి !

విటమిన్లిచ్చే ఆరోగ్యం !

మీ కళ్లల్లో మెరుపు లేదా ! మీ చర్మము ప్రకాశవంతంగా లేదా ! మీ పళ్లు తళుక్కుమనటం లేదా ! మీ పెదిమలు మత్తెక్కించేవిలా లేవా ! ముఖమంతా మొటిమలున్నాయా ! అయితే యిహ ఇవన్నీ పోడానికి విటమిన్లు తినాలట. విటమిను 'ఏ' ని తింటే చర్మ సౌందర్యం వస్తుందట. విటమిన్ 'సి' తింటే గోళ్లల్లో ఆరోగ్యం, పళ్లకు మెరుపు, నోటి వాసన పోవడం కలుగుతాయట. ఆరోగ్యం కొరకు అసలు పచ్చి కూరలు, పళ్ళు తినాలట ! సో ... ఈట్వెమ్ఫర్యువర్ హెల్త్ !

జనతా సోప్

జనులు సబ్బులు కొనుక్కోలేక పడే బాధ చూసి, కేంద్ర ప్రభుత్వం "జనతా సోప్" అనే ఓ సోపును తయారీ చేస్తోందట. నూరు గ్రాముల బరువుండే ఈ సబ్బు రూపాయీ అయిదు పైసలకే దొరుకుతుందట. ఈ వెల కనీసం ఓ ఏడాదయినా ఎక్కకుండా చూస్తారట. ఇదంతా ఎందుకు ! సోపు అ మీ ద పన్నులు తీసేస్తే పోలేదూ ! నో కామెన్ట్స్ !

అతుక్కున్న కవలలు

ఫిలడల్ఫియా శాంతో డొమిగోకు చెందిన ఫరిదా డ్రిగుయిజ్ అనే ఆమెకు ఒక కాన్పులో పుట్టిన యిద్దరు పిల్లలూ ఒకరికొకరు అతుక్కుని వున్నారుట. ఎదురెదురుగా గుండె ప్రాంతములో వీరు అతుక్కుపోయి వున్నారట. ఆ తల్లి వారినలాగే 13 నెలలు పెంచి, అనక ఆసుపత్రికి తీసుకువెళితే యిరవైముగ్గురు డాక్టర్లు ఆరు గంటలు శస్త్ర చికిత్స చేసి, ఆ కవలలను విడదీశారట. మరో ఆరు గంటలు పని వుందనీ, దాంతో ఆ యిద్దరు పిల్లలూ హాయిగా ఎవరికి వారేగా

తారాపథంలో రామకృష్ణ



ఇటీవల 'నోము' చిత్ర నాయకుణ్ని కలిశాను. అతని ముఖం క్రొత్త అందం, క్రొత్త ఉత్సాహంతో వెలుగొందడం పసిగట్టాను. కారణమేమిటో తెల్సుకుందామని అతన్నే అడిగాను. బదులుగా అతను చిరునవ్వు నవ్వుతూ, రోజూ ప్రజల దగ్గర నుంచి వస్తున్న ఉత్తరాలను నా కళ్లముందుంచాడు. ప్రతి ఉత్తరం అతని అందాన్ని, నటనా ప్రాభవాన్ని ప్రశంసిస్తూ వ్రాయబడి వుంది. ముమ్ముందు అలాంటి పాత్రలనే చేపట్టమని కూడా చెప్పబడి వుంది వుత్తరాలలో. ఉత్తరాలు సరే అందుకున్నారు. మరి ప్రత్యుత్తర మేమిటి అని అడిగాను. "నాపై ఆదరాభిమానాలను కురిపిస్తున్న అశేష ఆంధ్ర ప్రజానీకానికి నా కృతజ్ఞతాంజలులు. వారి మాటను పాటించడానికి, వారు చెప్పిన బాటలో నడవడానికి శక్తిమేరకు కృషి చేస్తాను. మంచి పాత్రలనే ఎన్ను కొని, వారి శుభాశీస్సులు అందుకుంటాను అని పత్రికా ముఖంగా తెల్పుకుంటున్నాను" అన్నాడు రామకృష్ణ.

మీరు ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలు, ఆ చిత్రాల్లో మీ పాత్రల స్వభావాలను గూర్చి పాఠకులకు తెలుపుతారా! అన్నాను. అతనిలా చెప్పడం మొదలెట్టాడు.

నాల్గవతారాలు !

వీనస్ మహీజా వారి "యశోదా కృష్ణ"లో కృష్ణుడు, రాముడు, విష్ణువు, శ్రీనివాసుడు అనే నాల్గురకాల స్వభావాలు గల పాత్రలను పోషిస్తున్నాను. శ్రీవిద్య, మంజుల ,నాకు జతగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సి. ఎస్. రావు దర్శకుడు. సి. హెచ్. ప్రకాశరావు నిర్మాత.

"ఆడదాని అదృష్టం"లో 'మమత'తో



వనజా మూవీస్ వారి "వనజ — [illegible]" చిత్రంలో ఫారెస్టు సూపరింటెండెంటు పాత్ర. సమత, మమత ఆ పాత్ర స్వభావం. న్యాయం, ధర్మం, సత్యం ఆ పాత్ర ప్రాణాలు. ఇందులో జమున కాంబినేషన్. ఇ. కుప్పుస్వామి నిర్మించే ఈ చిత్రానికి గౌతమ్ దర్శకుడు.

విఠల్ ప్రొడక్షన్స్ వారి "ఆడదాని అదృష్టం"లో క్రొత్తతరహా పాత్ర. ఆనందమే జీవిత లక్ష్యం, అన్యాయం, అక్రమాలను అరికట్టడమే జీవిత పరమార్థం అని వాదించే పాత్ర. విఠలాచార్యగారు నిర్మాత అయిన ఈ చిత్రానికి జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకుడు. ఈ చిత్రంలో మమత కాంబినేషన్.

మురళీకృష్ణా ఎంటర్ ప్రైసెస్‌వారి "పిచ్చోడి పెళ్లి" చిత్రంలో కథకు ఆయువుపట్టులాంటి పాత్ర. చెల్లెలికి జరిగిన అన్యాయాన్ని అరికట్టి, అందుకు కారకులైనవార్ని పట్టి, తిరిగి చెల్లెలు జీవితంలో మల్లెలు చిగురింప చేసిన అన్నయ్య పాత్ర. ఈ చిత్రంలో ప్రమీల కాంబినేషన్. ఈ చిత్రానికి కె. ఎస్. రెడ్డి దర్శకుడు.

వెరైటీ వేషాలు !

శివాజీ ఆర్ట్స్‌వారి "పూర్ణమ్మ కథ" చిత్రంలో పూర్ణమ్మ అన్నయ్యగా నటిస్తున్నాను. నా చెల్లెలుగా రోజారమణి నటిస్తోంది. కె. వి. నందనరావు

బ్రతకవచ్చునీ అన్నారట డాక్టర్లు.

పుట్టాకనే అప్పు తీర్చటం...

జర్మనీలో జనాభా విపరీతంగా క్షీణించి పోతోందట. దీనిని అరికట్టడానికి అక్కడి ప్రభుత్వం ఓ పథకం వేసిందట. నెలకు (4,800 రూపాయలు) 2,400 మార్కులు దాటని ఆదాయం కలవారికి ప్రభుత్వం పదివేల రూపాయలు అప్పు యిస్తుందట. దాన్ని నెలకు 150 రూపాయలు చొప్పున తీర్చచ్చుట. అప్పు తీసుకున్నవారికి సంతానం కలిగితే, మొదటి సంతానానికి అప్పులో రెండు వేలు కొట్టేస్తారట. రెండో సంతానానికి మూడు వేలు తీసేస్తారట. నాలుగో సంతానానికి అప్పంతా కూడా కొట్టేస్తారట — అదీ... జర్మనీలోనే కదా పుత్రోత్సాహము లేక సంతానోత్సాహము కలిగేది! ఆ దేశం మన దేశం నుంచి కొత్తగా పెళ్లయినవారిని తీసుకుపోదామా! వాళ్ల ట్రబులూ, మన ట్రబులూ కూడా పోతాయి!

ప్రేమికుల ఆత్మహత్య !


17 వ తేదీ రాత్రి మద్రాసు సెయింట్ థామస్ మవుంట్ ప్రాంతానికి చెందిన 18 ఏళ్ల విజయ అనే అమ్మాయి, ఆమె ప్రియుడు 20 ఏళ్ల వేలాయుధం కలసి, కూవం నదిలోకి దూకేశారట. చూపరులు కొంతమంది దూకి, వేలాయుధాన్ని రక్షిస్తే పోలీసులు అతన్ని అరెస్టు చేశారట. విజయని మాత్రం వారు రక్షించలేకపోయారట. అగ్నిమాపక దళం వారు వెతికినా ఆమె శవం కూడా దొరకలేదట. ఈ ప్రేమ జంట నిరాశ, నిస్పృహతో ఈ ఆత్మహత్యా ప్రయత్నం చేశారట.

బందిపోట్ల కిరాతకం

భుజ్ విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు జి. కె. గంగాధరన్‌గారింటి మీద ఓ నలుగురు బందిపోట్లు పడి, ఆయన్ను, ఆయన భార్యను, పన్నెండేళ్ల కూతుర్ని చితకబాది, 5 వేల కిమ్మత్తు చేసే నగలతో పారిపోయారట. కిటికీ చువ్వలు కోసి, వారు లోపలకు ప్రవేశించి, టెలిఫోను తీగలు తెంపేశారుట, తమ పని నిర్విఘ్నంగా జరగడానికిగాను. గంగాధరన్, ఆయన భార్య, కూతురు కూడా ఆసుపత్రిలో విషమ స్థితిలో వున్నారట.

సబ్బుల దొంగ నిల్వ

పాట్నాలోని ఓ రెండు గిడ్డంగుల మీద జరిగిన దాడులలో అరవై లక్షల విలువగల సబ్బులు దొరికాయని సబ్ డివిజనల్ మాజిస్ట్రేటువా రన్నారట. బాపురే! అరవై లక్షల విలువగల సోపులే !!



మూగదాని మానభంగం

విజయవాడలో ఒక యువకుడు 21 వ తేదీన 14 ఏళ్ల మూగమ్మాయిని బలాత్కరించాడట. అతన్ని పోలీసులు అరెస్టుచేసి, ఆమెను పరీక్షకోసం గుంటూరు జనరల్ ఆసుపత్రికి పంపారట — ఎవరి పేర్లూ బయటకు రాలేదు.

ఆసుపత్రిలో మానభంగం

ఢిల్లీ వెల్లింగ్టన్ ఆసుపత్రికి చెందిన ఫకీర్ చంద్ అనే ఓ నౌకరు (స్వీపర్) మే 1973 లో ఓ రోగిని చెరిచాడట. రాధ అనే ఆమె గర్భవతి అయ్యిందట తత్ఫలితంగా.

రాష్ట్రపతికూడా అర్థంకాని పంచదారసమస్య

వినాయకచవితి పండుగకు పూనా వాసులకు అదనంగా యాభై గ్రాముల పంచదార మాత్రమే (కార్డులమీద) యిస్తున్నట్టు విన్న భారత్ ప్రసిడెంటు ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌గారు ఆశ్చర్యపోయి, "యాభై గ్రాములతో పండగెలా చేసుకుంటారు" అన్నారట. అన్నాక "మహారాష్ట్రలో కోపరేటివ్ పంచదార ఫ్యాక్టరీలు లేవా" అని ప్రశ్నించి, ఆ రకం ఓ నలభై వున్నాయని తెలుసుకుని, "అయితే పంచదారంతెక్కడ ధరెందుకు" అని చుట్టుపక్కల వారిని ప్రశ్నించారట. ఆయన కొంతకాలం క్రితం కేంద్ర ఆహార మంత్రిగా కూడా పని చేశారట - డిఫైన్ ప్రసిడెంట్ ఆఫిండియా!

(44వ పేజీ చూడండి)

యువతరం



విమర్శించటం యువతరం యొక్క హక్కు అనే యువకుడు శ్రీపరవస్తు లోక్‌నాథ్ — "మామీద కుటిల రాజకీయాల ప్రభావం పడటం చేతనే మాలో చాలామందిమి, నిరాశా నిస్పృహలకు లోనవుతున్నా"మన్న ఆవేదన వ్యక్తం చేశాడు కర్నాటకలోని 'ధార్వార్ యూనివర్శిటీలో కెమిస్ట్రీ పట్టభద్రుడైనాడు ప్రయివేట్‌గా ఎం ఏ చదువుతున్నాడు ఎల్ ఎల్ బీ కూడా అవ్వాలన్నది ఏంబిషన్

సినిమాలన్నీ చాలా "క్రిటికల్"గ చూస్తాడు పదిమందితో పరిచయం చేసుకోడం, వివిధ ప్రాంతాలను చూడటం సరదా గల యితనికి విశాఖపట్నం, మద్రాసు, ధార్వార్‌లలో వుండటం కారణంగా, ఇంగ్లీషులాగే హిందీ, తమిళ, మళయాళ భాషలు కూడా మాట్లాడటం వచ్చును కాలేజీలో మాగజైన్ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ లాంటి పదవులే గాకుండా మాగ్‌జైన్‌కి వ్యాసాలు అవీ రాస్తూ చాలా షేక్స్‌పియర్ నాటకాలలో వేషాలు వేసిన ఈ శ్రీపరవస్తు—తెనుగు నాటకాలలో ఇప్పుడూ వేషాలు వేస్తూ వుంటాడు నాటకం, సినిమాలలో గొప్ప యిష్టం వుంది

పొడుగుగా కేశాలు పెంచుకోటం హాబీ మాత్రమే కాదు "పొదుపు" కూడాను అన్నాడు మన సినిమాలు మళయాళ, కన్నడ చిత్రాలకుమల్లే ప్రయోగాత్మకంగా వుండటంలేదు మనది పై రెండిటికన్నా పెద్ద పరిశ్రమ తల్చుకుంటే ఏమైనా మన చలనచిత్ర నేతలు చేయగలరు అనుకుంటున్నాడు చెడ్డ అలవాట్లకు దూరంగా వుండాలని మంచి స్నేహాలు చేస్తూంటాడు మంచి ఫ్యాషన్ చేసుకోడం కూడా "కళారాధనే" గాని "సెక్సు" ఎద్యుకేషన్‌గా నేర్వాలేగాని, వైపరీత్యాలకు లోను కారాదు అని

కాలేజీలో "ఔట్ స్టాండింగ్ (ఎన్ సి సి) కాడెట్"గా ఎన్నికైన ఈ యువకుని అభిప్రాయం — వార్తాపత్రికలు తిరగేయటం, వార పత్రికల్లో కార్టూన్‌లు, చిన్న చన్న శీర్షికలు అవీ మొదట చదవటం అలవాటు — చాలా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటూ యింకా విద్యావంతుడు కావాలన్నది కోరికల్లో ఒకటి — 'ఆల్ ది బెస్ట్!'

— ['పి']

సినిమా

దర్శకుడైన ఈ చిత్రానికి మద్ది బసవరాజు, తుమ్మపూడి నాగేశ్వరరావు నిర్మాతలు ఇందులో నాది పిలేరు పాత్ర

సి ఎస్ రావు నిర్దేశకత్వంలో నటుడు జయకృష్ణ నిర్మిస్తున్న "బాల నాగమ్మ" చిత్రంలో జమున కాంబినేషన్‌తో నటిస్తున్నాను, కార్యవర్ధి రాజుగా అన్నారు

ఇవిగాక ఈ క్రింది సంస్థలు నిర్మించే చిత్రాల్లో నటించడానికి ఒప్పుకున్నాను మార్కండేయ పిక్చర్స్ 'స్వామి ద్రోహులు", రాజలక్ష్మి చిత్రవారి చిత్రం, టి ఎ యస్ పిక్చర్స్ తీసే చిత్రం, టి ఎ ఆర్ పిక్చర్స్ ఆరంభించే చిత్రం, సూర్యరాజ్ పిక్చర్స్ చిత్రం విడుదలకు రెడీ అవుతున్న చిత్రాలు టి వి యస్ ఇంటర్‌నేషనల్‌వారి 'రాజ్యంలో రాబందులు', రామగోకుల్‌వారి "శభాష్ బుల్లెమ్మ" లెంటిలోను విజయలలిత కాంబినేషన్

ఒప్పుకున్న పాత్రలకు పరిపూర్ణ న్యాయం చేకూర్చడానికి శాయశక్తులా ప్రయత్నించి, మెండు ప్రజల మెప్పును సంపాయించడమె నా భావి, వర్తమానాల కార్యక్రమం అన్నాడు రామకృష్ణ వయసు, వర్చస్సు, వాయిసు వున్న రామకృష్ణను పరిశ్రమ పెద్దలు తమరీతిలో వుపయోగించుకోగలిగితే, తెలుగు తెరకు మరొక మంచి నటుడు పది కాలాలపాటు పరిశ్రమలో నిలబడగల నటుడు దొరికినట్టే

నందనరావు "పూర్ణమ్మ కథ"

కె వి నందనరావు చిత్ర పరిశ్రమకు చిర పరిచితుడు దర్శకత్వ శాఖలోని అంగాంగాలను అణువణువునా జీర్ణించుకున్నవాడు నవ్యతను ఆశించే అభ్యుదయ దర్శకుడు ఇతని సమర్పణలో మద్ది బసవరాజు, తుమ్మపూడి నాగేశ్వరరావుల నిర్మాణంలో శివాజీ ఆర్ట్స్ బ్యానర్‌పై "పూర్ణమ్మ కథ" అనే చిత్రం తయారౌతోంది సెప్టెంబరు 26న "గణ, గణ, గంటల మువ్వల, మోతల కదిలే బండిరా" అనే కొసరాజు గీతాన్ని "చల్లని రాజా, చక్కని బాబూ" అనే దాశరధి పాటను సంగీత దర్శకుడు యస్ హనుమంతరావు జెమినీ స్టుడియోలో రికార్డ్ చేసారు మొదటి పాటను బాలు, సుశీల, సత్తిరాజు పాడగా, రెండో పాటను సుశీల పాడింది సెప్టెంబరు 30 నుండి షూటింగు ప్రారంభమై ఒక వారం జరిగింది పూర్ణమ్మ అన్నయ్యగా, పాలేరు రాముడిగా రామకృష్ణ క్రొత్త తరహా పాత్రను పోషిస్తున్నాడు పూర్ణమ్మగా రోజారమణి నటించే ఈ చిత్రంలో ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, అల్లు రామలింగయ్య, మోహనరావు, డి సాంబశివరావు, వి విజయకుమార్ బెజవాడ వెంకటేష్, నాగేశ్వరరావు, అనిత, ఛాయాదేవి, సురభి బాల సరస్వతి, జయకుమారి ముఖ్య పాత్ర ధారులు

పూర్ణమ్మ కథకు యువ రచయిత

"కన్నె వయసు' చిత్రానికి మాటలను వ్రాసిన ఆదివిష్ణు మళ్లీ మద్రాసు వచ్చారు "పూర్ణమ్మ కథ"కు సంభాషణలను సమకూరుస్తున్నారు పి ఏ పి నిర్మించబోయే చిత్రాల్లో ఒక చిత్రానికి ఆదివిష్ణు కలం పని చేయనున్నదని ఇదివరకే పాఠకులకు తెల్పివున్నాను కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నందనరావు నిర్వహించే "పూర్ణమ్మ కథ"కు లక్ష్మణ్‌గోరే ఛాయను, భాస్కరరాజు కళను, సుబ్బారావు కూర్పును నిర్వహిస్తున్నారు



"వనజ—గిరిజ"లో జమున, కృష్ణకుమారి

రాగంలో ఆవేదన

ఎంత విడ్డూరం ఎంత ఘోరం నిజాయితీకి ప్రతిరూపమైన ఇన్‌స్పెక్టర్ విజయ్‌కు జైలుశిక్ష గంగులు అనే దొంగ మూలంగా లంచం పుచ్చుకున్నాడన్న నేరంపై శిక్ష విధించారు విజయ్‌ను కానీ అది దుండగుల చర్యలలో ఒకటి అని విజయ్‌కు తెల్సు నిరూపించడానికి కాలం రావాలి సాక్ష్యాలు దొరకాలి అందుకే ఓర్పుతో నిరీక్షించాడు పరీక్షలకు ఎదురీదాడు బాధలకు అతనైతే తట్టుకోగలిగాడు కానీ వలచిన ప్రేయసికి అంత దిటవు గుండె లేదు ప్రియుని ఎడబాటుకు పరితపించింది వేదనను రాగంలో ఆలాపించింది లక్ష్మి ఇలా


"ఏదో అనుకున్నాను,
ఏమో కలగన్నాను
అంతలో కల కరిగెనా
ఆ దైవమే పగబూనెనా"

నారాయణరెడ్డి వ్రాసిన పై పాటను తెర వెనుక సుశీల పాడింది సత్యం సంగీత దర్శకత్వంలో గాయపడ్డ లేత మనస్సుకు ఓదార్పు లభించినదా? లేదా? నిత్యము నవ్వే లక్ష్మి జీవితంలో మళ్లీ నవ్వు విసురించిందా! లేదా? అనే ప్రశ్నలకు సమాధానమే వై వి రావు నిర్మించిన రవి చిత్ర ఫిలిమ్స్ వారి "నిప్పులాంటి మనిషి" విజయ్‌గా నటరత్న, లక్ష్మిగా లత నటించారు


నీతికి, నిజాయితీకి నీడలేదు ఈ ప్రపంచంలో సత్యానికి సంకెళ్లు వేస్తుంది ఈ లోకం ముక్కుకు సూటిగా పోతే ముప్పులకు గురికావాల్సి వస్తుంది ఉన్న మాటను చెబితే వునికికే ప్రమాదం సంభవిస్తుంది ఇవన్నీ పచ్చి నిజాలని ఇన్‌స్పెక్టర్ విజయ్ పట్ల ఋజువయ్యాయి ధర్మాన్ని కాపాడడం తన విధ్యుక్త ధర్మంగా భావించిన విజయ్ అంటే దుండగులకు మంట కానీ వారి ఆటలను కట్టి

ఒకే ఒక భారీ వర్షంతో మామూలు గంధకము కొట్టుకుపోతుంది.

అంటిపెట్టుకొని ఉండే ప్రత్యేకమైన పదార్థం దేవిసల్ఫర్‌లో ఉండడంవలన అది గంధకమును ఖాయంగా చాలకాలం నిలచేటట్లు చేస్తుంది











మామూలు గంధకమైతే వర్షం వలన కొట్టుకు పోవచ్చు. దేవిసల్ఫర్‌లో అంటుకొని ఉండే ప్రత్యేకమైన పదార్థం ఉంది. దాని కారణంగా నిలచి ఉంచే శక్తి పెరిగి వర్షం వలన కొట్టుకు పోకుండా అవుతుంది ఫలితంగా మీ మొక్కలకు మీరు అదనపు రక్షణను ఖాయంగా సమకూర్చుకోగలుగుతారు.

దేవిసల్ఫర్ నాణ్యమైన పొడి గనుక నీటిలో సులభంగానూ, త్వరగానూ కరుగుతుంది. ప్రతిసారీ సరియైన, మేలైన స్ప్రే మిశ్రమము తయారవుతున్నదన్నది మీరు నిశ్చయపరచుకోవచ్చు. మామూలు గంధకము వలె నాజిల్‌లో పూడుకు పోవడం వంటి ఇబ్బందులు ఉండవు.

దేవిసల్ఫర్ వలన సదుపాయాలు·

(1) స్ప్రే మిశ్రమమును సులభంగా తయారు చేసుకొనే వీలు

(2) దీనిలోని చురుకైన పదార్థం యొక్క సరిసమానమైన పంపకము.

(3) చాలా కాలం నిలచి పని చేసే స్ప్రే మిశ్రమపు చర్య.

మామూలు గంధకము ఏదీ కూడా ఇన్ని సదుపాయాలను సమకూర్చదు. అందుకే, మీరొక వేళ మామూలు గంధకము వాడుతూంటే వెంటనే దేవిసల్ఫర్ 80% డబ్ల్యు డి పి వాడడం ప్రారంభించండి.

*సల్ఫర్ మాత్రమే గాకుండా దేవిదయాల్ వారు ఎన్నో రకాల తెగుళ్ళ వినాశనులను సమర్పిస్తున్నారు: డిడిటి, బిహెచ్‌సి, ఎండ్రిన్, కాపర్ ఆక్సిక్లోరైడ్, కార్బరీల్, క్లోరినేటెడ్ క్యాంఫీన్, పెరాథియాన్, మలాథియాన్, క్లోర్‌డేన్, మొదలైనవి.

దేవిసల్ఫర్ 80% డబ్ల్యు డి పి

దేవిదయాల్ ఎగ్రో కెమికల్స్

దేవిదయాల్ (సేల్స్) ప్రైవేట్ లిమిటెడ్
వారి విభాగము రే రోడ్, బొంబాయి 400 010

mcm/dac/2d tel

ప్రాంతీయ కార్యాలయం దే. దేవిదయాల్(సేల్స్) ప్రై లి, కుమార్ మాన్షన్,5—9—164,చాపెల్ రోడ్, మాడల్ డిస్ట్రిక్ట్ ఎదుట,హైదరాబాద్—500001
బ్రాంచి కార్యాలయం మె దేవిదయాల్ (సేల్స్) ప్రై లి., 27—10—32, ఆర్యా రత్నయ్య వీధి, గవర్నరుపేట, విజయవాడ—520002
డీలర్లు 1 శ్రీ వరలక్ష్మి అగ్రో సర్వీసెస్, (ఎ) కాకుమాను (వయా) పెదనందిపాడు, గుంటూరుజిల్లా పిన్ 25, (బి) 26—1—90, వార్డ్ ... రోడ్, గుంటూరు • 2 జయా అగ్రో కెమికల్స్, మెయిన్‌రోడ్, కాకినాడ • 3 అనంతలక్ష్మి ఏజన్సీస్, ప్రకాశం మున్సిపల్ మార్కెటు సమీపంలో, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి • 4 జి కొండారెడ్డి & కో, మహబూబ్‌నగర్ • 5, జిని లక్ష్మయ్య & సన్స్, నల్గొండ. • 6 కిరణ్ & కో, గాంధి రోడ్, కరీంనగర్ • 7 పార్థసారధి & కో, బషీర్‌బాగ్, హైదరాబాద్ • 8 ఉన్నతి అగ్రో ఏజన్సీస్, ఖమ్మం



"పల్లెపడుచు"లో శారద

సినిమా

స్తాడు విజయ్ యస్ డి లాల్ దర్శకత్వం, యస్ యస్ లాల్ ఛాయాగ్రహణ దర్శకత్వం చిత్రానికి యస్సెట్లు ఈ చిత్రం పూర్ణా ద్వారా విడుదల

దేవుడు చేసిన పెళ్లి

ఒక గ్రామంలో పోస్టుమాన్ వుద్యోగం చేస్తుంటాడు శోభన్ అదే గ్రామంలో పంతులమ్మ వుద్యోగం చేస్తుంటుంది శారద ఇద్దరూ మనసున్న మనుషులు పరులు పచ్చగా వుండాలనేదే వారి జీవిత ధ్యేయం పవిత్ర ప్రేమకోసం ప్రాణాన్ని కూడా పణంగా పెట్టడానికి వెనుకాడని మనస్తత్వం గలవారు అందుకేనేమో ఒకరి మనసు మరొకరి మనస్సును దోచుకుంది ఇరువురూ ప్రేమించుకున్నారు, వివాహ బంధానికి సిద్ధంగా వున్నారు అనే నిజం ఒకరికొకరికి తెలియదు ఓ రోజు శోభన్ వుత్తరం ఒకటి తెచ్చి, పంతులమ్మ కిచ్చి, కాఫీ ఇవ్వకపోతేపోయారు, కనీసం నీళ్లు అయినా యివ్వగలరా అని జోక్ చేసాడు పంతులమ్మను చిరునవ్వు నవ్వింది శారద అదే మంచి సమయమనుకున్నాడు శోభన్ మనసులోని మాటను బయటపెట్టాడు మగవాడు చెప్పినంత సులువుగా మగువ తన మనోభిప్రాయాన్ని బయట పెట్టలేదుగా మీరే అర్థం చేసుకోండి అనేట్టు మౌనంగా వుండిపోయింది పంతులమ్మకు తనపై సదభిప్రాయమే అని పసిగట్టేశాడు పోస్టుమాన్ ప్రేమలు ముదిరి ఏ దారికి తీసుకెళతాయో తెల్సుకోవాలిగా పోస్టుమాన్, పంతులమ్మ జీవితం ఎలా సాగిందో తెలియాలిగా అందుకే ఏ పూర్ణచంద్రరావు శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ పతాకం క్రింద "దేవుడు చేసిన పెళ్లి" చిత్రాన్ని నిర్మించారు ఈ చిత్రానికి టి రామారావు దర్శకుడు టి చలపతిరావు సంగీత నిర్దేశకుడు

భగవత్ సృష్టి భలే విచిత్రంగా వుంటుంది ముందెన్నడూ ముఖ పరిచయం లేనివార్ని, ఏదో ఒక మిషమీద ఒకరికొకర్ని పరిచయం చేయడం, పరిచయం ముదరగానే దాన్ని ప్రణయంగా మార్చడం, అదీ ముదరగానే పరిణయంగా మార్చడం, దేవుడి లీలల్లో ఒకటి కొంతకాలం వారి బ్రతుకులో పూల బాటలను చల్లడం, మరి కొంతకాలం ముళ్ల బాటలను అల్లడం అతనికి వరిపాటే పోస్టుమాన్, పంతులమ్మ జీవితంలో ఎలాంటి మార్పులు సంభవించాయో "దేవుడు చేసిన పెళ్లి" విశదంగా వివరిస్తుంది

వెలుగు బాటలు

చెన్నపురిలో మరో సినిమా సంస్థ పేరు బాబీ మూవీస్ నిర్మించే చిత్రం పేరు "వెలుగు బాటలు" చిత్రం తాలూకూ షూటింగు సెప్టెంబరు 26 న వాసూ స్టుడియోలో యస్ యస్ మూర్తి కెమెరా స్విచ్ ఆన్‌తో ప్రారంభమైంది పి యస్ అవధాని, వరదా వెంకటేశ్వరరావు నిర్మాతలైన ఈ చిత్రానికి బి యస్ ప్రకాశరావు దర్శకుడు చక్రవర్తి సంగీత నిర్దేశకుడు

ఛత్రపతి శివాజీ పాత్రలో కృష్ణ

సాహసం చేసి అందులో విజయాన్ని సాధించడం వారో కృష్ణకు అలవాటైపోయింది అల్లూరి సీతారామరాజు పాత్రలో ప్రతిభావంతంగా నటించాడు అన్న పేరు ప్రతి నోటా వినబడింది ఇప్పటికీ ఆ చిత్రం కొన్నిచోట్ల ప్రదర్శింపబడుతూనే వుంది

ఇప్పుడు మరొక చరిత్ర ప్రసిద్ధమైన కథను ఎన్నుకొన్నారు నిర్మాత యు సూర్యనారాయణ ఈస్ట్‌మన్ కలర్‌లో తయారయ్యే ఈ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు త్రిపురనేని మహారధి రచనకు కర్త గానట్టి మాటల మనోహరత్వాన్ని గూర్చి చెప్పనవసరం లేదు ఛాయాగ్రహణాన్ని వి ఎస్ ఆర్ స్వామి నిర్వహించడం వల్ల ఆ శాఖ విజృంభించడం తథ్యం

ఛత్రపతి శివాజీ పాత్రను హీరో కృష్ణ పోషించి అందులో మెప్పు పొందగలరన్న నమ్మకం నాకు వున్నది సీతారామరాజుగా రాణించిన మనిషికి శివాజీ ఒక లెక్కా? ఈ చిత్రం షూటింగు డిశంబరు నుండి రెగ్యులర్‌గా జరుగుతుంది ఈ చిత్రానికి కోటగిరి గోపాలరావు కూర్పును, తోట కళను నిర్వహిస్తారు

సాహస వీరునికి విజయం చేకూరాలని నా ఆకాంక్ష

విదేశంలో కృష్ణ చిత్రం

అగ్రజునికి అండగా నిలబడి, అన్ని కార్యాలలో తోడ్పాటునిచ్చే పద్మాలయా అధినేత హనుమంతరావు ఈసారి విదేశంలో తన చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించారు 1975 లో ఈ షూటింగు వుండగలదని ఆయన చెప్పారు నాయకుడి పాత్రను కృష్ణ పోషిస్తారు

విదేశంలో ఒక తెలుగు చిత్రం యొక్క షూటింగును జరిపే అవకాశం హనుమంతరావుకు దక్కాలని కోరుతున్నాను ఒక తమ్ముడు తన అన్నగారితో మంచి మంచి సినిమాలు నిర్మించాలని పథకం వేస్తే, మరొక తమ్ముడు శేషగిరిరావు (బంగారు) తన అన్నయ్య యొక్క యోగక్షేమాలను, వ్యాపార కార్యక్రమాలను సక్రమ రీతిలో నిర్వహిస్తున్నారు

హీరో కృష్ణకు యిద్దరి తమ్ముళ్లు చేస్తున్న సేవ అపారము కలియుగంలో అసాధ్యము

— శ్రీనివాస్

పుత్తడి బొమ్మ

(23వ పేజీ తరువాయి)

కిటికీ దగ్గర ఎదురు బొదురు సీట్లో దొరికేయి ఫ్లాస్కు నిండా కాఫీ, ఏవేవో పత్రికలూ కొనుక్కు వచ్చేడు రవి

కంపార్ట్‌మెంట్ నిండా జనం గోల

ఇద్దరూ చెరో పుస్తకం పట్టుకు కూర్చున్నారు

వాళ్ల కళ్లు అక్షరాల మీద

మనస్సేమో భవిష్యత్తు మీద

అక్షరాలు అలుక్కుపోతున్నాయి

గుండెలు బరువెక్కిపోతున్నాయి

బండి కదిలింది

చీకట్లని చీలుస్తూ, రివ్వున దూసుకుపోసాగింది

చీకటి మాటున దాగిన చెట్లనీ, పుట్టల్నీ, పల్లెల్నీ వూహిస్తూ, మెల్లిగా కళ్లు మూసుకున్నాడు రవి అతన్ని చూస్తూ భావిని వూహిస్తూ కలల్లోకి జారిపోసాగింది రజని

లక్‌డికాపూల్‌లోని హోటల్లో—

"ఇదేమిటి ?"

"ఓ హోటల్లోని లిఫ్ట్ "

"అదే ఎందుకని ?"

"మూడో అంతస్తు చేరుకోడానికి "

మూడో అంతస్తు చేరుకున్నారు గదిలోకి నడిచారు బాయ్ సామాన్లు తెచ్చి గదిలో పర్దేడు గది తలుపు వేసి రజనిని చూస్తూ నవ్వుతూ నిలబడ్డాడు రవి

[ఇంకా వుంది]


ప్రసాద్ ఇంటర్నేషనల్స్

తిరుపతి



వీరమాచనేని ప్రసాద్

దాసరి నారాయణరావు



పాపం! శేఖరం!

బులుసు కామేశ్వర రావు

రోడ్డుమీద జనం బాగా ఉన్నారు. సుందరం అప్పుడే ఆఫీసు నుండి బయటకువచ్చి జనాన్ని తప్పించుకుంటూ నడుస్తున్నాడు. ఆ రోజు నెల మొదటిరోజు అంటే ఒకటవ తారీఖు! జీతాలందరికి అందేరోజు. అందుకనే ఆరోజు రోడ్డు జనంతో కళకళ లాడుతోంది. సుందరం కూడా జీతం అందుకున్నాడు. పిల్లాడికి ఏదైనా తీసుకు వెళ్ళామనే ఉద్దేశ్యంతో బీసెంట్ రోడ్డువైపుకు నడక సాగిస్తున్నాడు. ఇంతలో ప్రక్క సందులోంచి ఒక కారు వచ్చింది. సుందరం సందుకు ఒక ప్రక్క నిలబడ్డాడు కారుకు దారిద్దామని. కాని కారు సుందరంముందు వచ్చి ఆగింది. ఎవరా... అని కారులోపలకు వంగి చూశాడు. ఆశ్చర్యం... కారులో శేఖరు ఉన్నాడు. ఒక్కసారి సుందరానికి ఆశ్చర్యంతోబాటు ఎంతో సంతోషము కలిగింది. శేఖరం సుందరం స్నేహితుడు చాలా రోజుల తర్వాత సుందరం ఇప్పుడు శేఖరాన్ని చూడగల్గుతున్నాడు.

''శేఖరం! చాలా మారిపోయావురా'' అన్నాడు సుందరం.

చాలా రోజులకు కనిపిస్తే ఎవరైనా వదిలే డైలాగే అన్నట్లు నవ్వాడు శేఖరం.

'లోకమే మారిపోయుంటే మనుష్యులు మారడంలో విశేషంలేదు.''

''ఇంతకీ నువ్వు ఏంచేస్తున్నావు.''

''కారులోకి వచ్చి కూర్చో! తర్వాత చెప్తా?'' అంటూ డోర్‌తీసి దిగాడు శేఖరం. మనిషి నలిగిపోయిన బట్టలలో ఉన్నాడు. కారుకు అటువైపుకు వెళ్లి డోర్ తెరిచి సుందరాన్ని కూర్చోమని చెప్పి తను స్టీరింగ్ ముందు కూర్చుని డోర్ మూసి కారు స్టార్ట్ చేసి బీసెంట్ రోడ్డువైపుకు పోనిచ్చాడు. జనాన్ని తప్పించుకుంటూ కారు మెల్లిగా పరుగిడుతోంది.

''దేంట్లో ఉద్యోగం చేస్తున్నావురా!'' అడిగాడు శేఖరు జనం మీద దృష్టి నిలిపి కారు డ్రైవ్ చేస్తూ.

''ఇన్సూరెన్స్ కంపెనీలో'' చెప్పాడు సుందరం.

కారును బీసెంట్‌రోడ్డు మీద నుండి ఏలూరురోడ్డు మీదకు తిప్పాడు శేఖరం. ఏలూరురోడ్డు మీద కారు మరికాస్త వేగంగా పరుగిడుతోంది. అప్పుడే చీకటి పడిందేమో లైట్లు వెలిగి దుకాణాల నిండా, రోడ్డు నిండా కాంతిని ప్రసరింప జేశాయి.

''నువు ఎక్కడ జాబ్ చేస్తున్నావురా!'' ఈసారి అడగటం సుందరం వంతు అయింది.

''కనిపించటంలే''

శేఖరు నుండి వచ్చిన జవాబు అర్థంగాక మళ్లీ అడిగాడు సుందరం.

''నే నిప్పుడు ఏంచేస్తున్నానో అదేరా నా ఉద్యోగం''

''అంటే డ్రైవరా'' అంటూ ఆశ్చర్య పోయాడు తను.

"అవునురా !" అంటూ ఒక నిట్టూర్పు విడిచాడు శేఖరం.

కారు విజయాటాకీసు దాటిపోతోంది.

"డిగ్రీ పూర్తిచేశావా ?"

"ఆ ... పూర్తిచేశాను"

"మరి ఈ ఉద్యోగమేమిటిరా ! ఇంకో ఉద్యోగం ఏదీ దొరకలేదా ?"

"దొరకకేం ... దొరుకుతాయి. వుద్యోగం దొరకాలంటే ఉత్తరమో, దక్షిణమో (రికమెండేషన్, మనీ) కావాలి ఈ కాలంలో. అవిలేకే ఈ అవస్థ"

"ఏమైనా నువ్వు ఈ ఉద్యోగం చేయడం బాగాలేదురా !"

"నువ్వు ఏదైనా ఇప్పిస్తావా ? ఇప్పిస్తానంటే ... చెప్పు. ఈ క్షణంలో ఈ డ్రైవర్ ఉద్యోగం మానేస్తాను."

తను అనుకోని ప్రశ్న శేఖరం నోటి నుండి వచ్చేటప్పటికి సుందరం ఏమీ మాట్లాడలేక పోయాడు. శేఖరం చెప్పిందాంట్లో సుందరానికి తప్పు కనిపించలేదు. నిజానికి ఈరోజుల్లో డబ్బు, రికమెండేషన్ ఈ రెండూ ఉద్యోగానికి ఆయుధాలు. ఈ రెండింటిలో ఏది లేక పోయినా ఉద్యోగం రావడమనేది అంత తేలిక గాదు. అంతదాకా ఎందుకు ! తనుమాత్రం ఉద్యోగంలో ఎలా చేరాడు ? మామయ్య రికమెండ్ చేస్తేనేకదా ! తనే రికమెండేషన్‌మీద చేరినపుడు, తను శేఖరానికి ఎక్కడ ఉద్యోగం ఇప్పించకలడు. ఇది కలలోమాట. ఒకవేళ మామయ్య రికమెండ్ చేయక పోయివుంటే తనుకూడా శేఖరం పరిస్థితిలో ఉండవలసి వచ్చేదా ! ఆ ఆలోచన రాగానే సుందరం శరీరం కొద్దిగా వణికింది.

కారు కనకదుర్గా సినిమాహాలుకు కొద్ది పైన ఆగింది. కారులోనుండి శేఖరం క్రిందకు దిగాడు.

"ఇక్కడ ఏమైనా పని వుందా ?" కారు దిగకుండానే అడిగాడు తను

"ఏమంత పెద్ద పనికాదు. మా ఓనరు దగ్గరకు వెళ్లి ఒక విషయం మాట్లాడాలి, మాట్లాడి వచ్చేస్తాను." అని చెప్పి వెళ్లి పోయాడు శేఖరు.

ఒంటరిగా కూర్చున్న సుందరానికి ఏమీ తోచలేదు. కారులో వెనుకకు జారగిలపడి ఆలోచనలలో మునిగిపోయాడు.

* * *

అప్పుడే తను కాలేజీలో ఇంటర్‌లో క్రొత్తగా చేరిన రోజులవి. తను ఒక్కడే కాదు. కాలేజీలో చాలామంది క్రొత్తగా చేరిన రోజులవి. కాలేజీ వాతావరణం చూసేటప్పటికి అప్పుడు తనకు అనిపించింది. కాలేజీకి, హైస్కూలుకి ఎంత తేడానో అని ! ఆ రోజా మొట్టమొదట తను కాలేజీకి రావటం. అంత వరకు కాలేజీలను బయటనుండి చూడటమే కాని, తను లోపలకు ఎప్పుడూ అడుగుపెట్ట లేదు. కాలేజీ బెల్లు మ్రోగింది. తన గుండెలు వేగంగా కొట్టుకోవటం మొదలెట్టాయి. తన క్లాసు రూం వెతుక్కొని క్లాసుకు జేరేటప్పటికి ఐదు నిమిషాలు ఆలస్యమైంది. అప్పటికే లెక్చరర్ క్లాసుకి వచ్చేశాడు. తన గుండెలు ఇంకా వేగంగా కొట్టుకోవడం మొదలెట్టాయి.

"మే ఐ కమిన్ సర్" ఎట్లాగో గొంతు పెగుల్చుకొని అడిగాడు తను.

"యస్, కమిన్" తల తన వైపుకు తిప్ప కుండానే జవాబిచ్చాడు లెక్చరర్.

క్లాసంతా కొత్త కొత్త మొహాలు కనిపిస్తున్నాయి. తను తలవంచుకుని రెండవ బెంచీలోకి వెళ్లి కూర్చున్నాడు. నోటీసు బోర్డులో నున్న టైమ్‌టేబిల్ రాసుకున్నట్లు గుర్తుకు రాగానే, ఫస్టు అవర్ ఏమిటో అని ఆత్రంగా పుస్తకం తెరిచి చూసుకున్నాడు ఫస్టు అవర్ తెలుగు. తను ఆశ్చర్య పోయాడు లెక్చరర్‌ని చూసి కారణం ! హైస్కూలు మాస్టారుకు వున్నట్టు, ఒడపిలకా, ఒక సంచి, ఒక కండువా ఉంటాయి. అని వూహించు కున్నాడు తను. కానీ లెక్చరర్ తన వూహాలకు చాలా వ్యతిరేకంగా ఉన్నాడు. పేంటు, చొక్కా వేసుకొని టక్ చేసుకొని టిప్, టాప్ గా వున్నాడు. లెక్చరర్‌ని చూసేటప్పటికి ఈయన తెలుగు లెక్చరరేనా ! అనే అనుమానంకలిగింది తనకు. ఇంతలో


"సైలెన్స్, ప్లీజ్"అన్నారు కూర్చున్న సీటులోంచి లేస్తూ పుస్తకంతీసి విద్యార్థిని, విద్యార్థులందరూ పాఠం వినడానికి అన్నట్లు మొహాలను లెక్చరర్ వైపుకు తిప్పారు. ఇంతలో లెక్చరర్ ఏం ఆలోచించు కున్నాడో ఏమో పుస్తకం టేబుల్ మీదపెట్టి ఒక్కొక్కరి పేర్లు అడుగుతూ పరిచయం చేసుకోవడం మొదలుపెట్టాడు. పేర్లను అడుగుతూ ఆపేర్లమీద కామెంట్ చేస్తూ, నవ్వించడం మొదలెట్టాడు. బాయ్ స్టూడెంట్సు వంతు అయిపోయింది. గరల్ స్టూడెంట్సు వంతు వచ్చింది. బాయ్ స్టూడెంట్సు అందరూ ఊపిరి బిగపెట్టారు. ఎవరెవరు ఏ యేపేర్లు చెప్తారో అని. తను కూడా అందరిలాగా ఊపిరి బిగపట్టాడనే చెప్పాలి.

ఫస్టు బెంచిలో చివర కూర్చున్న ఒక అమ్మాయి "వనజ" అని తనపేరు చెప్పింది.

"ఎంత మధురమైన స్వరం" ఆడగొంతును అనుకరిస్తూ బాయ్ స్టూడెంట్సులో ఎవరో అన్నారు వెనుక నుంచి. ఆ మాట వినగానే క్లాస్సంతా ఒక్కసారి నవ్వారు. ఆ అమ్మాయి పాపం ! తలవంచుకొని కూర్చుండిపోయింది. ఇంతలో లెక్చరర్ కస్సున లేచాడు.

"మీరు ఇప్పుడే కాలేజీలోకి అడుగు పెట్టారు. ఇప్పటి నుండే పిచ్చి వేషాలు వేయకండి ! తోకలు కత్తిరిస్తాను జాగ్రత్త ! మొదటిసారి కాబట్టి వూరుకుంటున్నాను. ఈసారి ఇలాంటివి జరిగితే ప్రిన్సిపాల్‌కు కంప్లైంట్ చేయవలసి వస్తుంది" అన్నాడు మనిషి కోపంతో ఊగిపోతూ.

" అలాగా ... ... ! " మళ్లీ వెనుక



నుండి ఎవరిదో స్వరం వినిపించింది

మళ్లీ క్లాసంతా నవ్వులతో నిండిపోయింది లెక్చరర్ కోపంతో వెనుక బెంచీల వైపు వెళ్లారు వెనుక బెంచీ వాళ్లు నిశ్శబ్దంగా కూర్చున్నారు మొదటి బెంచీలో వాళ్లు విశేషం! ఏంజరుగుతుందా అని వెనకకు తిరిగారు వెనుక బెంచీవాళ్లలో ఎవరు అల్లరి చేశారో కనుక్కోలేక, తిరిగి తన యధాస్థానానికి వచ్చి పుస్తకం తీశారు లెక్చరర్ ఇంతలో అటెండర్ క్లాసులోకి ప్రవేశించాడు

"తుకారాం వచ్చాడోయ్' వెనుక నుండి పలికింది మునుపటి స్వరమే

ఈసారి ఆడపిల్లలతో సహా అందరూ

పాపం! శేఖరం!

నవ్వేశారు లెక్చరర్ ఏమి చేయలేకపోయారు అటెండర్ని చూసిన వాళ్లకు "భక్త తుకారం" లో నాగేశ్వరావుకు చేసిన మేకప్ గుర్తుకు వస్తుంది అందుకనే ఆ పేరు అటెండరుకు సరిపోయింది అనుకున్నాడు తను అటెండర్ ఇదేమీ పట్టించుకోకుండా రిజిస్టర్ టేబుల్ మీద పెట్టి వెళ్లిపోతూ తనదే చక్కని "స్మయిలింగ్ ఫేసన్న"ట్లు ఒక్క నవ్వు నవ్వేసి అక్కడి నుండి బయటకు వెళ్లిపోయాడు

"అబ్బ ఏం నవ్వు నవ్వాడ్రా!" పలికింది మునుపటి స్వరమే

ఈసారి పిల్లలతోపాటు లెక్చరర్కు కూడా నవ్వు వచ్చింది కాని గట్టిగా నవ్వలేదు తన పెదాలపైనే దాచుకున్నాడు తరువాత లెక్చరర్ రిజిస్టర్ తీసి "ప్రజెంట్" వేసి పాఠం చెప్పడానికి పుస్తకం తెరిచాడు అప్పటికి అరగంట పైనే గడిచిపోయింది ఏవో రెండు పద్యాలు చెప్పి తన పని పూర్తి అయింది అనిపించుకొని క్లాసు నుండి బయట పడ్డాడు తరువాత అవర్ పావుగంట గడిచినా ఎవరు రాలేదు కొంతమంది విద్యార్థులు ఇంక లెక్చరర్ రాడనే ఉద్దేశ్యంతో వరండాలోకిపోయి నిలుచున్నారు తనుమటుకు కూర్చున్నచోటు నుండి కదలలేదు తన వెనుకవైపు ఏదో గొడవ జరుగుతుంటే వెనుకకు తిరిగి చూశాడు

"భలేగా అల్లరి చేశావురా శేఖరం!" అన్నాడు ఒకడు

"ఇలాగే ఏడ్పించాలిరా!" ఇంకొకడి కామెంట్

"నీకింత ధైర్యం ఎక్కన్నుండి వచ్చిందిరా!' మరొకడి ఆశ్చర్యం

వీళ్లందరి పొగడ్తలు వింటూ కాళ్లు బెంచీమీద పెట్టి, వెనుకకు వాలి చిద్విలాసంగా కాళ్లు ఊపుతూ కూచున్నాడు ఒకడు తను అతనే "శేఖరం" అయివుంటాడని వూహించుకున్నాడు వాడిని పొగిడేవాళ్లు, శేఖరం ఒకే స్కూలునుండి వచ్చినట్లున్నారనికూడా తను ఊహించగలిగాడు అంతలో వరండాలో నుంచున్న కొందరు లోపలకు ఒకళ్లనొకళ్లు తోసుకుంటూ "ప్రిన్సిపాల్ వస్తున్నాడు," "ప్రిన్సిపాల్ వస్తున్నాడు" అంటూ వారి వారి స్థానాలలోకి పోయి కూర్చున్నారు సుందరం తన ఆలోచనలను కట్టిపెట్టి ముందుకు తిరిగి సరిగ్గా కూచున్నాడు ప్రిన్సిపాల్ క్లాసులోకి అడుగు పెట్టాడు

"మీదేక్లాసు" అడిగాడు ప్రిన్సిపాల్

"జూనియర్ బి పి సర్!" చెప్పాడు తను

"మీకిప్పుడు ఏ అవర్?"

"ఇంగ్లీషు" ముందు బెంచీలో ఒకతను లేచి చెప్పాడు

"గొడవ చేయకుండా కూర్చోండి నేను ఇప్పుడే లెక్చరర్ని పంపిస్తాను" అని చెప్పి వెళ్లిపోయాడు ప్రిన్సిపాల్

కొద్ది సేపటికి ఇంగ్లీషు లెక్చరర్ ధుమధుమలాడుతూ క్లాసులోకి అడుగు పెట్టాడు ప్రిన్సిపాల్ పంపటంవల్ల కోపంవచ్చిందేమో అనుకున్నాడు తను కాని కాసేపయ్యాక కూడా అయన కోపం తగ్గకపోయేసరికి ఆయన స్వభావమే అంత కాబోలు అనుకున్నాడు తను విద్యార్థినీ, విద్యార్థులను పరిచయం చేసుకోకుండానే చిరాకుగా పాఠం చెప్పేసి వెళ్లిపోయాడు ఆయన చెప్పిన పాఠం ఎవరికీ అర్థం కాలేదు తరువాత అవర్స్ అన్నీ ఇంట్రెస్ట్గా జరిగాయి

తన మొదటిరోజు కాలేజీ జీవితం ఆ విధంగా గడిచిపోయింది కాలేజీలో ఒక నెల రోజులవరకూ ఉల్లాసంగా గడిచిపోయింది తనకు తెలియకుండానే కాలం ఆరు నెలలు గడచిపోయాయి శేఖరం క్లాసులో ఎంత అల్లరిచేస్తాడో అంత బాగా చదువుతాడని గ్రహించగలిగాడు తను ఈ ఆరు నెలల కాలంలో శేఖరానికి, తనకు స్నేహం ఏర్పడింది తనకు తెలియని పాఠాలన్నీ శేఖరంచేత చెప్పించుకొనేవాడు ఫస్ట్ ఇయిర్ ఎగ్జామ్స్ ముగించామనిపించారు శేఖరం తను సెలవలలో చాలాసార్లు సుందరం ఇంటికి శేఖరం వచ్చేవాడు శేఖరం తను సెలవలలో చాలా సరదాగా గడిపారు కాలేజీలు మళ్లీ తెరిచారు శేఖరం క్లాసు మొత్తానికి ఫస్ట్ వచ్చాడు తను మాత్రం నలభై అయిదు శాతం మార్కులు సంపాదించుకోగలిగాడు కాలేజీలు రెండవ సంవత్సరము తెరచిన మూడు నెలలకు శేఖరం తల్లిని కోల్పోయాడు దానితో శేఖరం పెద్ద షాక్ తిన్నాడు మునుపటిలా చదవటం ఇతరులను నవ్వించడం మానేశాడు రెండవ సంవత్సరము పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. తను శేఖరం వాళ్లింట్లోనే చదవటం

మొదలు పెట్టారు. పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ తను శేఖరాన్ని చదవమని ఎంతో ప్రోత్సహించాడు. కారణం ! అప్పటికి శేఖరం తల్లిపోయిన బాధను మరచిపోలేక పోయాడు

ఇద్దరు పరీక్షలు బాగా రాశారు. ఈ సారి తనకు కూడా క్లాసు వస్తుందని అనుకున్నాడు తరువాతే నాన్నగారికి కాకినాడకు ట్రాన్స్‌ఫర్

పాపం ! శేఖరం !

అవటం, తను నాన్నగారితో కాకినాడకు వెళ్లిపోవటం జరిగింది. తను కాకినాడ వెళ్లే రోజు శేఖరం స్టేషన్‌కు వచ్చి తనకు వీడ్కోలు చెప్పాడు. కాకినాడకు జేరిన పదిహేను రోజులకు రిజల్ట్స్ వచ్చాయి. శేఖరం ఫస్ట్ క్లాసులో పాసయ్యాడు. తను శేఖరం సావాస ఫలమా అంటూ సెకండ్ క్లాస్‌లో పాసయ్యాడు. తరువాత తను కాకినాడలోనే బి. యస్సీ లో జేరాడు. డిగ్రీలో జేరిన తరువాత శేఖరం నుండి తనుకూడా కాలేజీలో జేరినట్లు ఉత్తరం వచ్చింది. తనుకూడా కాలేజీలో జేరినట్లు ఉత్తరం రాసాడు శేఖరానికి. డిగ్రీలో జేరిన మూడు నెలలవరకు శేఖరం నుండీ ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. తరువాత ఉత్తరాలు రావడం ఆగిపోయాయి. తరువాత తను ఎన్నో ఉత్తరాలు రాసాడు కాని జాబు శేఖరం నుండి రాలేదు. మళ్లీ అప్పటి తరువాత ఇప్పుడే తను శేఖరాన్ని చూస్తున్నాడు. అప్పటి శేఖరానికీ, ఇప్పటి శేఖరానికి ఎంత తేడా? అప్పుడు శేఖరం ఎంత ఉత్సాహంగా ఉండే వాడో ! అప్పటి శేఖరాన్ని ఇప్పటి శేఖరాన్ని తలుచుకొని చూస్తుంటే. "శేఖరమేనా!" అనే సందేహము సుందరానికి కలుగుతోంది.

" మాట్లాడవేరా ! " అన్న పిలుపుకు సుందరం ఉలిక్కిపడి చూశాడు. కారు వేగంగా పోతోంది. శేఖరం కారులోకి ఎప్పుడు ఎక్కి, రివర్స్‌చేసి ఎప్పుడు స్టార్ట్‌చేసేడో అన్న విషయం కూడా తెలుసుకోనంతగా తను ఆలోచనలలో మునిగిపోయాడు.

"ఏం మాట్లాడాలిరా ! " అన్నాడు తను పరధ్యానంగా.

"చాలా రోజులకు కనిపించి ఏం మాట్లాడాలి ? అని అంటావేరా ! ఏదో ఒకటి మాట్లాడు. అన్నట్లు నీకు పెళ్లి అయింది కదూ ! ఎంతమంది పిల్లలు ? "

"అయితే నేను పంపిన శుభలేఖ అందిందా ? "

"అందింది"

"మరి నా మారేజ్‌కి ఎందుకు రాలేదు" అడిగాడు నిష్ఠూరంగా తను.

"ఆ విషయం తర్వాత చెప్తాను"

కారును 'ఏలూరు కాలువ వంతెన మీద జనాన్ని తప్పిస్తూ అలంకార్ టాకీసు పక్క నుండి తీసుకువెళుతున్నాడు శేఖరం. కొంత దూరం వచ్చాక కారు ఆపి శేఖరం డోర్ తీసి బయటకు దిగాడు

"కారు దిగరా ! కాఫీ తీసుకుపోదాం"

సుందరం డోర్ తీసుకుని కారు దిగాడు. ఇద్దరు కలిసి హోటల్‌లోకి దారి తీశారు.

శేఖరం టిఫిన్‌కు ఆర్డర్ ఇచ్చాడు.

"నేను డిగ్రీలో చేరాక రాసిన ఉత్తరాలు

అందాయా ?'' అడిగాడు తను.

''అందాయి''

''మరి వాటికి జాబు వ్రాయలేదేం ?''

మాట్లాడకుండా వూరుకున్నాడు శేఖరం.

''మాట్లాడవేం''

''చెప్తాను. ఒక పది నిమిషాలు ఆగు''

సర్వర్ రెండు ప్లేట్లలో ఉప్మా తీసుకొని వచ్చి టేబుల్ మీద పెట్టాడు. ఇద్దరు టిఫిను తినడం ముగించారు. కాఫీకి ఆర్డరిచ్చి శేఖరం చెప్పడం మొదలు పెట్టాడు.

''నువ్వు కాకినాడ వెళ్లిపోయాక నాకు చాలా రోజుల వరకూ ఏంతోచ లేదు. నిమిషాలను గంటలుగా లెక్కించి గడిపాను. నువ్వు సెకండ్ క్లాసులో పాసయ్యావనినీ నెంబరు చూసి తెలుసుకున్నాను. ఆ సమయంలో నేను పొందిన ఆనందము ఇంతా, అంతా కాదు. నువు డిగ్రీలో జేరినట్లు రాసిన ఉత్తరానికి ప్రత్యుత్తరంగా నీకు నేనుకూడా డిగ్రీలో జేరినట్లు ఉత్తరం రాసాను. డిగ్రీలో జేరిన రెండు నెలలకు...సరిగ్గా రెండు నెలలకు అని చెప్పటం ఆపేశాడు శేఖరం. సర్వర్ వచ్చి కాఫీ కప్పులను టేబుల్ మీద పెట్టి వెళ్లాడు. ఇద్దరు కాఫీ తీసుకున్నారు. శేఖరం కాఫీనొకసారి సిప్ చేసి మళ్లీ చెప్పటం ప్రారంభించాడు.

''ఎక్కడ ఆపేసాను...ఆ ...అ... సరిగ్గా రెండు నెలలకు మా చెల్లెలికి టైఫాయిడ్ వచ్చింది.''

''సుందరికే''

''ఆ! సుందరికే! ఎన్నోమందులు వేశాము. కాని తగ్గలేదు. పదకొండవ రోజున జ్వరం ఇంకా తీవ్రస్థాయిని అందుకుంది. ఆ రోజు ప్రొద్దున్న టెంపరేచర్ చూసినపుడు నూట ఐదు డిగ్రీలుంది. నేను చాలా భయపడ్డాను. టెంపరేచర్ తగ్గడానికి నాలుగైదు ఇంజెక్షన్లు చేయించాము. కానీ లాభము లేకపోయింది. ఆ రోజు సాయంత్రం సరిగా ఐదు గంటలకు మమ్మల్ని అందరిని విడిచి ఈ లోకం నుండి వెళ్లిపోయింది'' చివరి వాక్యాలు చెప్పేటపుడు శేఖరం గొంతు బొంగురుపోయింది. సుందరానికి కళ్లలో నీళ్లు తిరిగాయి. ఇద్దరు కాఫీ తాగడం ముగించారు.

బొంగురు పోయిన గొంతును కూడదీసుకొని మళ్లీ చెప్పడం ప్రారంభించాడు శేఖరం.

''చెల్లాయి పోయాక నేను పిచ్చివాడిలా తిరిగాను. ఇంట్లో ఉన్నంతసేపు ''శేఖరన్నయా!'' ''శేఖరన్నయా!'' అని పిలుస్తున్నట్లే చాలా రోజుల వరకు భ్రమపడ్డాను. దాదాపు పిచ్చెక్కిందంటే నమ్మ! మా నాన్నగారు కూడా నాలానే తయారయ్యారుదాదాపు. మెల్లిమెల్లిగా స్నేహాలను తగ్గించుకొని ఒంటరిగా గడపడం నేర్చుకున్నాను. డిగ్రీ రెండు సంవత్సరాలుబాగానే గడచిపోయింది. మూడవ సంవత్సరము మధ్యలో మా నాన్నగారు రిటైర్ అయ్యారు. తరువాత ఒక ఏడాది వరకు గడవడం కష్టమైంది. బి యస్సీ. పాసయ్యాక చాలా ఇంటర్వ్యూలకు వెళ్లాను. నేను వెళ్లిన ప్రతి ఇంటర్వ్యూలో మనీకి, రికమెండేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. ఈ రెండూ నాకు అందుబాటులో లేవు. అందుకనే ఇప్పుడు ఈ వృత్తి చేస్తున్నాను. రోజులు మటుకు గడిచి పోతున్నాయి ఆ తర్వాత నేను ఎవ్వరికి ఉత్తరాలు రాయలేదు'' చెప్పడం ముగించి ఒక నిట్టూర్పు విడిచాడు శేఖరం.

సర్వర్ ఇచ్చిన బిల్లు అందుకొని బయటకు నడిచాడు శేఖరం. తనుకూడా శేఖరం వెనకాలే నడిచాడు. బిల్లు శేఖరమే చెల్లించాడు. ఇద్దరు హోటలునుండి బయటకు నడిచారు.

''ఇంటి దగ్గర దిగబెడతారా! రా!'' అంటూ కారులో కూర్చున్నాడు శేఖరం.

''ఇల్లు ఇక్కడికి దగ్గరేరా! నేను వెళ్లగలను.''

శేఖరు బయలుదేరే ముందు తను శేఖరం నుండి అడ్రస్సు తీసుకొన్నాడు.

''మా యింటికి వస్తావుగా'' కారు స్టార్ట్ చేశాడు శేఖరం.

''తప్పకుండా.''


కారు సుందరం ముందు నుండి కదిలి పోయింది. కారు వెళ్లిపోయిన వైపుకే చూస్తూ నిలుచుండి పోయాడు చాలాసేపటి వరకు. తర్వాత ఏదో గుర్తుకువచ్చిన వాడిలా చూపులను మరల్చుకొని ఎదురుగావున్న బేకరీ వైపుకు నడిచాడు. బేకరీలో బిస్కట్లు, పౌడరు డబ్బా కొనుక్కొని ఇంటివైపుకు దారితీశాడు. ''ఇప్పటికే చాలా లేటైంది. ఈ రోజు శ్రీమతి చేత తిట్లు తప్పవు,'' అని మనసులో అనుకొంటూ తొందరగా అడుగులు వేయడం ప్రారంభించాడు.


*   *   *

''ఈరోజు ఇంటికి వచ్చేటప్పటికి రాత్రి ఎనిమిది అవుతుంది'' అన్నాడు తను ఆఫీసుకు వెళ్లడానికి సిద్ధంఅవుతూ.

''సర్లెండి'' అని వూరుకుంది శ్రీమతి.

సుందరం ఇంటినుండి ఆఫీసుకు బయలుదేరాడు. ఆఫీసులో పని తొందరగా పూర్తి చేసుకొని అయిదింటికల్లా ఆఫీసు నుండి బయటపడ్డాడు. ఇప్పుడు తన కార్యక్రమం ఏమిటంటే తిన్నగా శేఖరం ఇంటికి వెళ్లడం. వాడిని చూసి సుమారు నెల దాటుతోంది. ఈమధ్య కాలంలో రోడ్డుమీద ఎక్కడైనా కనిపిస్తాడని చూశాడు. కాని కనిపించలేదు. డైరీలోఉన్న శేఖరం అడ్రస్సు చూసుకొని బస్‌స్టాప్ వైపుకు నడిచాడు. అరగంటవరకు బస్సే రాలేదు. తర్వాత మొగల్రాజపురం వైపు వెళ్లే బస్సు వచ్చింది. బస్సుఎక్కి సీటులో కూర్చుని ''హమ్మయ్య'' అనుకున్నాడు. పావుగంట బస్సులో ప్రయాణం





ద్వివిధ సాధకులు

ధర్మపథం. బులుసు వెంకటరమణయ్య

ముక్తికోసం సాధనచేసే సాధకులు రెండు విధాలుగా ఉంటారు. ఒక రకంవారు మర్కటకిశోరన్యాయాన్ని అనుసరించేవారు. మరొక రకంవారు మార్జాల శిశున్యాయం వారు జ్ఞానాన్నీ, కర్మనూ ఆశ్రయించి వున్న వారు మొదటి తెగకు చెందినవారు. భక్తి మార్గాన్ని ఆశ్రయించినవారు రెండవరకం వారు.

కోతిపిల్ల తన తల్లి కడుపును గట్టిగా పట్టుకొని వుంటుంది. ఎట్టి పరిస్థితుల లోనూ తల్లిని విడవదు. కోతులు ఒక చెట్టు మీది నుంచి మరొక చెట్టు మీదికి ఎగిరే టప్పుడున్నూ కోతిపిల్లలు తమ పట్టు వదలవు. పట్టు వదిలివేస్తే ప్రమాదం తప్పదు. ఇలా అవి తమ శక్తిపైనే ఆధార పడి ఉంటాయి. ఆ విధంగానే జ్ఞాన యోగులూ, కర్మయోగులూ తమ సాధన పైనే ఆధారపడి ఉంటారు. సాధనవల్ల తమకు సర్వమూ సాధ్యపడగలదని వారి విశ్వాసం.

పిల్లిపిల్ల తల్లినే పట్టుకుని వేలాడదు. దానిని తల్లి యెక్కడ ఉంచితే అక్కడనే ఉండిపోతుంది. అక్కడినుంచి మరోచోటికి కదలమన్నా కదలదు. దానిని మరోచోటికి తీసుకొని వెళ్లాలిసి వున్నప్పుడు తల్లిపిల్లియే వచ్చి, తన కూనను జాగ్రత్తగా నోటితో కరుచుకొని తీసికొనిపోయి గమ్యస్థానాన్ని చేరుస్తుంది. పిల్లిపిల్ల తన రక్షణను గురించి తాను ఎప్పుడూ ప్రయత్నించదు. ఆలోచించ నైనా ఆలోచించదు. అన్నిటికీ తన తల్లి ఉన్నదనే ధీమాతోనే అది వుంటుంది. ఆ విధంగానే భక్తిమార్గాన్ని అవలంబించే వాడు తన కేమీ తెలియదనీ, తాను ఏమీ చెయ్యలేననీ, అన్నిటికీ ఆ భగవంతుడే ఉన్నాడనీ ప్రగాఢమైన విశ్వాసంతో ధైర్యంగాఉంటాడు.

పిల్లిపిల్లకు — మర్కటకిశోరానికున్నట్లు ప్రమాద పరిస్థితి లేనట్లే ఇతనికిన్నీ ఎప్పుడూ ప్రమాదం కలుగుతుందనే భయం వుండదు.

ఉభయ విధ సాధకులకూ పయిరీతిని మర్కటకిశోరన్యాయంతోనూ, మార్జాలకిశోర న్యాయంతోనూ ముడిపెట్టడం ప్రసిద్ధంగా ఉన్నది.

అయితే —

ఎటువంటి సాధనను చెయ్యకుండా కేవలం భగవంతుడిపైనే సమస్త భారమూ ఉంచడం సముచితం కాదు.

పాపం ! శేఖరం !

చేసాక తను దిగవలసిన స్టేజీ వచ్చింది తను బస్సులోంచి దిగాడు.

సుందరం బస్సుదిగాక శేఖరం ఇంటికోసం వేట ప్రారంభించాడు. పావుగంట తర్వాత ఎవరో పుణ్యాత్ముడు ఇంటి గుర్తులు చెప్పి దారి చెప్పాడు. ఆయన చెప్పిన గుర్తులు ప్రకారము కొండమీద ఎడంచేతివైపున రెండో ఇల్లు. కొండఎక్కి తనకు గుర్తులుగా చెప్పిన ఇంటిముందు ఆగాడు. ఇంటిముందు చిన్న గేటు. లోపలవైపున అందముగా పెంచిన పూలతోట, తరువాత రెండు పోర్షన్ల చిన్న ఇల్లు ఉంది. శేఖరం ఈ రెండు పోర్షన్లలో, ఏ పోర్షన్‌లో ఉంటున్నాడో? అనే అను మానం వచ్చింది తనకు. ఇంతలో ఒక పోర్షన్‌లోంచి ఒక ముసలాయన పడకకుర్చీ బయటకు తీసుకువచ్చి అందులో పడు కున్నాడు. శేఖరం వాళ్ల నాన్నే! అనే అను మానం కలిగింది తనకు. ఆ...శేఖరం వాళ్ల నాన్నే! చాలా మారిపోయారు మనిషి. మనసులో అనుకొంటూ గేటుతీసి లోపలకు నడిచాడు.

''శేఖరం ఉన్నాడాండి? ' దగ్గరగా వెళ్లాక అడిగాడు తను.

ఆయన సుందరం మాట విని ఎవరా అన్నట్లు ఆశ్చర్యంగా చూస్తుండి పోయాడు.

''నేనండీ!సుందరాన్ని! గుర్తుపట్టలేదా?''

ఆయన కొద్దిసేపు ఆలోచించి.

''ఆ ... ఆ...సుందరానివా ! చాల ఎదిగి పోయావోయ్ ! ఇప్పుడేంచేస్తున్నావు ?''

''ఇమ్పారెన్సు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నానండీ !''

ఇంతలో ఏదో గుర్తుకు వచ్చిన వాడిలా లోపలకువెళ్లి ఒక కుర్చీ వేశాడు ఆయన. సుందరం కుర్చీలో కూర్చున్నాడు.

'' శేఖరం ఇంట్లో లేడాండి ? '' మళ్లీ అడిగాడు తను.


ఎందుకో ఆయన మొహం విషాదంతో నిండిపోయింది.

''లేదు బాబూ !'' నీరసంగా వచ్చాయి ఆయన నోటి నుండి ఆ మాటలు.

''ఎక్కడకెళ్లాడండీ ?''

''ఎక్కడికీ వెళ్లలేదు బాబూ ! జైల్లో ఉన్నాడు''

''ఆ ... ... '' అంటూ కుర్చీలోంచి ఒక్కసారి లేచాడు.



....వికసించే
క్రొత్త సంక్షేమము, క్రొత్త ప్రశాంతి..!
....పాలు పంచుకుంటూ,
అరవింద్ యొక్క స్క్రీన్ ప్రింటెడ్ మరియు 'బాంధని' చీరెలు కావాలని అడగండి.
రమణీయ రేఖలను మనోహరంగా అలంకరించే సూపర్ ఫైన్ కాటన్ చీరెలు. సాంప్రదాయ సిద్ధంగా చేతితో కట్టి-అద్దక చేసిన 'బాంధని' డిజైన్లు దేదీప్యమానంగా ప్రకాసిస్తాయి. అధునాతన రంగుల మేళవింపులలో మీకు నచ్చిన వాటి నెన్నుకోండి.
అరవింద్ మిల్స్
లాల్‌భాయ్ గ్రూప్ యొక్క బట్టలు
Interpub/AM/22 TEL
అందాలు విరబూసిన క్షణాలలో అందాలు విరజిమ్మే బట్టలు అరవింద్ బట్టలు

పాపం ! శేఖరం !

"అవును బాబూ! శేఖరం జైల్లో ఉన్నాడు" చెప్పలేక చెప్పినట్లున్నాయి ఆ మాటలు.

"కారణం ఏమిటంటీ" తను ఎట్లాగో గొంతు పెగుల్చుకుని అడిగాడు.

"ఏం చెప్పమంటావు సుందరం! అంతా విధిరాత!" అంటూ ఒక్క నిట్టూర్పు విడిచాడు.

"ఇంతకీ అసలు ఏంజరిగింది"

ఆయన చెప్పడం ప్రారంభించారు.

"సరిగ్గా వారం రోజుల క్రితం కారును కిరాయిలకు తిప్పుతున్నాడు. ఎవరో ఇద్దరు శేఖరం కారును ఆపి, వాళ్లదగ్గర ఉన్న రెండు పెద్ద సూట్ కేసులను వెనుక డిక్కీలో పడవేయించి, ఇద్దరు ఎక్కి కూర్చు న్నారుట. అది రాత్రి సమయం. సుమారు పది, పదకొండు ఆ ప్రాంతాలలో వాళ్లు ఎక్కారట. కారు బయలుదేరిన ఒక పావు గంటకు ఒక పోలీసు కారు శేఖరం కారువెంట పడిందిట. వెనుక సీట్లో కూర్చున్న ఇద్దరు ఈ విషయం గమనించారు కాని శేఖరం గమనించలేదట. వాళ్లు కారును మధ్య ఆపేయించి, కారు దిగి పారిపోయారట. శేఖరానికి ఇదంతా అయోమయంగా తోచిం దట. ఇంతలో పోలీసు కారు వచ్చి శేఖరం కారు ముందు ఆగిందట. పోలీసులు కారులోంచి దిగి శేఖరం కారులో సూట్ కేసులను డిక్కీలోంచి తీసి, తాళాలు బద్దలుకొట్టి చూశారుట. అందులో ఫారన్ బ్రాందీ సీసాలు ఉన్నాయట. అటువంటి సరుకు స్మగ్లింగ్ అవుతున్నట్లు ఈ మధ్య పోలీసులకు తెలిసిందట. వాళ్ళు శేఖరాన్ని అరెస్టుచేసి తీసుకెళ్లారుట. "శేఖరం జరిగింది మొత్తముచెప్పి ఎంతమొత్తుకున్నా పోలీసులు వినకుండా శేఖరాన్ని తీసుకుపోయారుట." తరువాత కారును సీలు చేసి, పోలీసులు హాండోవర్ చేసుకున్నారు."

"ఇదంతా మీకు ఎవరు చెప్పారు ?"

"శేఖరంవాళ్ల ఓనర్ ఇంటికివచ్చి చెప్పాడు! ఆ రాత్రి తను పోలీస్ స్టేషన్ కెళ్లి శేఖరును కలుసుకున్నాడుట. శేఖరు జరిగింది జరిగినట్లు వాళ్ల ఓనరుకు చెప్పాడట. ఆయన కూడా ఎంతో ప్రయత్నించాడు శేఖరును విడి పించడానికి. కాని సాధ్యం కాలేదు."

"శేఖరం ఓనరు ఎప్పుడు వచ్చి మీకు ఈ విషయం చెప్పాడు?"

"ఇది జరిగిన మరునాడు ప్రొద్దున ఇంటికి వచ్చి చెప్పాడు"

సుందరం ఏం మాట్లాడలేక పోయాడు. మళ్లీ ఆయనే చెప్పడం మొదలెట్టాడు.

"స్మగ్లింగ్ బిజినెస్ చేసినవాళ్లు బాగానే ఉన్నారు. మధ్య మావాడిని అరెస్టు చేశారు. ఈ ఆరు నెలలు గడవటం ఎట్లానో ఏమో ?" అంటూ ఒక నిట్టూర్పు విడిచాడు.

"అంటే... శేఖరానికి ఆరు నెలల శిక్ష వేశారా ?" ఆశ్చర్యపోతూ అడిగాడు తను.

"అవును బాబూ! నిన్ననే కోర్టు దారు తీర్పు ఇచ్చారు"

ఆ మాట విన్నాక సుందరానికి అక్కడ కూర్చో బుద్ధి కాలేదు.

"వెళ్తానండీ" అంటూ లేచాడుతను.

"మంచిది నాయనా!" అంటూ తనతో పాటు గేటువరకూ వచ్చారు.

"వెళ్తానండీ!" అని మళ్లీ ఇంకోసారి చెప్పి కొండదిగి రోడ్డుమీదకు వచ్చారు.

తన మెదడు మొద్దుబారి పోతోంది. కాళ్లు చకచకా నడవలేకపోతున్నాయి. తను నడవలేక పోతున్నాడు. అడుగులు భారంగా పడుతున్నాయి "ఏమిటి ఒక్కసారి ఇంత వీక్ అయిపోయాడుతను" అని మనసులో అనుకు న్నాడు సుందరం. ఇంత చిన్న సంఘటనకు తను ఎంత నీరసించి పోయినట్లు అయిపో యాడు! పాపం! శేఖరం! తను చేయని నేరానికి శిక్షను అనుభవిస్తున్నాడు.

అమెరికాలో సెక్సాటు

(11 వ పేజీ తరువాయి)

అఖండ విజయాన్ని సంపాదించడంతో అసభ్య సాహిత్య ప్రచురణకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పుంజుకున్నారు.

ఈ ఉత్సాహం 1973 వచ్చేసరికి తగ్గింది. జనంలో ఉత్సాహం తగ్గడమే గాక, యీ రకం సాహిత్యాన్ని వ్యతిరేకిస్తున్నారని, న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది. యూరప్ లాగా అమె రికా కూడా యీ అసభ్య ప్రదర్శనలు, సాహిత్యాలు దురలవాటులకు , పట్ట విరుద్ధమైన నేరాలకు మూలమని భయపడ సాగింది. టైమ్స్ స్క్వేర్‌లో యీ సాహిత్యాన్ని ఇన్నాళ్ళు విచ్చలవిడిగా అమ్ముకునే వారు నెమ్మదిగా కొట్లు మూసుకోవలసి వచ్చింది.

న్యూయార్క్ మేయరు జాన్‌లిన్డ్‌సే టైమ్స్ స్క్వేర్‌లోని యీ వ్యాపారం మీద విరుచుకు పడ్డాడు. దాంతో కొన్ని వ్యభిచార గృహాలు, అసభ్య సినిమా ప్రదర్శన హాళ్ళు, సగానికి సగం తగ్గిపోయాయి కానీ, యిన్నాళ్లు యీ వ్యాపారం మీద గుట్టలు గుట్టలుగా డబ్బు సంపాదించుకున్న వ్యాపారులకు దీన్ని తక్కున ఆపెయ్యడం నచ్చ లేదు. దాంతో "మెసేజి పార్లర్లు" పేర్లు 'టాక్సీ సెంటర్స్'గా మారాయి. అక్కడికి ఏ పురుషుడైనా వెళ్లి తనకు యిష్టమైన స్త్రీతో ముచ్చటించవచ్చు. దీని వెనుక తతంగం వుండనే వుంటుంది. ఏటి

మీద, పేటితో పాటు మామూలు గృహాల మీద కూడా దాడి ప్రారంభించింది తత్సంబంధమైన శాఖ.

బూతు, అశ్లీలాలకు సంబంధించిన పత్రికలనుగాని సినిమాలనుగాని నిషేధించే అధికారం సుప్రీం కోర్టు



యునైటెడ్ స్టేట్సులో వున్నా అన్ని రాష్ట్రాలకూ యిచ్చింది. అసభ్య ప్రచురణలు వర్గాలా ప్రత్యేకించి వ్యక్తిపతనానికి దోహదపడే పట్టు బుజావులు, దాఖలాలు లేవని ప్రెసిడెంటు కమీషను 1940 లో సమర్పించిన నివేదికను సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది.

ఈ తీర్పు వాక్స్వాతంత్ర్యము, పత్రికా స్వాతం త్ర్యము వంటి పౌర ప్రాథమిక హక్కులకు గొడ్డలి పెట్టని, యునైటెడ్ స్టేట్స్ కాన్‌స్టిట్యూషను అధికారాన్ని ధిక్కరించినట్టే లెక్కని యీ రకం పత్రికాధిపతులంతా ఆక్షేపించారు.

క్రమేపీ యీ సంబంధమయిన విషయ ప్రచురణ కర్తలు ప్రచురణలు మానుకున్నారు. అమ్మేవారు తమ వద్దనున్న పుస్తకాలను ప్రచురణ కర్తలకు తిప్పి పంపసాగారు.

ఇదంతా యిలా వుండగా మత ప్రచారకులు సనాతనులు పుంజుకుని సుప్రీం కోర్టు తీర్పును సమర్థించారు. అమెరికా సంస్కృతిక విలువలనీ సాహిత్యం దిగజారిందన్నారు. ఎక్కడికక్కడ పోలీసులు పుంజుకుని బూతు సాహిత్యాన్ని అమ్మే కొట్లమీద దాడి చేసి మూయించడమే గాక, ఆ రకం ప్రదర్శనలిచ్చే థియేటర్ల మీద కూడా విరుచుకుపడ్డారు.

మేయర్ జాన్‌లిన్డ్‌సే ప్రారంభించిన యీ వేట క్రమేణా యునైటెడ్ స్టేట్స్ అంతా ప్రాకి, విజృంభించింది. (క్లారాపియర్స్, సా. వ. ఫీ)

రోడ్డు ప్రమాదంలో శ్రీ 'ప్రవీణ్' మరి ముగ్గురు జర్నలిస్టుల దుర్మరణం

అక్టోబరు రెండవ తేదీనాడు కృష్ణా ఎక్స్‌ప్రెస్ వే ప్రారంభోత్సవంలో పాల్గొని సికిందరాబాద్ నుంచి విజయవాడకు రైల్వే మినీ బస్‌లో బయలుదేరిన పత్రికా విలేఖరుల బృందంలోని నలుగురు పత్రికా రచయితలు మరి ముగ్గురు ఇతరులు, త్రోవలో ఆ మినీబస్‌కు జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైనారు. నల్గొండజిల్లా 'నక్రేకల్' దగ్గర దారి కడ్డం వచ్చిన ఒక బాలుని తప్పించబోయిన విఫలయత్నంలో చెట్టుకి గుద్దుకున్న యీ బస్ ఘోర ప్రమాదానికి లోనైంది

ఆకాశవాణి హైదరాబాద్ విలేఖరి శ్రీ తురగా కృష్ణమోహనరావు, మలయాళ మనోరమ విలేఖరి శ్రీ టి వి ఆనంద్, తెలంగాణా న్యూస్ విలేఖరి శ్రీ అజీజ్, శ్రీ రంగారావు (హిందూస్థాన్ సమాచార్) దుర్మరణంపాలైన వారిలో ఉన్నారు

శ్రీతురగా కృష్ణమోహనరావు (45) ప్రముఖ పత్రికారచయిత ఆంధ్రపత్రిక పార్ట్ టైమ్ విలేఖరిగా లోగడ పనిచేశారు. ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక పాఠకులకు వారు "ప్రవీణ్" కలం పేరుతో లోగడ తమ "రాజధాని కబుర్లు" శీర్షిక "ఖయిదీ చెప్పిన కథలు" మున్నగువాటి ద్వారా సుపరిచితులు. వారి సతీమణి శ్రీమతి తురగా జానకీరాణి కూడా ప్రముఖ కథారచయిత్రి

ఈ మినిబస్‌లో ప్రయాణం చేస్తున్న వారిలో గాయపడ్డ పదకొండుమందిలో పత్రికా విలేఖరుల పేర్లు శ్రీయుతులు జి వి. కె. మూర్తి (దక్కన్ క్రానికల్) జి మహదేవన్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్), షకూరి (అంగారే) హిలాల్ ముర్తుజా (రహనూమా ఎ దక్కన్) ఖుర్రమ్ నాఫీస్ (దక్కన్ న్యూస్) హసీబ్ యూనస్ జొహారి (ఉర్దూ న్యూస్) ఇక్బాల్ హైదర్ (సియాసత్).

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

గారు క్రిందటి సంచికల్లో అనగా వినాయకుని బొమ్మ ఉన్న పత్రికలో 'దేవదాసు' గూర్చి వ్రాసినప్పుడు ఆ చిత్రం విజయవంతం కావడానికి కారకులైన ఆరుగురు ముఖ్యుల పేర్లు వ్రాశారు కాని 75 శాతం విజయవంతం కావడానికి కారకులైన కీ శే ఘంటసాల వెంకటేశ్వరరావుగారి నామమాత్రం కూడ ప్రచురించలేదు. అందులోని పాటలు ఈనాటికీ ఇంత ప్రజాదరణ పొందాయంటే దానికి కారకులు వారు కాక ఎవరు? వారిని చిత్రసీమలో సంగీతానికి వారు చేసిన అపార సేవని మీరు ఇంత త్వరగా మరచిపోగలరని ఎప్పుడు వూహించలేదు వారు చనిపోయినప్పుడు వారిని గురించి బాగా గొప్పగా ప్రచురించి అంతలోనే వారిని మరచిపోగలరా? ఆంధ్రదేశంలో ఏ తెలుగు పాఠకుడూ మరచిపోలేడు.

టి ఎస్ చారి, (హైదరాబాద్)

* * *

ఎస్. వి ఆర్ తో శ్రీనివాస్ గారు చేసిన ఇంటర్వ్యూ చాలా బాగుంది

బి సమ్మయ్య (కొత్తగూడెం)

* * *

12—7—74 ఆంధ్ర సచిత్రవారపత్రికలో "నటి మంజుల" ముఖచిత్రం అత్యంత ఆకర్షణీయంగా ఉంది

యం నాగఅంజయ్య 'ప్రెసిడెంట్' శోభన్ కృష్ణ ఫాన్స్ అసోసియేషన్, యస్ యస్. యస్. ఖాదర్‌వలి, వి యు. ప్రసాద్. పి యు. భాస్కర్, యం ఎస్ ఎస్ కె రాజన్ (రేపల్లె)

* * *

మీరు శోభన్‌బాబుగారి ముఖచిత్రం గూర్చి అసలు ఎన్ని ఉత్తరాలు వ్రాసినా ఒక్కటి కూడా ప్రచురించటంలేదు కృష్ణకి సంబంధించిన ఉత్తరాలు మాత్రం తరుచుగా ప్రచురిస్తున్నారు మీరు ఇకముందైనా ఈ పక్షపాత బుద్ధి విడనాడతారని ఆశిస్తాము

సుబ్బారావు వాడ్రేవు (గొల్లవానితిప్ప)

హైదరాబాద్ నోట్‌బుక్

ఈ వారం హైదరాబాద్ నోట్ బుక్ చదివాను. అందులో తిరుమల రామచంద్రగారు రాసిన ఆంధ్రా—తెలంగాణా ప్రసక్తి అవకాశవాదులు చెప్పిన, అపశబ్దపు మాటల్లో ఉన్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకొని, మాటల్లో, "మనం తెలుగువాళ్ళం" అని చెప్పుకుని, చేయి, చేయి కలుపుకొన్నంత మాత్రానా మనసుల్లో మరుగున దాగియున్న స్పర్థలు, వైరాలు పోతాయా? శాసనసభల్లో సమయానుకూలంగా చర్చలు జరగడం, వాటిని ముఖ్యమంత్రి సమర్థించడం, మనకు మామూల్కే అయినా, అవే మాటలను తిరుమలగార్ల తిరిగి సపోర్టు చేయటం, సందర్భోచితంగా లేదు. ఉపశ్రుతి ఉన్న నిజాన్ని చెప్పారు!...

మరువాడ బాసుమూర్తి (కాశీబుగ్గ)

బిత్తు దేశాలు ఏమవుతాయోనని భయంతో ఒళ్ళు వణికి పోతుంది.

శ్రీ కొండా లక్ష్మణ్ షష్టిపూర్తి

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ షష్టిపూర్తి సెప్టెంబర్ 28 న ఆయన భవనం జలదృశ్యలో

హైదరాబాద్ నోట్ బుక్

(5వ పేజీ తరువాయి)

జరిగినప్పుడు పలువురు హరిజన, గిరిజన బలహీన వర్గాల మంత్రులు తమ ప్రసంగాల బలహీన వర్గాల వారి దుర్భర జీవిత పరిస్థితులను వివరించి బలహీనవర్గాలవారు తమ శ్రేయస్సాధనకు ఐకమత్యంతో కృషి చేయడం అవసరమని ఉద్బోధించారు. అధ్యక్షత వహించిన ఆరోగ్య శాఖామంత్రి శ్రీ రాజమల్లు, పలువురు మంత్రులు శ్రీ లక్ష్మణ్

బాపూజీ గుణగణాలను ప్రశంసించారు. అసంఖ్యాక సంఘాలు ఆయనను పూలమాలలతో ముంచి వేశాయి శ్రీ లక్ష్మణ్ బాపూజీ కృతజ్ఞత తెలుపుతూ ప్రస్తుత మంత్రి వర్గంలో వున్న ఐదుగురు హరిజనుల ఒక క్రైస్తవ ప్రతినిధి తదితర బలహీన వర్గాల ప్రతినిధులు సమిష్టిగా ప్రయత్నిస్తే, బలహీన వర్గాల శ్రేయస్సు సాధించబడుతుందన్న సత్యం శ్రోతలందరికీ అవగాహనమయింది.

నగర గృహిణుల ప్రదర్శన

ధరల పెరుగుదలను తీవ్రంగా నిరసిస్తూ, సెప్టెంబర్ 23 న వై ఎం సి ఎ హాలులో సమావేశమయిన నగర గృహిణులు నినాదాలు చేస్తూ సెక్రటేరియట్‌కు వూరేగింపుగా వెళ్లి ప్రభుత్వానికి ఒక నివేదికను అందజేశారు ఆ నివేదికలో 1) ఆహార పదార్థాల సరఫరా బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి, 2) రేషను ప్రమాణం పెంచాలి అది కుటుంబంలోని వారి సంఖ్యను బట్టి వుండాలి గాని, రాబడిని బట్టి కాదు 3) 500 ఇళ్లకొక రేషన్ షాపు వుండాలి, 4) పప్పులు నూనె మొదలయిన అత్యవసర పదార్థాలన్నీ రేషన్‌షాపు వారే అమ్మాలి 5) ప్రభుత్వం ఆహార ధాన్యాలను సమ్ధరంగా సంపాదించాలి 6) రేషన్ షాపులలో అన్యాయాలు అరికట్టడానికి మా సంఘ సభ్యురాండ్రతో విజిలెన్స్ కమిటీలు స్థాపించాలి 7) అక్రమ నిల్వదార్లను దొంగ వ్యాపారులను శిక్షించాలి 8) పాలసరఫరా ఎక్కువ చేయాలి 9) విద్యార్థులకు ఇస్తున్న బస్సు టిక్కెట్టు ముజరాను ఉద్యోగినులకు ఉపాధ్యాయినులకు, కార్మికులకు -- అన్ని రంగాలలోని మహిళలకు ఇవ్వాలి అని కోరారు నివేదిక పై సంతకాలు చేసిన వారిలో డాక్టర్ జీనత్‌సాజిదా, శ్రీమతి పద్మాశాస్త్రి, శ్రీమతి సుధాలక్ష్మీనారాయిన్, శ్రీమతి ఎన్ పి సేన్ మొదలైనవారున్నారు

తెల్ల విప్లవం

సెప్టెంబర్ 30 నుంచి ఆరు రోజులపాటు ద్వారకా హోటలులో "వ్యవసాయపు పెట్టుబడి" అన్న విషయమై జరిగిన కార్యగోష్ఠిని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డాక్టర్‌సి కృష్ణారావు తమ ప్రసంగంలో పాల వుత్పత్తిని ఇతోధికంగా సాధించి 'శ్వేత విప్లవం" తేవాలనడం చాల బాగుంది. పాలు సంపూర్ణ ఆహారమంటారు వైద్యులు ఇది కలవారికే తగినంత సరఫరా కావడం లేదు బీదలకి వేరే చెప్ప నక్కరలేదు ఈ విప్లవం సాధిస్తే ఆరోగ్యం తద్వారా ఆయుస్సు పెరుగుతుంది.

ఉపశ్రుతి

"చూచావా, మాజీ రాష్ట్రపతి ఎంత బాగా అన్నారు! దొంగరవాణాదార్లను పట్టుకొనిబేడీలువేసి నడి వీధుల్లో వూరేగించమన్నారు ఆయన తెలుసా?" అన్నాను "బాగానే వుంది ఆయన అధికారంలో ఐదేళ్లు వున్నారే! అప్పుడు చేయించకపోయారా?" అని ఎత్తిపొడిచాడు మిత్రుడు. ●



ఫాలాక్షుని డైరీ

(27వ పేజీ తరువాయి)

చేతులు కాలాక...!

జనాఘడ్‌లో హర్జిషాహ్జి అనే ఆయన తోటలోని అరటిచెట్లను, అరటిపళ్లను కోతులు సర్వనాశనం చేస్తున్నాయట. అందుకాయన కోపగించుకుని, ఆ కోతులకు విషాహారం పెట్టాడట అవి తిన్న కోతులన్నీ చనిపోయాక, పాప భీతితో ఆయన రెండ్రోజులు రామభజనలతోనూ, బీదవారికి అన్న దానాలతోనూ గడిపాడట. ఇదంతా అయి, తనపాపం కాస్త ఒదిలుంటుందనుకునేసరికి పోలీసులాయన్ని అరెస్టుచేశారట. హర్జి షహ్జి మొత్తం పన్నెండు కోతులను చంపాడట

బియ్యం వ్యాపారిపై దాడి

పాట్నాలోని వో బియ్యం వ్యాపారి కొట్టుమీద ఆదాయం పన్నుల శాఖవారు దాడి జరిపితే 3,22,000 రూపాయల నగదు, లక్షాయబై వేలకు ఫిక్సెడ్, డిపాజిట్ల రశీదులు దొరికాయి అంతేగాక యీ వ్యాపారికి 35 లక్షల వి... జేసే చిరాస్తులున్నాయట. అయినా యీ... ఆదాయపు పన్ను కూడా కట్టడంలేదట—డైర...

హిందీ వ్యతిరేక వాదులకు తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేక బహుమతులు!

హిందీకి వ్య... కం పోరాడిన వారికి, పో... జైళ్లకు వెళ్లిన ... తమిళ ప్రభుత్వం ప్ర... బహుమతులు ఇవ్వ సంకల్పించిందట కేంద్ర... ఎదుర్కొన్న వారికి బహుమతులన్న మాటేగా!





చిన్నారి చిలిపి చేష్టలు

మా బాబుకు ఇప్పుడిప్పుడే మాటలొస్తున్నాయి. వాడు ఎప్పుడూ ఏదో ఒకటి ఆలోచిస్తూ ఉంటాడు. ఒకరోజు పనిలోఉన్న నన్ను లాక్కొచ్చి నేలవైపు వేలుచూపి ఇదేమిటని అడిగాడు.

అచ్చట కొన్ని చీమలు గుంపుగా చేరి ఒక పప్పు బద్దను తీసికెళుతున్నాయి. అదే చెప్పాను వాడితో.

"ఎక్కడికి పోతాయి?" అని ప్రశ్నించాడు. "వాళ్లింటికి" అన్నాను. "వాటికి ఇల్లుంతాయా?" అని ఆశ్చర్యంతో అడిగాడు. రంధ్రాలు చేసి భూమి లోపలికి పోతాయని అచ్చట చిన్న చిన్న గదులుగా విభజించి ఆహారం దాచుకుంటాయని వివరించి చెప్పాను.

"నాకూ వాటి ఇల్లు చూపించు" అన్నాడు.

"చిన్న సందులో మనకు కనిపించవ"ని వాడిని సమాధాన పరిచాను. ఐనా వాడికి తృప్తి కలగలేదు. ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు.

ఆరోజు సాయంత్రం బాబు నేలమీద కదలకుండా వెల్లకిలా పడుకుని ఉన్నాడు. ఎంతసేపటికి లేవని బాబుని చూసి ఎందుకలా పడుకొన్నావు బాబూ? అని అడిగాను. 'మరే, నేనిలా పలుకుంటే నేనూ పప్పు అనుకుని చీమలు వాళ్లింటికి ఎత్తుకుపోతాయ్ అప్పుడూ నేనూ వాళ్లిల్లు చూడొచ్చుగా!' అన్నాడు. ఇంత చిన్న బుర్రకు ఎంత పెద్ద వూహో?! అని నాకెంతో ఆశ్చర్యం వేసింది.

— ఇ. జానకమ్మ, (పలమనేరు)

అవీ—ఇవీ—అన్నీ

జ్ఞానమణి

శ్రీ అంకిరెడ్డి వెంకటనారపరెడ్డి రచించిన 'జ్ఞానమణి' మా కార్యాలయం చేరింది. 30 పేజీల వెల 0—50 పైసలు. ప్రతులకు : బి. పెద్ద సంగిరెడ్డి, వీరపునాయునిపల్లె(పోస్టు) యర్రగుంట్ల కడప జిల్లా.

మంజరి

హైదరాబాదు జీవితభీమా ఉద్యోగుల తెలుగు సాహితీ సమితి నవమ వార్షికోత్సవ సంచిక "మంజరి" మా కార్యాలయం చేరింది. 32 పేజీలు గల ఈ సంచికలో సమితి కార్యక్రమాలతోపాటు పలుపురు రచయితలు రాసిన కథలు, కవితలు, వ్యాసాలు కూడా ఉన్నాయి.

రేపు

ఇందూరి భారతి ఎనిమిదవ ప్రచురణ 'రేపు' మా కార్యాలయం చేరింది. ఇందులో శ్రీ జైస రామదాసు, శ్రీ బెడిద రాజేశ్వర్‌లు రాసిన 26 కవితలు ఉన్నాయి. 56 పేజీలు వెల రూపాయిన్నర. ప్రతులకు: ఇందూరు భారతి, నిజామాబాద్ జిల్లా రచయితల సమాఖ్య, 3—12—32, అశోక్‌నగర్, నిజామాబాద్.

రచయితలకు మనవి

★ కార్టూన్‌లు పంపేవారు ప్రతీ కార్టూన్ వెనుక తమ చిరునామా వ్రాయడం మంచిది. తగినన్ని తపాలా బిళ్లలు అంటించి, స్వంత చిరునామా గల కవరుంటే తప్ప కార్టూన్‌లు తిప్పి పంపడం సాధ్యంకాదు. దానికైనా కనీసం ఆరు వారాలు పట్టవచ్చును

★ కథలు పంపేవారుకూడా విడిగా తపాలా బిళ్లలు పంపటం, లేదా కథ పంపిన కొంత కాలానికి తపాలా బిళ్లలు పంపటం చేయవద్దని మనవి. కథల పరిశీలనకు ఆరు నుంచి పది వారాలు పట్టవచ్చును. కథ ప్రచురణామోదం పొందిన వెంటనే రచయితకు కార్డు ద్వారా తెలియజేస్తాము. నవలల విషయంలో ఏ విషయం తెలియటానికి నాలుగు మాసాలు పట్టవచ్చును. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదని మరోసారి మనవిచేస్తూ—మాతో రచయితలంతా పై నిబంధనల విషయంలో సహకరించాలని కోరుతున్నాము.

★ లోగడ ముద్రితమైన, లేక ప్రసారమైన రచనలను, తమ స్వంతమే అయినా మా పరిశీలనకు పంపరాదని రచయితలకు ప్రత్యేకంగా మనవి చేస్తున్నాము.

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి రచనలందజేసే వారికి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి. వారుకూడా స్వంత చిరునామా గల తపాలా బిళ్ల అంటించిన కవరు పెట్టి రచనలను యివ్వాలి.

★ డాక్టర్ సలహాలు, ప్రశ్నావళి, ఉత్తరాల శీర్షికల వంటి కొన్ని శీర్షికలకు మాత్రమే పాఠకులంతా తమ సందేహాలను, సూచనలను, అభిప్రాయాలను పంప వీలున్నది. ఈ విధంగా పంపేటప్పుడు కార్డుపై లేక కవరుపై శీర్షిక పేరు ఉదహరిస్తే పరిశీలన త్వరితంగా జరుగుతుందని మనవి చేస్తున్నాము.

★ రచనలు, కార్టూన్‌లు, అభిప్రాయాలు, ప్రశ్నలు, సూచనలు, ఉత్తరాలు మొదలైనవన్నీ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3 అన్న చిరునామాకు వ్రాయాలి. వ్యక్తులపేర పంపవద్దని మనవి.

★ ప్రచురణకు స్వీకరించిన రచనల విషయంలో కూడా వాటిని వీలు వెంబడి ప్రచురించే హక్కు సంపాదకునికున్నది కనుక దయచేసి, ఉత్తరాల ద్వారా తమ రచన ప్రచురణ విషయం జ్ఞాపకం చేయనక్కరలేదని మనవి చేస్తున్నాము

★ వ్యాసాలు పంపేవారు క్లుప్తంగా వార పత్రికలో రెండు కాలమ్‌లకు మించకుండా పంపాలి. వ్యాసాలతో ఫోటోలు పంపేవారు కూడా వాటి వివరం ఫోటోల వెనుక వ్రాయాలి. లెక్కలు, అంచనాలు, వివరాలు వంటివి యిస్తూ వ్రాసే వ్యాసకర్తలు, వేరే కాగితంపై తాము ఆ అంకెలను సేకరించిన గ్రంథం లేదా యితర ఆధారాలను తెలిపితే ఎంతో మేలు చేసిన వారవుతారు.

డాక్టర్ సలహాలు!

డా॥ కె. వెంకటేశ్వరరావు

ఎం. ఎస్. ఎస్. హైదరాబాద్.

మా అన్నయ్యగారి అబ్బాయికి నోటిలోని చిన్న నాలుక పుట్టినప్పటినుండే చీలివుండి మాట సరిగా రావటం లేదు. ఈ మధ్య ఆపరేషన్ చేయించినా ఫలితం లేదు.

★ ఆపరేషన్ చేయించటం ఈ రోగానికి సమంజస మైనదే. కాని ఆపరేషన్ చేసిన తర్వాతకొద్దికొద్దిగా మాత్రమే సరిగా మాటలు రావటంజరుగుతుంది. ఓపికగా బిగ్గరగా మాటలాడించటం, చదివించటం చెయ్యటం వల్ల కాలక్రమేణా మాటలు సరిగా రావటానికి అవకాశం వున్నది.

కె. ఎస్. పి. — హైదరాబాదు.

నా వయస్సు 14 సం. 3 సం. వయస్సునందు తడపర పోసి చెవులనుండి చీము కారటం జరిగింది జలుబు కూడా అప్పటనుంచే మొదలయింది. ఎన్ని మందులు వాడినా ఫలితం లేదు.

★ పొంగు లేక మీసిల్స్ వచ్చినప్పుడు కలిగే అవాంతరాలలో ఇది ఒకటి. చెవుల వెనుక భాగంలోని మాస్టాయిడ్ అనే ఎముకకు చీము పట్టడంవల్ల ఇలా జరుగుతుంది.

ఈ భాగంను ఎక్స్ — రే తీసి, చెవులలోని చీమును పరీక్ష చేసి యాంటిబయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష తర్వాత వైద్యం మొదలు పెడితే త్వరగా తగ్గడానికి అవకాశం ఎక్కువ.

చెవులలో మిషన్‌లకి వేసినట్లుగా తరచూ నూనె వేయుటం వల్ల చాలా మందికి ఇలాచీము రావటం జరుగుతున్నది దీనివల్ల సూక్ష్మక్రిములు చేరి నిరంతరంగా చీము కారే ప్రమాదంవున్నది. ఇలా రావటాన్ని క్రానిక్‌సప్యురేటివ్ ఆటైటిస్ మీడియా అంటారు.

ఎ. కె. కె — తాడికొండ.

అప్పుడప్పుడు బొడ్డుకు కుడి ప్రక్కగా నొప్పి వస్తుంది. వచ్చినప్పుడు రెండు, మూడు రోజులు ఉంటుంది.

బొడ్డు నుండి, మూత్రాశయము వరకు, తల్లి గర్భములో ఉన్నపుడు, ఒక రక్తనాళము వెళుతుంది. పుట్టిన తరువాత ఈ రక్తనాళము మూసుకుపోతుంది. కొందరికి ఈ నాళము సరిగా మూసుకొనక అందులో ఏమయినా ఇతర పదార్థములు చేరినప్పుడు నొప్పి రావటం జరగవచ్చును. ఇలా లేనపుడు "క్రానిక్ అపెండిసైటిస్" వల్ల ఇలా నొప్పి రావచ్చును. ఏదయినదీ ప్రత్యక్షముగా పరీక్ష చేసి నిర్ణయించవలసినది.

జె. — హైదరాబాద్.

నా వయసు 30 సం. లు. అయినా మీసం, గడ్డం రాలేదు. బలానికీ దీనికీ సంబంధం ఉన్నదా?

30 సం.ల వయసు వచ్చినా మూతిమీద వెంట్రుకలు రాకపోవటం అసహజమే. అయినా పెద్ద ప్రమాదమేమీ కాదు. వెంట్రుకల ఉత్పత్తి సెక్స్ గ్రంధులు హార్మోనులు మీద ఆధారపడి ఉంటుంది.

అయినా వైద్యులు ప్రత్యక్షంగా పరిశీలించి తేల్చవలసిన విషయం. హార్మోనులు వాడవలసి వస్తే—వాటి పరిమాణము పరిస్థితులను బట్టి నిర్ణయించాలి.

బలానికీ దీనికీ ఎక్కువ సంబంధము లేదు. హార్మోనులు లోపించినప్పుడు కొందరు లావుగాను, మరికొందరు సన్నగాను— లోపించిన హార్మోనులను బట్టి ఉంటారు.

యు. ఎస్. — విజయవాడ.

నెల తప్పిన దగ్గరనుంచి ప్రసవము జరిగేటంత వరకు స్త్రీలు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఏమిటి?

★ గర్భ సమయంలో స్త్రీలకు ప్రత్యేక పర్యవేక్షణ అవసరం. తరచూ బరువు తూచటం, నెత్తురు పరీక్ష చేసి హెమోగ్లోబిన్ పరిమాణంనిర్ణయించటం మూత్రంలో ఆల్బుమిన్ కొరకు పరీక్షించటం బ్లడ్‌ప్రెషర్ తీయించుకోవటం, శిశువు యొక్క పెరుగుదలను గర్భాశయపు పెరుగుదల, శిశువు యొక్క గుండె స్పందనల ద్వారా గుర్తించడం గర్భాశయంలో శిశువు యొక్క పొజిషన్ గమనించటం ముఖ్యం.

ఈ సమయంలో స్త్రీలు ఎక్కువగా పాలు, పళ్ళు ఇనుప ధాతువు గల మాత్రలు, ఆకుకూరలు తీసుకోవటం అవసరం. పూర్తి విశ్రాంతి తీసుకొనక తగినంత వ్యాయామం అంటే మామూలు పనులు చేయటం కూడా అవసరమే.

పి. ఎస్. — తెనాలి.

నా వయస్సు 20 సం. లు. 1 సం. నుండి అన్నం సయించదు. శరీరమంతా పాలిపోయింది. హెమోగ్లోబిన్ 25శాతం ఉన్నది. అన్నం బలవంతంగా తినాల్సి వస్తున్నది.

రక్తం లేకపోవటానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా మలంలో పురుగులు ఉండటం. తరచూ మలపరీక్షలవల్ల తేలుతుంది.

మలపరీక్ష చేయించుకుని, పురుగులు— 'హూక్‌వర్మ్స్' ఉంటే 'ఆల్కోపార్'— పెద్ద వారైతే ఒక పాకెట్ రాత్రి నిద్రించే ముందు వేసుకోవాలి. ఈ మందు వేసుకున్న 10 రోజుల తర్వాత తిరిగి మల పరీక్ష చేయించుకోవాలి. పురుగులు ఉంటే తిరిగి వాడాలి. ప్రతి రోజూపూటకి 1 చొప్పున రెండు పూటలు 'ఫెర్సొలేట్' మాత్రలు వాడటం, మరీ పాలిపోయి ఉంటే 'ఇంఫెరాన్' ఇంజక్షన్లు వారానికొకటి వేయించుకోవాలి. ●



చిన్న కొడుకు 'సంజయ్‌గాంధీ', చిన్నకోడలు 'మానెకా'లతో శ్రీమతి ఇందిరాగాంధీ

డాక్టర్ సలహాలకు ప్రశ్నలు పంపేవారు వారి సందేహం లోగడ సంచికలలో తీరిపోయిందేమో ఒకసారి పాతసంచికలు తిరగవేసి చూసి, మరీ తమ ప్రశ్నలు పంపటం మంచిది. —సం.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna


ఇది మీ కథ - అందరి తాతమ్మల కల
రామకృష్ణా సినీ స్టూడియోస్
సమర్పించు
తాతమ్మకల
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: యన్.టి. రామారావు, బి.ఏ.,
VIJAYA